తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM


ఒంగోలు


fb.com/vaartha Digital


Published from Ongole, Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

23-11-2025 ఆదివారం సంపుటి: 31 సంచిక: 292 పేజీలు: 12 వెల: 8.00





23-11pg2exHMNWJQEKT 2_23-11pg2exHMNWJQEKT.qxd 22/Nov/25 11:59 PM Page 1







శనివారం పుట్టపర్తిలోని సత్యసాయిబాబా మహాసమాధి వద్ద నివాళి అర్పిస్తున్న సిఎం చంద్రబాబు. ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్‌కు స్వాగతం పలుకుతున్న సిఎం చంద్రబాబు, మంత్రి లోకేష్

# శాంతి స్వరూపం సత్యసాయి

>>మంది సత్యసాయి భక్తులు దేశ, విదేశాల్లో ఉన్న పేద వారికి సేవలందిస్తోన్నారు. 1969 నుంచే మహిళల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారు. నేషన్ ఫస్ట్ అనే విధానంలో సత్యసాయి బాబా సేవలందించారు. దీన్ని అందరూ పాటించాలి. బాబా శత జయంతి ఉత్సవాల సందర్భంగా ఆయన స్ఫూర్తితో పని చేస్తామని సంకల్పం తీసుకోవాల్లి అని ద్రౌపది ముర్ము వ్యాఖ్యానించారు.

**సత్యసాయి సూత్రాలు పాటిస్తే ప్రపంచం శాంతిగా ఉంటుంది : సీఎం చంద్రబాబు:** లవ్ ఆల్..సర్వ్ ఆల్, ఎప్పుడూ సేవ చేస్తూనే ఉండాలి.. ఎవ్వరిని నొప్పించకూడదు అనేది శ్రీ సత్యసాయిబాబా సిద్ధాంతమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. సత్యం, ధర్మం, శాంతి, ప్రేమ, అహింసా అనేవి సత్యసాయి బాబా ప్రవచించిన ఐదు సూత్రాలని పేర్కొన్నారు. సత్యసాయి బాబా చెప్పిన సిద్ధాంతాలు.. సూత్రాలను పాటిస్తే ప్రపంచమంతా శాంతిగా ఉంటుందన్నారు. 'ఆంధ్రా, తమిళనాడు, తెలంగాణ వంటి రాష్ట్రాల్లో ప్రజలకు తాగు నీటి సౌకర్యాన్ని కల్పించారు. సత్యసాయి బాబాతో నాకు మంచి అనుబంధం ఉంది. తాగు నీటి ప్రాజెక్ట కోసం అవసరమైతే ప్రశాంతి నిలయాన్ని తాకట్టు పెట్టాలని సత్యసాయి బాబా భావించారు. కానీ ఆయన అభిప్రాయాన్ని తెలుసుకున్న భక్తులు... పెద్ద ఎత్తున విరాళాలు సేకరించి తాగు నీటి ప్రాజెక్టులకు నిధులు సమకూర్చారు. ఇప్పటికే అదే స్ఫూర్తిని సత్యసాయి భక్తులు కొనసాగించడం నాకు సంతోషాన్నిస్తోంది. వివిధ ప్రాణాంతక రోగాల బారిన పడిన వారికి బాబా ట్రస్టు ఆదుకుంటోంది. మానవ సేవే... మాధవ సేవ అనే సిద్ధాంతాన్ని సత్యసాయి బాబా ట్రస్ట్ అమలు చేసి చూపిస్తోంది. శాంతికి బ్రాండ్ అంబాసిడర్లుగా సత్యసాయి బాబా భక్తులు నిలుస్తారు. 7.50 లక్షల వాలంటీర్లు సత్యసాయి బాబా ట్రస్ట్ ద్వారా సేవలం దిస్తున్నారు. ఏ వ్యవస్థకు ఇంతటి శక్తి లేదు. నేడు సత్యసాయి ట్రైబల్ ఉమెన్ హెల్త్ కేర్ ప్రోగ్రాం ప్రారంభించుకోవడం సంతోషంగా ఉంది. ఏవైనా ప్రకృతి వైపరీత్యాలు వస్తే సత్యసాయి బాబా స్ఫూర్తితో సేవలందిస్తారు. ధనవంతులు... ఉన్నతాధికారుల కుటుంబాలకు చెందిన పిల్లలను సైతం ప్రశాంతి నిలయానికి పంపి సేవా కార్యక్రమాలు చేయిస్తారు. 140 దేశాల్లో 2 వేలకు పైగా బ్రాంచ్‌లు సత్యసాయిబాబా ట్రస్టుకు ఉన్నాయి. సత్యసాయి సాయిబాబా సిద్ధాంతాన్ని సర్వత్రా వ్యాపితం చేసేలా కృషి చేయాలి. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జీవితం అందరికీ ఆదర్శప్రాయంగా నిలుస్తుంద్ధి అని సీఎం చంద్రబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి నారా లోకేష్, మంత్రులు, తదితరులు పాల్గొన్నారు.

# పత్తి, మొక్కజొన్న, అరటి రైతులను ఆదుకోండి

>> రాయలసీమలో 40 వేల హెక్టార్లలో అరటి ఉత్పత్తి అవుతోందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. డిసెంబరు మొదటి వారం నుంచి అరటి ధరలు మళ్లీ పెరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. అయితే అప్పటి వరకూ అరటి రైతులు నష్టపోకుండా తక్షణం చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి ఉద్యాన, మార్కెటింగ్ శాఖ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. రాయలసీమలో పండిన అరటిని రవాణా చేసేందుకు ఓ ఏజెన్సీ ముందుకు వచ్చిందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఎప్పటికప్పుడు అరటిని రవాణా చేసేందుకు ఓ ప్రణాళికను రూపొందించుకోవాలని ముఖ్య మంత్రి ఆదేశించారు. ఇక పత్తి కొనుగోళ్లకు సంబంధించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా సహించేది లేదని సీఎం స్పష్టం చేశారు. మొక్క జొన్న రైతులను ఆదుకునేందుకు చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలిచ్చారు. మొక్క జొన్న మద్దతు ధర కంటే తక్కువ రేటు పలుతున్నందున వ్యత్యాసాన్ని ధరల స్థిరీకరణ నిధి ద్వారా చెల్లించే అంశాన్ని పరిశీలించాలని సీఎం ఆదేశించారు. ఈసారి 1.42 లక్షల హెక్టార్లలో మొక్కజొన్న సాగైందని 8.18 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి వచ్చే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. 2.04లక్షల మెట్రిక్ టన్నుల మొక్కజొన్నను మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలని సీఎం సూచించారు. ఏజెన్సీల ద్వారా కొనుగోలు చేయించేందుకు ప్రయోగాత్మ కంగా కొనుగోళ్లు చేపట్టాలని పేర్కొన్నారు. అది సత్ఫలితాలు ఇస్తే మొక్క జొన్న కొనుగోళ్లకు సమస్య ఎదురైనప్పుడు దానిని ఆచరించేందుకు అవకాశం ఉంటుందని అన్నారు.

**పత్తి కొనుగోళ్లపై కేంద్రానికి లేఖ:** పత్తి కొనుగోలు కేంద్రాలను ప్రతీ రోజూ తనిఖీ చేయాలని మార్కెటింగ్ శాఖ అధికారులను ఆదేశించారు. ఎప్పటికప్పుడు రైతులతో మాట్లాడి సమస్యల్ని పరిష్కరించాలని సూచించారు. రంగుమారిన, తడిచిన పత్తిని కూడా కొనుగోలు చేసేలా చూడాలని సీఎం స్పష్టం చేశారు.

ప్రస్తుతం రాష్ట్రంలో రాగల రెండు మూడు రోజుల్లో వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున పత్తి కొనుగోళ్లు వేగవంతం చేయాల్సిందిగా సీఎం అధికారులకు సూచించారు. సీఎం చంద్రబాబు సూచనల మేరకు కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా స్లాట్ బుకింగ్ సమస్యను పరిష్కరించిందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. సమీపంలోని జిన్నింగ్ మిల్లులకే పత్తిని రవాణా చేసేలా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. తేమ శాతం లాంటి సీసీఐ నిబంధనల కారణంగా పత్తి రైతులు నష్టపోకుండా చూడాలని సీఎం వారికి సూచించారు.

## శివమొగ్గ జైలు ఖైదీలకోసం
# అరటి గెలల్లో డ్రగ్స్, సిగరెట్ల సరఫరా

**శివమొగ్గ, నవంబరు 22:** కర్ణాటక రాష్ట్రంలోని శివమొగ్గ కేంద్ర కారాగారంలో అరటిగెలల సాయంతో జైలులో ఖైదీలకు మత్తు ఉత్పత్తులు, సిగరెట్లు అందచేస్తున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. ఇప్పటికే అనేక మార్లు వార్తలోకెక్కిన ఈ జైల్లో కొందరు ఖైదీలు కావాలనుకుంటే లిక్కర్, సిగరెట్లు, డ్రగ్స్ వంటి నిషేధిత వస్తువులు సులభంగా అందుబాటులోకి వస్తున్నాయని తెలుస్తోంది. శివమొగ్గ జైలులో ఖైదీల విలాసాలకు సంబంధించిన ఆనవాళ్లు ఇటీవల బయటపడిన నేపథ్యంలో భద్రతా సిబ్బంది అప్రమత్తమైంది. నిత్యం తనిఖీలు చేస్తూ.. ఖైదీలపై ఓ కన్నేసి ఉంచింది. ఈ క్రమంలోనే శనివారం రోజు ఉదయం ఒక ఆటో డ్రైవర్ వచ్చి జైలు క్యాంటీన్ కోసమని గేటు బయట ఐదు అరటి గెలలు దించి వెళ్లగా.. భద్రతా సిబ్బందికి అనుమానం వచ్చింది. దీంతో ఆ అరటి గెలలను క్షుణ్ణంగా పరిశీలించి చూడగా కాడలు తెరచి, తిరిగి అతికించినట్లుగా కనిపించింది. దీంతో సిబ్బంది వాటిని తెరిచారు. అందులో ఉన్న వాటిని చూసి షాకయ్యారు. ఎందుకంటే అరటి గెలెల్లో జాగ్రత్తగా గమ్ టేప్‌తో చుట్టిన సిగరెట్ల ప్యాకెట్లు, గంజాయి వంటి మత్తు పదార్థాలు బయటపడ్డాయి. ఈ వినూత్న స్మగ్లింగ్ పద్ధతి చూసి భద్రతా సిబ్బంది కూడా నివ్వెరపోయారు.

# సత్యసాయి సిద్ధాంత సూత్రాలే నిజమైన విద్య

## పరిశోధనారంగాన్ని ప్రోత్సహిస్తే ఉత్తమ ఫలితాలు

### ఉపరాష్ట్రపతి సిపి. రాధాకృష్ణన్

**శ్రీసత్యసాయి జిల్లా, నవంబరు 22, ప్రభాతవార్త ప్రతినిధి:** భగవాన్ సత్యసాయి బాబా సిద్ధాంతాలు సూత్రాలే నిజమైన విద్య అని భారత ఉపరాష్ట్రపతి సిపి.రాధాకృష్ణన్ వ్యాఖ్యానించారు. సత్య సాయి బాబా శతజయంతి ఉత్సవాల్లో భాగంగా శనివారం ప్రశాంతి నిలయంలో భగవాన్ సత్యసాయి బాబా మహాసమాధిని ఉప రాష్ట్రపతి దర్శించుకున్నారు. అనంతరం శ్రీ సత్యసాయి ఇనిస్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ లెర్నింగ్ 44వ స్నాతకోత్సవంలో పట్టభద్రులైన వారికి ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ చేతుల మీదుగా బంగారు పతకాలు, పట్టాలు అందించారు. ఈ సందర్భంగా ఉప రాష్ట్రపతి సీపీ రాధా కృష్ణన్ మాట్లాడుతూ శ్రీ సత్యసాయి ఇనిస్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ లెర్నింగ్ సంస్థను అద్భుతంగా తీర్చిదిద్దారని కితాబు ఇచ్చారు. 2047 నాటికి భారత దేశం నెంబర్1 స్థానంలో ఉంటుందని,



విద్యార్థులకు బంగారు పతకాలు అందిస్తున్న ఉప రాష్ట్రపతి సి.పి.రాధాకృష్ణన్

పట్టభద్రులుగా పట్టాలు పుచ్చుకున్న విద్యార్థులు ఆ అభివృద్ధిలో భాగస్వాములు కాబోతున్నారన్నారు. పరిశోధనా రంగాన్ని ప్రోత్సహిస్తే ఉత్తమ ఫలితాలు కలుగుతాయన్నారు. గత మూడు రోజుల్లో దేశంలో అత్యున్నత స్థానంలో ఉన్న వారు జయంత్యుత్సవాల్లో పాల్గొన్నారని, దీనిని బట్టి బాబా ఎంతటి శక్తిమంతులనేది అర్థమవుతుందన్నారు. రాజకీయాల్లోకి రావాలని మంత్రి లోకేష్ చెప్పినప్పుడు విద్యార్థుల నుంచి మంచి స్పందన కన్పించిందని, దీని బట్టి విద్యార్థులు భవిష్యత్ లీడర్లుగా మారతారని ఆశిస్తున్నానన్నారు. కలలో కూడా ఊహించనంతటి గొప్ప సమాజాన్ని రూపొందించగలరనే నమ్మకం ఇక్కడున్న విద్యార్థులను చూస్తే కలుగుతోందన్నారు. ఏ యూనివర్శిటీలోనూ కన్పించినంతటి క్రమ శిక్షణ, నిబద్ధత శ్రీ సత్యసాయి ఇనిస్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ లెర్నింగ్ సంస్థలో కన్పిస్తుందన్నారు. కాన్వొకేషన్ లో క్రమశిక్షణ పాటిస్తూ విద్యార్థులు నేల మీద కూర్చొవడం ఎక్కడా చూడలేదనీ, పట్టా పుచ్చుకున్న విద్యార్థులకు, యంగ్ మైండ్స్ తయారు చేసిన ఈ సంస్థకు అభినందనలు తెలిపారు. ఉచితంగా ఇంత పెద్ద ఎత్తున విద్యను అందివ్వడం గొప్ప విషయమన్నారు. ఎంత మందిని గ్రాడ్యుయేట్లుగా తీర్చిదిద్దామనేది ముఖ్యం కాదు, ఎంత మంది మంచి పౌరులుగా తీర్చిద్దామనే కోణంలో ఈ సంస్థను నడపడం సంతోషాన్నిస్తోందన్నారు. పపంచం చెప్పేది భారత దేశం వింటుందనేది పాత మాట, భారత దేశం చెప్పేది ప్రపంచం వింటోందనేది కొత్త మాట అన్నారు. దేశాన్ని ఈ స్థాయికి తీసుకెళ్లడంలో ప్రధాని నరేంద్ర మోదీ పాత్ర కీలకమైనది. ఇన్నోవేషన్లకు కేంద్రంగా సుస్థిరాభివృద్ధికి ప్రతిరూపంగా భారత దేశాన్ని ప్రధాని తీర్చిదిద్దారన్నారు. నరేంద్ర మోడి ఓ దేశానికి వెళ్లినప్పుడు ఆ దేశ ప్రెసిడెంట్ మన దేశ ప్రధాని నరేంద్ర మోడి కాళ్లకు నమస్కారం పెట్టారని, 100కు పైగా దేశాలకు కోవిడ్ టీకాలను మన దేశం ఉచితంగా పంపిణీ చేయడమే కారణమని ఆ దేశ ప్రెసిడెంట్ చెప్పారన్నారు. ప్రపంచ ఆర్థిక శక్తిగా నాలుగో స్థానంలో భారత దేశం నిలిచిందని, ఆధునిక విధానాలను పాటించాలని, సంప్రదాయాలను పాటించాలని, మన కోసం మనం బతకడంతో పాటు, ఇతరుల గురించి బతకడమనేది ఉత్తమ విధానం అన్నారు. డ్రగ్స్ ఇప్పుడు అతి పెద్ద సవాలుగా మారిందని, నో టూ డ్రగ్స్ అంటు పెద్ద ఎత్తున ప్రచారం చేపట్టాల్సిన ఆవశ్యకత ఉందన్నారు.

# ఆజాద్ సహా 37 మంది మావోయిస్టులు లొంగుబాటు

**హైదరాబాద్, నవంబరు 22, ప్రభాత వార్త:** మావోయిస్టు పార్టీకి మరోసారి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఇప్పటిరే ఛత్తీస్‌ఘడ్, మహారాష్ట్ర, ఎపిలలో పదుల సంఖ్యలో నక్సలైట్లు లొంగిపోగా ఇదే క్రమంలో శనివారం నాడు తెలంగాణ డిజిపి శివధర్ రెడ్డి ఎదుట 37 మంది అజ్ఞాత మావోయిస్టులు ఆయుధాలతో లొంగిపోయారు. వీరిలో 25మంది మహిళలు వున్నారు. లొంగిపోయిన వారిలో ముగ్గురు రాష్ట్ర కమిటీ సభ్యులు మరో ముగ్గురు డివిజన్ క మిటీ సభ్యులు తొమ్మిది మంది ఎసిఎంలు ,22 మంది దళ సభ్యులు వున్నారు. వీరు తమ వద్ద వున్న ఒక ఎకె 47 తుపాకి, రెండు ఎ స్ఎల్ఆర్ తుపాకులు, నాలుగు 303 తుపాకులు, ఒక జి2 తుపాకి, 346 తూటాలను ఈ సందర్భంగా అందజేశారు. లొంగిపోయిన వారిలో ము లుగు జి ల్లాకు చెందిన రాష్ట్ర కమిటీ సభ్యులు కొయ్యాడ సాంబయ్య అలియాస్ ఆజాద్ (49), పెద్దపల్లి జిల్లా రామగుండంకు చెందిన అప్పాసి నా రాయణ అలియాస్ రమేష్ (70), ఛత్తీస్‌గడ్‌లోని సుక్మా జి ల్లా జేగర్‌గుండాకు చెందిన ముచ్చకి సోమడా అలియాస్ ఎర్రా (ఇతను దక్షిణ బస్తర్ డివి జన్ కమి టీ నాయకుడు కూడా)లు కీలకమైన వారు. వీరిపై తలా 20 లక్షల రూపాయల రివార్డు వుంది. వీరితో పాటు తెలంగాణ రాష్ట్ర కమిటీలో వున్న ఛ త్తీస్‌ఘడ్ దండకారణ్య కమిటీ నక్సల్స్ నూపో గంగా అలియాస్ నీలేష్ (25), మడవి సుక్మా, (25), కట్టం మోటూ (22), ఉయికే బిచ్చే, పూనెం ఉంగి (23), అబ్కా రైమోతి (20), కుడియం దేవే అ లియాస్ రోషిణి (21), బస్తర్ కమిటీ నక్సల్స్ సోడి సుక్కి (20), సోడి పైకి (20), సోడి హిడుమా (17), దక్షిణ బస్తర్ డివిజనల్ కమిటీ సభ్యులు మడవి సోనా (38). హేంలా అడుమే (35). ముచ్చకి ఊరా (22), కుడం లక్ష్మీ (22 ). సోడి సోమిడి (24), పొడియం మసే (26). వద్దం రైను (25) కారం మంగలి (32), మడివి మాంకీ (21), కుంజల కమల (18) పొడియం జోగా (20) , మిడ్యం మల్లే (22) వెకో కోసి (22) ఊకె రణిత (22), సోడి మంగి (25), ఉయికే రత్న (20), వెట్టి జోగి (22), ఓయం లాలి (22), మోడియం రోని (21), కోర్సా లక్ష్మీ (21), కులుము ఉంగి (20), హెమ్లా భీమీ (20), మడివి కోసా (27), నుపో మక్కీ (24)లు వున్నారు. లొంగిపోయిన వారిలో 20 లక్షల రూపాయల రివార్డు వున్న ముగ్గురికి చెక్కులను అందించగా మిగతా వారికి తక్షణ సహాయం కింద తలా 25 వేల రూపాయల నగదును అందించారు. లొంగిపోయిన నక్సలైట్లకు నూ. 1.41 కోట్ల నగదును త్వరలో అందజేస్తామని డిజిపి తెలిపారు. మావోయిస్టు అగ్రనేత హిడ్మా ఎపిలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మరణించిన దానికి తమకు ఎలాంటి సంబంధం లేదని డిజిపి శివధర్ రెడ్డి తెలిపారు. హిడ్మా తమ వద్దకు లొంగిపోయేందుకు రాలేదని, ఈ విషయంలో వస్తున్న వార్తలు నిజం కావని ఆయన తెలిపారు.

# డిసెంబరు చివరికి గుంతలులేని రోడ్లు

## పనులు చేపట్టని కాంట్రాక్టర్లపై చర్యలు: సిఎం చంద్రబాబు

**విజయవాడ,నవంబరు 22,ప్రభాతవార్త ప్రతినిధి:** కూటమి ప్రభుత్వంలో రహదారులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న క్రమంలో రాబోయే డిసెంబర్ చివరి నాటికి రాష్ట్రంలో రహదారులన్నింటిని గుంతల రహితంగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. శనివారం ఆర్ అండ్ బీ శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, ఆ శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి ఎం.టీ కృష్ణబాబు, ఆర్ బీ శాఖ ఉన్నతాధికారులతో రాష్ట్రంలో రహదారుల అభివృద్ధి పనుల స్థితిగతులపై టెలీ కాన్ఫరెన్స్ ద్వారా ముఖ్య మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్రంలో రహదారుల అభివృద్ధి మరమ్మత్తుల పనుల తీరుపై ప్రత్యక్షంగా తనిఖీ చేయాలని ఆర్ అండ్ బి శాఖ మంత్రి, ప్రత్యేక ముఖ్య కార్య దర్శిలను సీఎం ఆదేశించారు.. అదే సమయంలో ఇప్పటికీ పనులు ప్రారంభించని కాంట్రాక్టర్లపై తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. అదే సమయంలో రహదారులు మరమ్మతు పనుల నాణ్యతా ప్రమాణాల విషయంలో రాజీపడవద్దని, అత్యుత్తమంగా ఉండేలా చూడాలన్నారు. రహదారుల అభివృద్ధిలో అత్యున్నత సాంకేతిక విధానాలను, వినూత్న మెటీరియల్ ను ఉపయోగించే విధానాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. గత ఏడాది గుంతల రహిత రహదారులే లక్ష్యంగా మిషన్ పాత్ హోల్ ఫ్రీ లో భాగంగా రూ. 861 నిధులతో రాష్ట్రంలో రోడ్లను గుంతల రహితంగా తీర్చిదిద్దడం జరిగింది. అయితే గత ప్రభుత్వంలో 5 ఏళ్లలో కనీసం రెన్యువల్ కూడా చేపట్టకపోవడం, రహదారులు పూర్తిగా నిరక్ష్యం వహించడం వంటి కారణాల వల్ల రహదారులు మరింత అధ్వాన్నంగా మారాయి. అయినప్పటికీ ఈ ఏడాది రహదారుల నిర్వహణ మరియు ఇంప్రూవ్మెంట్ కోసం రూ. 2500 కోట్లతో పనులు చేపట్టేందుకు ఇప్పటికే పరిపాలన అనుమతులు ఇవ్వడం జరిగింది ఇందులో భాగంగా రూ. 400 కోట్లు నాబార్డ్ నిధులతో 1250 కి.మీ జిల్లా ప్రధాన రహదారుల అభివృద్ధి కోసం 191 పనులు మంజూరు చేయడం జరిగింది. ఈ పనులన్నీ ఇప్పటికే టెండర్లు పిలిచి గుత్తేదారులకు అప్పగించడం జరిగింది. ఇవి కాకుండా రూ. 600 కోట్లు మూలధన వ్యయం కింద 227 పనులు మంజూరు చేయడం జరిగింది. వీటితో పాటు 1450 కిలోమీటర్ల మేర రహదారులు అభివృద్ధి చేయడానికి గుత్తేదారులను గుర్తించి పనులు అప్పగించడం జరిగింది. ఇవి కాక మరో 2,104 కిలోమీటర్ల రహదారుల అభివృద్ధి కోసం 274 పనులకు పరిపాలనా అనుమతులు ఇవ్వడం జరిగింది. ఇందుకోసం రూ. 1000 కోట్లతో ఆయా పనులకు టెండర్లు పిలవడం జరిగింది. డిసెంబర్ నెల మొదటి వారంలో ఈ పనులన్నింటినీ గుత్తేదారులు గుర్తించి పనులు మొదలు పెట్టడానికి ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగింది. ఇవి కాకుండా వివిధ కారణాలతో గుత్తేదారులకు అప్పగించి రద్దయిన రూ. 277కోట్లతో 607 కి.మీ రహదారుల నిర్వహణ అభివృద్ధి కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయడం జరిగింది. రాబోయే 2 - 3 రోజుల్లో ఈ పనులకు పరిపాలనా అనుమతులు మంజూరు చేయడంతో పాటు టెండర్లు పిలిచి పనులు ప్రారంభించడం జరుగుతుంది. ఇవి కాకుండా మరో రూ. 233 కోట్ల రూపాయలతో రహదారులు అభివృద్ధి చేయడం జరుగుతుంది. ఇందుకు ఇప్పటికే ఆర్థిక శాఖ నుంచి అను మతులు వచ్చాయి. ఉమ్మడి రాష్ట్ర చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా కేవలం ఒక్క ఏడాది వ్యవధిలో రూ. 2500 కోట్లతో 5471 కిలోమీటర్ల రహదారులు అభివృద్ధికి పరిపాలన అనుమతులు ఇచ్చిన ఘనత ఒక్క కూటమి ప్రభుత్వానికే దక్కుతోంది. ఇవి కాకుండా 9101 కిలోమీటర్లు అత్యవసర మరమ్మత్తుల కోసం రూ. 500 కోట్లతో ఆర్థిక శాఖకు ప్రతిపాదనలు సమర్పించడం జరుగుతుంది.. మొంథా తుఫాను వల్ల దెబ్బతిన్న దాదాపు 4794 కిలోమీటర్లు రహదారులను మరమ్మత్తు చేయడం కోసం ఈ నిధులను ఉపయోగించడం జరుగుతుంది. గుత్తేదారుల్లో ప్రభుత్వం పట్ల విశ్వాసాన్ని పెంపొందించేందుకు ఆర్ బీ శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎంటీ కృష్ణ బాబు కాంట్రాక్టర్లతో ప్రత్యేక సమావేశాలు ఇప్పటికే పలుమార్లు నిర్వహించడం జరిగింది. ఆర్ బీ శాఖ ఉన్నతాధికారులతో ఇటీవల పుట్ట పర్తి, విశాఖపట్నంలోనూ, ఎప్పటికప్పుడూ విజయవాడలోనూ మంత్రి, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సమావేశాలు నిర్వహించడం పనుల పురోగతిని సమీక్షించడం జరుగుతుంది. ఇప్పటికే ప్రారంభించిన పనులన్నీ డిసెంబర్ నెలాఖరు

# ఏపి బ్రాండ్‌ను నిలబెడతాం

## 2027 డిసెంబర్‌కు పోలవరం పూర్తి: సిఎం చంద్రబాబు

**విజయవాడ,నవంబరు 22,పభాతవార్త ప్రతినిధి:** కొత్త లేబర్ కోడ్ స భారత అభివృద్ధి దిశలో మైలురాయి అని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. 1991 ఆర్థిక సంస్కరణల తర్వాత అత్యంత కీలక మార్పులుగా ఇవి నిలుస్తాయని చెప్పారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు. వీటితో ఉద్యోగుల భద్రత మరింత బలోపేతమవుతుందని,వేతనాల హామీ ఉంటుందని పేర్కొన్నారు. కార్మికుల గౌరవం,హక్కులు ప్రాముఖ్యత లభిస్తుందని వివరించారు. గిగ్ వర్కర్లకు ప్రత్యేక రక్షణతో పాటు మహిళలకు మరింత సమానత్వం కలుగుతుందని అభిప్రాయపడ్డారు. భారత కార్మిక విధానాలను అంతర్జాతీయ ప్రమాణాలకు సమీపం లోకి తీసుకువచ్చే కీలక అడుగు అని వివరించారు. ఈ చరిత్రాత్మక సంస్కరణలను ఆమోదించిన ప్రధాని నరేంద్ర మోడీకి అభినందలు తెలిపారు.అమరావతి నిర్మాణం కూడా వేగంగా చేపడుతున్నాంప్రతీ ఇంటిలో ఒక పారిశ్రామిక వేత్త ఉండాలిఏపీ ఇక ఏఐగా మారాలి. విశాఖలో ఏర్పాటు కానున్న గూగుల్ డేటా సెంటర్ వల్ల ఇతర దేశాలకు సేవలు అందుతాయి.2027 డిసెంబర్ కు పోలవరం ప్రాజెక్టుకు పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామన్నారు.పీ4 అనుసంధానం ద్వారా పేదలకు చేయూత ఇచ్చి జీవన ప్రమాణాలను పెంచుతాం. 2047 నాటికి భారత్ ప్రపంచలో నెంబర్ వన్ గా మారుతుంది. అందులో స్వర్ణాంధ్ర కూడా అగ్రస్థానంలో ఉంటుంది. తద్వారా ప్రజల ఆర్థిక పరిస్థితి కూడా గణనీయంగా పెరుగుతుంది. ఏపీకి కావాల్సింది సుస్థిరమైన పాలనే అన్నారు.గడిచిన అయిదేళ్లలో మనం ఇటువంటి పండగలు జరుపుకునే పరిస్థితి రాష్ట్రంలో లేదు. సూపర్ జీఎస్టీ పండుగ చాలా చక్కగా వ్యాపారస్తులు జరుపుకుంటున్నారు. ఒకప్పుడు నాలుగు వస్తువులు కొంటే ఇప్పుడు అదనంగా మరో నాలుగు కొంటున్నారు. దసరా అంటే ఒకప్పుడు కలకత్తా గుర్తు వచ్చేది. కానీ ఇప్పుడు విజయవాడ గుర్తొచ్చే విధంగా ఫెస్టివల్ నిర్వహించారు. రాష్ట్రంలో ఇప్పుడు పాజిటివ్ వైబ్రేషన్ వస్తుంది. కేంద్రం, రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ నడుస్తోంది. వెంటిలేటర్ పై ఆర్థిక వ్యవస్థకు ప్రాణం పోసిన ఘనత కేంద్ర ప్రభుత్వానిదే. అమరావతి పనులు గాడిలో పడ్డాయి. ఎప్పుడు లేని విధంగా రాష్ట్రంలో సంక్షేమ పథకాలు ఇస్తున్నాం. సూపర్ జీఎస్టీ ద్వారా సూపర్ సేవింగ్ జరిగాయి. ప్రతి ఒక్క కుటుంబానికీ మేలు జరిగే విధంగా జీఎస్టీ రిఫార్మ్స్ వచ్చాయి అని చెప్పారు.రాష్ట్రంలో మళ్ళీ వైకుంఠపాళి వద్దు. వెంటిలేటర్ పై ఉన్న రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు కేంద్రం ప్రాణం పోసింది.16 నెలల్లో రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గాడిన పెట్టాం. సూపర్ సిక్స్ పథకాలతో పాటు ఉద్యోగులకు కూడా ఆర్థిక ప్రయోజనాలు కల్పించామన్నారు.ఏపీ బ్రాండ్‌ను పునరుద్ధరించటమే కూటమి ప్రభుత్వ ఆశయమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. పారిశ్రామికవేత్తలకు నమ్మకాన్ని కలిగించి తిరిగి రాష్ట్రానికి పెట్టుబడులు వచ్చేలా కృషి చేస్తున్నామని వెల్లడించారు. ఇప్పటి వరకు 9 స్టేట్ ఇన్వెస్టిమెంట్ ప్రమోషన్ బోర్డు సమావేశాలు నిర్వహించామన్నారు. 113 ప్రాజెక్టులకు సంబంధించి రూ.5.94 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపామని, వీటి ద్వారా 5.56 లక్షల ఉద్యోగాలు వస్తాయని చెప్పారు. 6 వేలకు పైగా ఆలయాల్లో నిత్యం ధూపదీప నైవేద్యాలకు రూ.10 వేల చొప్పున నిధులు విడుదల చేస్తున్నామని తెలిపారు. అర్చకుల వేతనాల్ని రూ.15 వేలకు పెంచి, ఆలయాల్లో అన్యమతస్తులు లేకుండా చూస్తున్నామని వెల్లడించారు. ఉచిత ఇసుకు విధానం అమలు చేస్తూ భవన నిర్మాణ రంగాన్ని నిలబెట్టి, ఇప్పటివరకు 1.5 కోట్ల మెట్రిక్ టన్నుల ఇసుక అందించామన్నారు. సైనిక శక్తిలోనూ మనమేంటో ఆపరేషన్ సింధూర్‌తో నిరూపించామన్నారు. శత్రుదేశాలు తూటాలు పేల్చితే మిస్సైళ్లతో బదులిచ్చిన మన త్రివిధ దళాలకు జై కొడదామని పిలుపునిచ్చారు. 2027 డిసెంబర్ నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తామని ప్రకటించారు. కేంద్ర ప్రభుత్వం రూ.12,157 కోట్ల నిధులు విడుదల చేసి సకాలంలో పనులు జరిగేందుకు సహకరించిందన్నారు. 2028 నాటికి 'జల జీవన్ మిషన్' కింద ప్రతి పల్లెకు, ప్రతి గడపకు సురక్షిత తాగునీరు అందిస్తామని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో 4,000 కిలోమీటర్ల సీసీ రోడ్లు, 250 కిలోమీటర్ల బీటీ రోడ్లు నిర్మించామని తెలిపారు.

## వారం - వర్జ్యం

23-11-2025, ఆదివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
మార్గశిరమాసం, దక్షిణాయణం
శరద్ ఋతువు, శుక్లపక్షం
తదియ రా.7.23
మూల రా.7.26.అనూరాధ కార్తె
వర్జ్యం : ఉ.6.00-7.46
దు.ము.3.59-సా.4.44
ఉ.9.00-9.45
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం:** సన్నిహితుల నుండి సహాయ సహకారాలను అందుకుంటారు. నూతన విద్యా, ఉద్యోగావకాశాలు లభిస్తాయి.

**వృషభం:** మిత్రుల నుండి విలువైన సమాచారం అందుకుంటారు. వివాహాది శుభకార్యా యత్నాలు ఫలిస్తాయి.

**మిథునం:** మాటల చాతుర్యంతో అందరినీ ఆకట్టుకుని పనులు చక్కదిద్దుకుంటారు. ప్రయాణాలు లాభిస్తాయి.

**కర్కాటకం:** వృత్తి, వ్యాపారాలలో ఆటంకాలు ఎదురైన అధికమిస్తారు. ఆరోగ్య సమస్యల నుండి బయటపడతారు.

**సింహం:** పారిశ్రామిక రాజకీయ రంగాల వారికి కొంత అనుకూలంగా ఉంటుంది. ఋణాలు తీరుస్తారు. వస్త్రలాభం ఉంది.

**కన్య :** స్తంభించిన కార్యక్రమాలను తిరిగి ప్రారంభించడానికి మీరు చేసే యత్నాలు ఫలిస్తాయి. వివాహం ఉద్యోగయత్నాలు కలిసివస్తాయి.

**తుల :** ఆర్థిక విషయాలలో తన పర భేదం ఉండదన్న విషయాన్ని అనుభవ పూర్వకంగా తెలుసుకుంటారు.పనులు సకాలంలో పూర్తిచేస్తారు.

**వృశ్చికం:** సహోదరీ వర్గానికి సహాయ సహకారాలను అందిస్తారు. అయితే మాట తీరు వలన స్వల్పమైన సమస్యలు ఎదుర్కొంటారు.

**ధనుస్సు:** దీర్ఘాలోచనలు కొనసాగుతాయి. సంతాన విషయాలపైన ప్రధానంగా దృష్టిని కేంద్రీకరిస్తారు. వాహన సౌలభ్యం కలదు.

**మకరం:** కుటుంబ సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకుంటారు. ధనాన్ని కన్నా ఆత్మ గౌరవానికి ప్రాముఖ్యత నిస్తారు.

**కుంభం:** మీ ముందు ఒక మాట, మీ వెనుక ఒక మాట చెబుతూ వస్తున్న వారి పట్ల అప్రమత్తంగా మెలగవలసి వస్తుంది.

**మీనం:** ఋణ యత్నాలు ఫలిస్తాయి. తాత్కాలికంగా చేసే నూతన వ్యాపారాలను ప్రారంభిస్తారు. సోదరుల కలయిక.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# డ్రగ్స్, ఉగ్రలింక్‌లు ఛేదించాలి

## జోహాన్స్‌బర్గ్ సదస్సులోన ప్రధాని మోడీ కీలక ప్రసంగం

**జోహాన్స్‌బర్గ్, నవంబరు 22:** దక్షిణాఫ్రికాలోజరుగుతున్న జి20 దేశాల సదస్సులో భారత ప్రధాని నరేంద్రమోడీ నాలుగుప్రధాన కార్యాచరణలను ప్రతిపాదించారు. ఈ నాలుగు కీలక కార్యాచరణల్లో గ్లోబల్ ట్రెడిషనల్ నాలెడ్జి రిపాజిటరీ, ఆఫ్రికా స్కిల్స్ మల్టిప్లయర్ ఇనీషియేటివ్, గ్లోబల్ హెల్త్‌కేర్ రెస్పాన్స్ టీమ్‌లను ఏర్పాటుచేయడంతోపాటు అంతర్జాతీయంగానను జి20 దేశాలమధ్య డ్రగ్స్, ఉగ్రవాదుల లింకులను ఛేదించి ధ్వంసంచేయాలని పిలుపునిచ్చారు. ఆర్థికాభివృద్ధికి ఎంతో ఆటంకం అడ్డంకి గా మారిన ఈ సంబంధాలను ఆదిలోనే తుంచివేయాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ నాలుగు కార్యాచరణలతో అన్నిరంగాల్లో సమిష్టి వృద్ధిని సాధించగలుగుతామని అన్నారు. జి20 తొలిరోజు సదస్సు సమ్మిళిత, సుస్థిర అభివృద్ధిపై జరిగింది. భావితరాల అవసరాలకు అనుగుణంగా అంతర్జాతీయ సాంప్రదాయ విజ్ఞాన రిపాజిటరీవల్ల ఎంతో మేలుచేస్తుందని, సుస్థిర జీవనశైలి అలవడుతుందని, విజ్ఞాన సముపార్జనకు దోహదంచేస్తుందని అన్నారు.

ఇలాంటి సాంప్రదాయ విజ్ఞానం పరంగా భారత్‌కు ఎంతో చరిత్ర ఉందని వీటిని వ్యాప్తిలోకి తీసుకురావడంద్వారా మంచి ఆరోగ్యం, ఉత్తమజీవనశైలికి అలవరిచినట్లవుతుందని అన్నారు. జి20 దేశాల సదస్సుకు హాజరైన మోడీ తొలిరోజు ప్రసంగంలో మాట్లాడుతూ ఆఫ్రికా ఖండం అభివృద్ధి ప్రపంచ ప్రగతికి కీలకమవుతుందని, ఈ ఆఫ్రికా ఖండంపట్ల భారత్ నిరంతరం సంఘీభావంతోనే నడిచిందని చెప్పారు. ఆఫ్రికా నైపుణ్యాల కార్యాచరణతో శిక్షకులకు మరింత శిక్షణ ఇచ్చే వ్యవస్థను ఏర్పాటుచేస్తామన్నారు. దీనివల్ల మిలియన్లకొద్దీ సర్టిఫైడ్ శిక్షకులు తయారవుతారని, ఆఫ్రికాలో వచ్చే దశాబ్దంలోనే పదిలక్షలమంది శిక్షకులను రూపొందించగలమని అన్నారు.

వీరంతా మళ్లీ యువతకు శిక్షణ ఇస్తారని, ఇలా రెట్టింపుస్థాయికి చేరుతూ ఖండం మొత్తం ఉద్యోగార్హత నైపుణ్యాలను కలిగిఉండే యువతను తీర్చిదిద్దుతుందన్నారు. స్థానిక సామర్థ్యం పెంచడంతోపాటు ఆఫ్రికా సుదీర్ఘ అభివృద్ధిని కూడా మరింత శక్తివంతంచేస్తుందని అన్నారు. అలాగే జి20 గ్లోబల్ హెల్త్‌కేర్ స్పందన బృందాన్ని ఏర్పాటుచేయాల్సిన అవసరాన్ని నొక్కిచెప్పారు. అత్యవసర వైద్యసమయాల్లో ఈ గ్లోబల్ హెల్త్‌కేర్ రెస్పాన్స్ టీమ్ సేవలు వెలకట్టలేనివని ఆయన అన్నారు.

23-11Pg3exHMNWJQE 3 ONG_23-11Pg3exHMNWJQE.qxd 22/Nov/25 11:58 PM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
ఒంగోలు
epaper.vaartha.com WWW.VAARTHA.COM

కపిల్ చిట్స్ మీ వెంట ఆనందం మీ ఇంట
KAPIL GROUP కపిల్ చిట్స్ 45 Years
Visit Us: www.kapilchits.com
కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం

: fb.com/vaartha Digital
Published from Ongole, Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
23-11-2025 ఆదివారం సంపుటి: 31 సంచిక: 292 పేజీలు: 12 వెల: 8.00


శనివారం పుట్టపర్తిలోని సత్యసాయిబాబా మహాసమాధి వద్ద అంజలి ఘటిస్తున్న రాష్ట్రపతి ముర్ము

లోక కల్యాణానికే ఆయన ఆవిర్భవించారు..

బాబా శతజయంతి ఉత్సవాలలో రాష్ట్రపతి ముర్ము

మహాసమాధిని దర్శించి నివాళులర్పించిన రాష్ట్రపతి

సత్యసాయి సిద్ధాంతాలకు భక్తులు బ్రాండ్ అంబాసిడర్లు కావాలి: సిఎం చంద్రబాబు

# శాంతి స్వరూపం సత్యసాయి

**పుట్టపర్తి, నవంబరు 22 ప్రభాతవార్త:** సత్యం, మంచి వ్యక్తిత్వం, శాంతి, ప్రేమ వంటిని పాటించాలని సత్యసాయి బాబా నిరంతరం బోధించేవారని, లోక కళ్యాణం కోసం బాబా పనిచేశారని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. సత్యసాయి సెంట్రల్ ట్రస్టు జాతి నిర్మాణం కోసం పని చేస్తోందని తెలిపారు. పుట్టపర్తిలో జరుగుతోన్న సత్యసాయి బాబా శతజయంతి ఉత్సవాలకు ఆమె హాజరయ్యారు.అంతకు ముందు పుట్టపర్తి విమానాశ్రయానికి చేరుకున్న రాష్ట్రపతికి సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్, అధికారులు స్వాగతం పలికారు. అనంతరం సత్యసాయి బాబా మహాసమాధిని దర్శించుకుని వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి ముర్ము మాట్లాడుతూ సత్యసాయి బాబా జయంతి ఉత్సవాల్లో పాల్గొనడం నా మహద్భాగ్యం. మానవ సేవే మాధవసేవ అని బాబాభావించేవారు. సమాజానికి సేవలందించిన మహానుభావుల్లో సత్యసాయిబాబా అగ్రభాగాన ఉన్నారు. చాలా >>2


జోహాన్స్‌బర్గ్ సదస్సులో మాట్లాడుతున్న పిఎం మోడీ

డ్రగ్స్, ఉగ్రలింక్‌లు 2లో

## ఛేదించాలి

జి-20 దేశాలు మరింత సమన్వయంతో సాగాలి

పత్తి, మొక్కజొన్న, అరటి

# రైతులను ఆదుకోండి

కేంద్రానికి సిఎం చంద్రబాబు లేఖ

**సత్యసాయి జిల్లా,(పుట్టపర్తి), నవంబరు 22 ప్రభాతవార్త:** రాయలసీమలో పండిన అరటిని ముంబై లాంటి మార్కెట్ లకు తరలించేలా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేశారు. ముంబై, కలకత్తా లాంటి ప్రాంతాలకు తరలించి అక్కడి మార్కెట్లలో విక్రయించాలని సూచించారు. అరటి ధరలు, పత్తి,మొక్కజొన్న కొనుగోళ్లపై అధికారులతో ముఖ్యమంత్రి టెలికాన్ఫరెన్సు నిర్వహించారు. అరటి ధరలు, కొనుగోళ్లపై ప్రతీ రోజూ వ్యాపారులతో సమావేశాలు నిర్వహించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. మహారాష్ట్ర లాంటి ప్రాంతాల్లో ఉన్న మార్కెట్లకు అరటి లోడుతో కూడిన రైల్వే వ్యాగన్లను పంపేందుకు చర్యలు తీసుకోవాలని సూచనలు ఇచ్చారు. ప్రస్తుతం >>2








# పరీక్షల భయంతోనే విద్యార్థుల ఆత్మహత్యలు

**నాగమణీంద్ర పల్లాపు**

మరికొద్ది రోజుల్లో పరీక్షలు ప్రారంభం కానున్నాయి. పోటీ పరీక్షలతోపాటు, వార్షిక పరీక్షలు మొదలు కానున్నాయి. పరీక్షలంటే ఇటు విద్యార్థులతోపాటు.. అటు తల్లిదండ్రుల్లోనూ టెన్షన్ పెరుగుతుంది. వార్షిక పరీక్షల కంటే పోటీ పరీక్షలైతే ఇదీ మరీ ఎక్కువగా ఉంటుంది. పరీక్షల భయంతో విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్న సంఘటనలు ప్రతి ఏడాది చూస్తూనే ఉంటాము. విద్యార్థుల ఆత్మహత్యలకు పరీక్షల భయం ఒక్కటే కాకుండా.. ఇంకా అనేక కారణాలు ఉంటున్నాయి. స్కూల్‌లో ఉపాధ్యాయులు అవమానించారని. తోటి విద్యార్థులు ఎగతాళి చేశారని, తక్కువ మార్కులు వచ్చాయని ఇలా ఇతర కారణాలు కూడా ఉంటున్నాయి. మరికొన్ని సంఘటనల్లో అయితే కార్పొరేట్ కాలేజీల్లో చేరిన విద్యార్థులు అక్కడి వాతావరణానికి తట్టుకోలేక, చదువుపై ఒత్తిడిని భరించలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఈ మధ్య కాలంలో టీచర్ల వేధింపుల మూలంగా తనువు చాలిస్తున్న వారి సంఖ్య పెరుగుతోంది. సాధారణంగా విద్యార్థులు వార్షిక పరీక్షలంటే భయపడతారు. ఆ పరీక్షల్లో ఫెయిల్ అవుతామో మోననే భయంతో కొందరు విద్యార్థులు పరీక్షలకి ముందే చనిపోతుంటే.. మరికొందరు పరీక్షలు రాసిన తరువాత మంచి మార్కులు రావని, పరీక్షల్లో ఫెయిల్ అవుతామనే భయంతో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. వార్షిక పరీక్షల భయం కాకుండా పోటీ పరీక్షల భయం మూలంగా మరికొంత మంది విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. మెడిసిన్‌లో సీట్ల కోసం జాతీయ స్థాయిలో నిర్వహించే నేషనల్ ఎలిజిబిలిటీ ఎంట్రన్స్ టెస్ట్(నీట్) పరీక్షల్లో తాము మంచి మార్కులు సాధించలేమని ముందుగానే ఊహించుకుని పరీక్షలకు సిద్ధమవుతున్న సందర్భంలోనే ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఐఐటీల్లో ఇంజనీరింగ్ సీట్ల కోసం దేశవ్యాప్తంగా నిర్వహించే జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామన(జేఈఈ)లో ర్యాంక్ సాధించలేమని భావించే విద్యార్థులు కూడా ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. మరికొందరు విద్యార్థులు హాస్టల్స్‌లో ఉంటూ ఆ భోజనాన్ని తినలేక, హాస్టల్స్‌లో ఉండలేక తల్లిదండ్రులకు చెప్పినా ఫలితం ఉండదని భావించి చనిపోతున్నారు. ఇలా కర్ణుడి చావుకి సవాలక్ష కారణాల మాదిరిగా విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకోవడానికి పలు కారణాలు ఉంటున్నాయి. విద్యార్థులు ఆత్మహత్యలకు ప్రధానంగా కారణాలు రెండు. మొదటిది వార్షిక పరీక్షల్లో ఫెయిల్ కావడమైతే రెండోది పోటీ పరీక్షల్లో మంచి ర్యాంకులను సాధించేమనే భయంతో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఈ రెండుకారణాలతో మరణిస్తున్న విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉంటుంది. ఇది ఏ ఒక్క రాష్ట్రం



లోనూ జరగడం లేదు. దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో కూడా జరుగుతోంది. విద్యార్థుల ఆత్మహత్యలు పాఠశాల స్థాయి నుంచి యూనివర్సిటీ స్థాయి వరకు, ఇంజనీరింగ్, మెడిసిన్ వంటి వృత్తి విద్యా కోర్సుల్లోనూ జరుగుతోంది. ఏడాదంతా చదివి ఎగ్జామ్స్ రాసే పిల్లలకు ఎంత టెన్షన్ ఉంటుందో దానికి పదింతలు పేరెంట్స్ టెన్షన్ పడతారు. పిల్లలకు ఎగ్జామ్‌లో మార్కుల రాకపోతే పేరెంట్స్ తిడతారనే భయం, ఫెయిల్ అయితే కొడతారనే భయంతో ఒత్తిడికి గురై విద్యార్థులు సూసైడ్‌కి పాల్పడుతున్నారు. చదువులో ఫెయిల్ అయినందుకు స్టూడెంట్ సూసైడ్ చేసుకుంటున్నారనుకుంటే అందుకు కారణం. ఇంట్లో అమ్మానాన్న ఏమంటారోసొసైటీ ఎలా చూస్తుందో అనే భావనతోనే సగానికి పైగా స్టూడెంట్స్ చనిపోతున్నారు. పిల్లాడు లేదా పిల్ల చనిపోయిన తర్వాత మేము ఏమంటాము బతికుంటే ఇంకేదైనా పని చేసుకునేవాడివి అని ఏడుస్తారు కానీ ఉన్నప్పుడు మేము న్నామనే భరోసా ఇచ్చే తల్లిదండ్రులు చాలా తక్కువ మంది ఉంటారు. చదువు కాకుండా వారికి దేనిమీద ఇంట్రస్ట్ ఉందో తెలుసుకుని అటువైపుగా వారు రాణించేలా చూసుకోవాలి. అలాచేస్తే విద్యార్థుల ఆత్మహత్యలు చాలావరకు తగ్గే అవకాశం ఉంటుంది. మంచి మార్కులు తీసుకుచ్చి స్టేట్ లెవెల్‌లో టాప్ టెన్‌లో నిలవాలని విద్యార్థులపై తల్లిదండ్రుల ఒత్తిడి ఓ వైపు కాలేజీకి మంచి పేరు తీసుకుచ్చి మార్కెటింగ్ చేసుకోవాలన్న తపనతో కాలేజీ యాజమాన్యం ఒత్తిడి మరోవైపు వెరసి విద్యార్థుల ప్రాణాలకే ప్రమాదంగా మారుతున్నాయి. విద్యార్థుల ఆత్మహత్యలు టెన్త్, ఇంటర్‌లో ఫెయిలైన సందర్భాల్లో ఎక్కువగా జరుగుతున్నాయి. ఇంటర్ ఫలితాలు వచ్చినపుడు, ఎస్ఎస్‌సి ఫలితాలు వచ్చినప్పటి నుంచి రెండు, మూడు రోజులవరకు విద్యార్థుల ఆత్మహత్యల ఘటనలు జరుగుతున్నాయి. విద్యార్థులు పరీక్షలను బాగా రాశామని భావించినప్పటికీ ఒక్కో సందర్భంలో వారు ఫెయిలైతే దానిని తట్టుకోలేక చనిపోతున్నారు. పరీక్షల ఫలితాలు వెలువడే దానికంటే ముందుగానే విద్యార్థులు తాము పరీక్షల్లో ఫెయిలవుతామనే భయంతో కూడా కొందరు విద్యార్థులు సూసైడ్ చేసుకుంటున్నారు. అయితే ఈమధ్య కాలంలో ఇలాంటి భయంతో ఆత్మహత్యలకు పాల్పడి వారు పరీక్షల్లో మంచి మార్కులను తెచ్చుకున్న సంఘటనలుకూడా జరిగాయి. ఇలా టెన్త్, ఇంటర్‌పరీక్షల భయంతో చనిపోతున్న వారి సంఖ్య పదుల సంఖ్యలో ఉంటుంది. ఇది కాకుండా నీట్, జేఈఈ, సీఏ వంటి పోటీ పరీక్షల్లో తాము మంచి ర్యాంకులను సాధించలేమని భయంతో ఒత్తిడికి గురై చనిపోతున్న వారి సంఖ్య గత నాలుగైదేళ్లుగా పెరుగుతూ వస్తోంది. ప్రధానంగా నీట్‌లో ర్యాంక్‌రాదనే భయంతో విద్యార్థుల ఆత్మహత్యలు పెరుగుతున్నాయి. గత మూడు, నాలుగేళ్లుగా ఏడాదిలో కనీసం 20కి తగ్గకుండా ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. నీట్‌కి కోచింగ్ ఇస్తున్న కోటా నగరంలోనే ఎక్కువమంది విద్యార్థులు చనిపోతున్నారు. 2023లో 22 మంది చనిపోగా, 2024లో 25 మంది చనిపోయారు. ఈ ఏడాది కూడా ఇప్పటికే సుమారు 18 మంది చనిపోయినట్టు పోలీసుల లెక్కలు చెబుతున్నాయి. నీట్‌కి కోచింగ్ ఇస్తున్న సంస్థలు రాజస్థాన్‌లోని కోటాలోఎక్కువగా ఉండటం ఇందుకు కారణం. గత మూడు, నాలుగేళ్లుగా కోటాలో జరుగుతున్న ఆత్మహత్యలను సీరియస్‌గా తీసుకున్న అక్కడి రాష్ట్ర ప్రభుత్వం స్టూడెంట్స్ సూసైడ్‌ల నివారణకు మార్గాలను అన్వేషిస్తూ ఆత్మహత్యల నివారణకు తగిన మార్గాలను చెప్పాలని విద్యారంగ నిపుణులకి సూచించడమే కాకుండా కోటింగ్ సెంటర్లకి సీరియస్‌గా వార్నింగ్ కూడా ఇచ్చింది. ఇవేకాకుండా ప్రైవేటు, కార్పొరేట్ కాలేజీలు నిర్వహిస్తున్న రెసిడెన్షియల్ కాలేజీల్లో చదువుతున్న విద్యార్థులుఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. వారిలో ఎక్కువశాతం అప్పటివరకు అంటే 10వ తరగతి వరకు తల్లిదండ్రుల దగ్గర ఉండి చదువుకున్న విద్యార్థులు ఒక్కసారిగా హాస్టల్‌లో ఉండిచదువుకోవల్సి రావడం అదీ కూడా 24 గంటలకు ఒకటే చదువు, చదువు అని ఒత్తిడి చేయడంతో మానసికంగా తట్టుకోలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఈ మధ్యకాలంలో ప్రైవేటు, కార్పొరేట్ కాలేజీల్లోఉండి చదువుతూ ఆత్మహత్యలకు పాల్పడుతూవిద్యార్థులు సూసైడ్ నోట్లను రాస్తున్నారు. వాటిలో ప్రధానంగా ఒత్తిడిని తట్టుకోలేక తమకు ఇష్టంలేకున్నా హాస్టల్‌చేర్పించడంతోపాటు.. తాము వేరేకోర్సులో చేరాలనుకుంటే బలవంతంగా తల్లిదండ్రులు తమకు నచ్చిన కోర్సులో చేర్పించడంతో ఇదే విషయాన్ని సూసైడ్‌లో నోట్‌లో రాస్తూ తమ్ముడు, చెల్లి విషయంలో ఇటువంటి నిర్ణయం తీసుకోవద్దని చెబుతూ ఆత్మహత్య చేసుకున్న ఘటనలు జరుగుతున్నాయి. ఉన్నత విద్యాసంస్థలైన ఐఐటీలు, యూనివర్సిటీల్లోనూ కొందరు విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. వారు సైతం ఒత్తిడిని తట్టుకోలేక చనిపోతున్నట్టు లేఖలు రాసిన మరణిస్తున్నారు. ●

ఇక సాధారణంగా ప్రభుత్వ సంక్షేమ హాస్టల్స్‌లో ఉంటున్న విద్యార్థుల్లోనూ కొందరు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. హాస్టల్స్‌లో తోటి విద్యార్థుల వేధింపులతోపాటు, ఉద్యోగుల వేధింపుల కారణం కూడా ఉంటుంది. కొన్ని సందర్భాల్లో లైగింక వేధింపుల మూలంగా కూడా విద్యార్థిని, విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. సాధారణంగా హాస్టల్స్, రెసిడెన్షియల్ స్కూల్స్, కాలేజీల్లో చదివే విద్యార్థులే కాకుండా .. ఇంటర్, డిగ్రీ, యూనివర్సిటీ, ఎంబిబిఎస్, ఇంజనీరింగ్ వంటి కోర్సుల్లో చేరిన వారు కూడా అక్కడ వేధింపులను తట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. కొన్ని సందర్భాల్లో కాలేజీలు, యూనివర్సిటీలు, ఇంజనీరింగ్, మెడిసిన్‌లో ఫీజులుఎక్కువగా ఉన్నచోట ఫీజులను సరైన సమయానికి చెల్లించకపోతే.. యాజమాన్యాల వేధింపుల మూలంగా ఆత్మహత్యలు చేసుకుం



టున్న ఘటనలు కూడా ఉంటున్నాయి. ఏమైనా విద్యార్థుల ఆత్మహత్యలకు విద్యార్థులతోపాటు తల్లిదండ్రులు, తోటి విద్యార్థులు, యాజమాన్యాలు, పాఠాలు బోధించే టీచర్లు, లెక్చరర్లు కూడా కారణంగా ఉంటున్నారు. మొత్తంగా విద్యార్థుల ఆత్మహత్యల నివారణకు విద్యార్థులతోపాటు వారి తల్లిదండ్రులు, లెక్చరర్ల తీరులో మార్పురావల్సి ఉంది. విద్యార్థులు ఫెయిలైనప్పటికీ వారిని మందలించకుండా తదుపరి ఏమీచేయాలో ఆలోచించేలా తల్లిదండ్రులు వ్యవహరించడంతోపాటు విద్యార్థులపై వేధింపులు లేకుండా పాఠాలుబోధించే టీచర్లు, లెక్చరర్లు, తోటి విద్యార్థులు వ్యవహరించాల్సిన అవసరం ఉంటుందని విద్యారంగ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# సుఖాంతమేనా!

కర్ణాటక

**ఎ.వి.వి ప్రసాద్**

నిప్పు లేనిదే పొగ రాదంటారు. అది నిజమే. కానీ వ్యాపించిన దట్టమైన పొగ వెనుక ఎలాంటి నిప్పు లేదంటున్నారుముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డి.కె శివకుమార్. అయితే అంత దట్టమైన పొగ వారం రోజులుగా వ్యాపించినా, దానివెనుక ఎలాంటి నిప్పులేదనడం విడ్డూరమే. రెండున్నరేళ్ల క్రితం భారీ మెజారిటీతో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పుడు ఆ ఇద్దరు అధినాయకుల మధ్య గట్టి పోటీయే తలెత్తింది. ఏదో మొత్తానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటవుతోందని అభిమానులు సంతోషిస్తుంటే, ఈ బెడద ఏమిటని పార్టీఅధిష్ఠానం తలపట్టుకొంది. కర్ణాటకలో కాంగ్రెస్ కనుమరుగవుతున్న దశలో తిరిగి పార్టీలో జవసత్వాలు నింపింది తానేననీ, పార్టీ తిరిగి అధికారంలోకి రావడంలో తనవంతు సింహభాగమనీ సింహంలా గర్జించారు డికె. ఆయన అప్పటికే పిసిసి చీఫ్‌గా ఉన్నారు. అధిష్ఠానం ఏదోవిధంగా నచ్చజెప్పి, చివరికి సిద్ధరామయ్యకే సింహాసనం అప్పగించింది. ముఖ్యమంత్రిగా ఆయనకు గల గత అనుభవం, సామాజిక కారణాలు అందుకు కొంత పనిచేశాయి. రెండున్నరేళ్లు సిద్ధరామయ్యకు, తర్వాత రెండున్నరేళ్లు డికెకు అధికార పంపిణీ జరిగేట్లుగా అధిష్ఠానం నచ్చజెప్పిందనీ, అందుకే అప్పటికిసమస్య పరిష్కారమైందనీ ప్రచారం జరిగింది. అటువంటి 'పంపకం' రాజకీయాలలో కొత్త కాదు కనుక, 'కాబోలు' అనే అంతా అనుకొన్నారు. ఈలోగా రెండున్నరేళ్లు గిర్రున తిరిగాయి. అప్పటి 'ఒప్పందం' ప్రకారం ఇప్పుడు డికె వంతు వచ్చిందనే అంతా భావించారు. ఆయన కూడా అందుకు తగినట్లుగానే రెండు మూడు వారాలుగా కొన్ని ప్రకటనలు చేస్తూ వచ్చారు. 'అయిదేళ్లు నేనే ముఖ్యమంత్రిని' అంటూ సిద్ధరామయ్య గంభీరంగానే చెబుతున్నా మధ్యమధ్యలో డికె ' భగవంతుడు ఏమనుకొంటున్నాడో, అధిష్ఠానం ఏ నిర్ణయం తీసుకొంటుందో' అంటూ సొంత రాగం వినిపిస్తుండడంతో ఆయన అభిమానులంతా ఖుషీ అయిపోయారు. 'మా డికె నే ఇక సిఎం 'అంటూ అభిమానులు తయారు చేసిన హోర్డింగులు కూడా ఇటీవల బెంగళూరులో దర్శనమిస్తుండడంతో తెరవెనుక జరుగుతున్న కథ ఏమిటో అందరికీ అర్థమైపోయింది. ముఖ్యంగా గత వారం రోజులుగా ఇటు బెంగళూరు, అటుఢిల్లీలో కూడా ఇద్దరు నాయకుల అనుచరులు చేసిన హడావుడి చూసి ఏదో జరగబోతోందనే అంతా భావించారు. నవంబరు 20తేదీతో రెండున్నరేళ్ల పూర్తవుతుంది కనుక 21 నుంచి డికె ప్రభుత్వం ఏర్పాటవుతుందనే ప్రచారం జోరుగా సాగిపోయింది. సిద్ధరామయ్యతో తనకు ఎలాంటి విభేదాలు లేవంటూనే 'ఎమ్మెల్యేలంతా నా వాళ్లే'అని డికె చేసిన ప్రకటనలతో మరింత గందరగోళ పరిస్థితి ఏర్పడింది. దాదాపు 15 మంది ఎమ్మెల్యేలు, డజను మంది ఎమ్మెల్సీలు వారం రోజులుగా ఢిల్లీలోనే ఉండి డికెకు మద్దతుగా పావులు కదిపారనీ, అధిష్ఠానంపై ఎంతో ఒత్తిడి తెచ్చారనీ ప్రచారమైంది. వారు అక్కడ ఏం చేశారన్నదానిపై



సిద్దరామయ్య

భిన్న కథనాలు వచ్చినా, ఓ పాతిక మంది డికె మద్దతుదారులైన ప్రజాప్రతినిధులు ఢిల్లీలో తమ వంతు ప్రయత్నాలు చేశారన్నది మాత్రం నిజం. ఓ నాలుగు రోజులు డికె, సిద్ధరామయ్య కూడా ఢిల్లీలోనే ఉన్నారు. వారిద్దరూ అధిష్ఠానంతో వేర్వేరుగా చర్చలు జరిపారు. ఇటీవల బీహార్లో కంగుతిన్న కాంగ్రెస్ కర్ణాటక సమస్యలో తలదూర్చలేక 'మీ తిప్పలు మీరు పడండి' అని వారికి చెప్పి పంపినట్లుగా వినిపించింది. మంత్రివర్గ విస్తరణ జరిపితే సమస్య పరిష్కారం కావచ్చని సిద్ధరామయ్య చెప్పగా చివరికి ఖర్గే అంగీకరించారనీ, ఈ విషయంలో డికెకూడా తనకు అభ్యంతరంలేదని అన్నారనీ తెలిసింది. విస్తరణలో డికె ముఖ్య అనుచరులకు మంత్రిపదవి లభిస్తే మిగిలిన రెండున్నరేళ్ల ఎటువంటి సమస్యలు రాకుండా ప్రభుత్వం నడుస్తుందనే రాజీసూత్రం ఫలించినట్లే కనిపిస్తోంది. మూడు నాలుగు రోజులు ఢిల్లీలో ఈ విషయంపై తీవ్ర స్థాయి చర్చలు జరిగిన తర్వాత సిద్ధరామయ్య శుక్రవారం ఒక ప్రకటన చేస్తూ 'పూర్తికాలం నేనే ముఖ్యమంత్రిని' అనడం, ఆతర్వాత కొద్దిసేపటికి డికె కూడా'ఆయనకు మా శుభాకాంక్షలు' అనడంతో సమస్య పరిష్కారమైనట్లు కనిపించింది. మామూలు పరిస్థితిలోనైతే అధికారమార్పిడి జరిగి డికెముఖ్యమంత్రి అయ్యేవారనీ, కానీ బీహార్‌లో తిన్నదెబ్బతో కర్ణాటకలో ప్రయోగం చేయడానికి పార్టీ అధిష్ఠానం సాహసించలేదనీ తెలుస్తోంది. డా. రంగనాథ్, బాలకృష్ణ, ఇక్బాల్ హుస్సేన్ వంటి డికె మద్దతుదారులు రాహుల్ గాంధీ వద్దకు వెళ్లి అధికార మార్పిడి గురించి ప్రస్తావించగా, 'కొత్త తలనొప్పిని సృష్టిస్తారా!'అని ఆయన వారిని వారించినట్లుగా చెబుతున్నారు. తర్వాత వారంతా ఖర్గేను కలుసుకొని మంత్రివర్గ విస్తరణ జరిపించాలని పట్టుపట్టడం, సిద్ధరామయ్య కూడా అదే అభిప్రాయంతో ఉండడంతో ఖర్గేదానిని ఆమోదించడంజరిగినట్లుగా తెలుస్తోంది. ఎంపి అయిన డికె సోదరుడు సురేష్ రాహుల్‌తో గల సాన్నిహిత్యంతో చక్రం తిప్పడానికి ప్రయత్నించారనీ, అయితే ఆయనకు కూడా రాహుల్ తొందరపడొద్దని సూచించారనీ తెలిసింది. 2028లో జరిగే ఎన్నికలు చాలా కీలకం గనుక మళ్లీ పార్టీని అధికారంలోకి తేవడంపై మాత్రమే అందరూ దృష్టి పెట్టాలనీ, కొత్త తలనొప్పులు సృష్టించరాదనీ రాహుల్ వారిని హెచ్చరించినట్లు కూడా తెలిసింది. డికెను ముఖ్యమంత్రిని చేయకపోతే రాజీనామా చేస్తామంటూ పది మంది ఎమ్మెల్యేలు, ముగ్గురు ఎంపీలు సిద్ధపడినట్లు కూడా పొగవ్యాపించింది. అయితే వారం దరినీ అధిష్ఠానం బుజ్జగించి, సిద్ధరామయ్యను మార్చితే ఎదురుకాగల పరిస్థితిని వివరించిందనీ, ప్రస్తుతానికి అందరూ నిశ్శబ్దంగా ఉండాలని సూచించిందనీ తెలుస్తోంది. ఈ 'మార్పిడి' సమస్యతో పాలన మందగించిందనే అభిప్రాయం కూడా ఉంది. ప్రస్తుతం అధికార మార్పిడి సమస్య కొలిక్కి వచ్చినట్లు కనిపిస్తోంది గనుక పాలన ఇక మెరుగుపడవచ్చనే భావించాలి. పొగ వెనుక నిప్పు ప్రస్తుతానికి చల్లారినట్లే అనుకోవాలి. ●

# ట్రంప్ 'శాంతి' మెలిక!

ఉక్రెయిన్

**గన్ని మోహన్**

ఉక్రెయిన్‌పై రష్యా కొనసాగిస్తున్న దండయాత్రను కట్టడిచేసి ఇరు వైపులా శాంతిస్థాపనకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేస్తున్న కార్యాచరణ ఎప్పటికీ కొలిక్కివచ్చేదిగా కనిపించడంలేదు. తాజాగా 28 అంశాలతో రూపొందించిన ఒప్పంద ముసాయిదాలో మూడొంతులు రష్యాకు మేలు చేసేవిగానే ఉన్నాయి. ప్రస్తుత పరిస్థితిని చూస్తుంటే ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోదిమిర్ జెలెన్‌స్కీ అమెరికా చెప్పినట్లు నడుచుకోవాల్సిన పరిస్థితులకు ట్రంప్ రూపకల్పన చేసారనిపిస్తోంది. సుదీర్ఘ సైనిక పోరాటంలో అలిసిపోయిన ఉక్రెయిన్ దేశానికి అంతోఇంతో సాయంచేసి యుద్ధాన్ని నివారించాల్సిన పెద్దన్నఏకపక్షంగా రష్యాకు అనుకూలంగా ఒప్పంద పత్రాన్ని రూపొందించడంపైగా తన ప్రతినిధులతో ఉక్రెయిన్ అధ్యక్షుడికి అందచేయడం చూస్తుంటే రష్యాకు సంపూర్ణ మద్దతిస్తున్నట్లుగా కనిపిస్తోంది. ఇక అజెండా అంశాలను చూస్తే నాటోలో ఉక్రెయిన్ చేరకూడదు, నాటో దళాలు ఉక్రెయిన్‌లో బసచేయకూడదు. ఉక్రెయిన్ సైన్యాన్ని 8.80 లక్షల నుంచి 6లక్షలకు తగ్గించుకోవాలి. ఇప్పటికే రష్యా ఆక్రమణలో ఉన్న లుహాన్స్, డోనెట్స్క్, ఖెర్సన్ ప్రాంతాలు రష్యాకు వదిలివేయాలి వీటితోపాటే 2014లో రష్యాదండయాత్రచేసి ఆక్రమించుకున్న క్రిమియా ప్రాంతం కూడా రష్యాదే అవుతుందని వీటిలో కీలకఅంశాలుగా పొందుపరిచారు. అంతేకాదు రష్యా భూభాగంపైకి ఎలాంటి ముందస్తు హెచ్చరికలు లేకుండా ఆయుధప్రయోగం చేయకూడదు. ప్రస్తుతం ఉక్రెయిన్‌లో ఉన్న ఝపోరిజియా అణుకేంద్రంవిద్యుత్ ఉత్పత్తిని ప్రారంభించి వచ్చే ఉత్పాదకతను రష్యా ఉక్రెయిన్‌కు సమాన పంపిణీ చేయడం వంటివి ఉన్నాయి. ఉక్రెయిన్‌కు అమెరికా సైనిక ఆర్థికసాయం తక్షణమే ఉపసంహరించుకోవాలి. ఉక్రెయిన్ భూభాగంలో విదేశీ బలగాలను అనుమతించకూడదు. రష్యాపైకి దాడి చేసే సామర్థ్యం ఉన్న ఆయుధాలను ఉక్రెయిన్‌కు మరే ఇతర దేశం కూడా అందించకూడదు అన్న కీలక నిబంధనలు విధించారు. వీటితోపాటుగానే రష్యాపై ఉన్న ఆంక్షలు పూర్తిగా ఎత్తివేయడం, స్తంభింపచేసిన ఆస్తులనుంచి వచ్చే మొత్తం ఉక్రెయిన్ పునర్నిర్మాణానికి 50 శాతం వెచ్చించడం, 50శాతం అమెరికా లాగేసుకోవడం వంటివి ఉన్నాయి. ఉక్రెయిన్‌కు మద్దతిస్తున్న యూరోపియన్ దేశాల యుద్ధవిమానాలు పోలండ్‌లో ఉంటాయి. రష్యా తిరిగి ఉక్రెయిన్‌పై దండయాత్రలు చేస్తే అంతర్జాతీయంగాఉన్న ఆంక్షలు అలాగే కొనసాగుతాయి. కొత్తగా వచ్చిన ప్రాదేశికప్రాంతాన్ని గుర్తించకపోవడం, అన్ని ప్రయోజనాలనున రద్దుచేయడం వంటివి చేస్తుంది. ఐరోపాలో ఉక్రెయిన్ సభ్యత్వం పొందవచ్చు. ఉక్రెయిన్ డెవలప్‌మెంట్‌ఫండ్ ఏర్పాటుచేసి పారిశ్రామిక వృద్ధిని వేగవంతం చేయడం, టెక్నాలజీ, డేటాసెంటర్లు, ఎఐ వినియోగం వంటి వాటిని అమెరికా చూస్తుంది. అమెరికా దీర్ఘకాలిక ప్రాతిపదకన ఉక్రెయిన్‌లో సహజవనరులు, విద్యుత్, మౌలికవనరులు, ఎఐ, డేటా సెంటర్స్, రేర్ ఎర్త్‌మెటల్ అన్వేషణ ప్రాజెక్టులు పర్యవేక్షిస్తుంది. పరస్పరప్రయోజనాల ఆధారంగా వీటిపై పనిచేస్తుంది. అన్నింటికంటే ముందు రష్యాను జి8 కూటమిలోకి తిరిగి ఆహ్వానిస్తుంది. మొత్తం 28 పాయింట్లతో కూడిన ఈ ఒప్పంద పత్రం చూస్తుంటే ట్రంప్ ఆదేశాల మేరకు రష్యాకు మొత్తం అనుకూలంగా రూపొందించినట్లు కనిపిస్తోంది. ఇదే కనుక అమలులోకి వస్తే జెలెన్‌స్కీకి అయినా ఉక్రెయిన్ ప్రజలకు అయినా ఆత్మహత్యా సదృశ్యమేనని చెప్పక తప్పదు. ఎందుకంటే ఇన్నాళ్లుగా ఇంచుమించు 2022నుంచి పోరాడుతూ వస్తూఎక్కడా మడమతిప్పకుండా ప్రపంచదేశాల మద్దతును పొందుతున్న ఉక్రెయిన్ హఠాత్తుగా ట్రంప్ రూపొందించిన ప్రణాళికకు తలొగ్గితే ఇక భవిష్యత్తు మొత్తంఅమెరికాకు బానిస బతుకుగా కొనసాగాల్సిందేనన్న వాదన కూడా ఉక్రెయిన్ ప్రజల్లో పెరిగింది. అందులోనూ ట్రంప్ మొదటి నుంచి కూడా రష్యా ఆక్రమించిన ప్రాంతాలు రష్యాకే ఇచ్చేయాలని పట్టుబడుతున్నారు. ఒకదశలో జెలెన్‌స్కీని బెదిరించే ప్రయత్నాలు కూడా చేసిన సంగతి తెలిసిందే. మీడియా ముందే జెలెన్‌స్కీని అవమానించిన ట్రంప్ తాజాగా మళ్లీ ఈ శాంతి ఒప్పందానికి కేవలం రష్యాను బుజ్జగించడం కోసమే చేస్తున్నారనిపిస్తోంది. ఉక్రెయిన్‌ను ఏకాకిని చేసి ఈ శాంతి ఒప్పందంపై సంతకాలు చేయిస్తోందని ఇప్పటికే యూరోపియన్ దేశాలు ధ్వజమెత్తుతున్నాయి. అందుకు తగ్గినట్లుగానే ఈ 28పాయింట్ల అజెండా కూడా ఉందని నిస్సందేహంగా చెప్పవచ్చు. ఇకపై ఎలాంటి చర్చలు జరిగినా ఐరోపా కూటమి నిర్ణయించిన ప్రతినిధుల సమక్షంలోనే జరగాలని యూరోపియన్ కమిషన్ కూడా పట్టుబట్టడంతో ట్రంప్ కొంత వెనక్కి తగ్గే పరిస్థితి వచ్చింది. రష్యాకోసం ఇంత పరితపించిపోతున్న ట్రంప్ ప్రతిపాదనలకు కేవలం రష్యా ప్రతినిధి స్పందించారేకానీ ఆ దేశ అధ్యక్షుడు పుతిన్‌నుంచి ఒక్కమాటకూడా వెలువడకపోవడం గమనార్హం. మొత్తంగా చూస్తుంటే ఉక్రెయిన్‌ను క్రమేపీ తమరష్యన్ ఫెడరేషన్‌లోనే విలీనం చేసేసుకోవాలన్న లక్ష్యంతోనే ఉన్నట్లు కనిపిస్తోంది. అందుకు తగినట్లుగానే అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కూడా తాను ఎన్నికైనప్పటినుంచి పుతిన్‌కు మద్దతుగానే వ్యాఖ్యలు చేస్తుండటం చూస్తుంటే జెలెన్‌స్కీపై ఒత్తిడి తెచ్చి శాంతి ఒప్పందంపేరిట ఈ డీల్‌పై సంతకం చేయించాలని చూస్తున్నారు. అమెరికాకు అంత అభిమానం హఠాత్తుగా రావడానికి కారణం కూడా లేకపోలేదు. ఉక్రెయిన్‌లో ఉన్న అత్యంత అరుదైన ఖనిజ వనరులు అపారంగా ఉన్నాయి. వాటిని తవ్వితీసే ప్రాజెక్టును తామే తీసుకోవాలన్న లక్ష్యంతో శాంతి శాంతి అంటూ ఉక్రెయిన్‌పై కపటప్రేమ ప్రదర్శిస్తోంది. ఈ అజెండాపై జెలెన్‌స్కీ కూడా ఆచితూచి వ్యవహరిస్తున్నారు. ఒక మంచి మిత్రుడినికోల్పోవాలా, ఆత్మాభిమానాన్ని తాకట్టుపెట్టాలా అన్న మీమాంసలో ఉన్న జెలెన్‌స్కీ ఉక్రెయిన్ సార్వభౌమత్వాన్ని మాత్రం ఇతరులచేతికి అందించబోమన్న ధృఢనిర్ణయం ఆయనలో కనిపిస్తోంది. ●



జెలెన్‌స్కీ

# ప్రపంచాన్ని శాసిస్తున్న శాస్త్ర,సాంకేతిక రంగాలు



**సుంకవల్లి సత్తిరాజు**

అక్షరాలు దిద్ది, పుస్తకాలను చదివి, అహరహం శ్రమించి అనుభవాలను పాఠాలుగా నేర్చుకుని, ఎన్ని ఆటుపోట్లు ఎదురైనా జీవిత సాగరాన్ని నెట్టుకొచ్చే ఓర్పు, నేర్పు గతించిన తరాలకు పుష్కలంగా ఉండేది. ఈ ఆధునిక డిజిటల్ యుగంలో డబ్బుంటే చాలు సౌకర్యవంతమైన జీవితం మన సొంతమయ్యే అవకాశాలు మెండుగా ఉన్నాయి. జీవితాలను, భారంగా, అసౌకర్యంగా నెట్టుకొచ్చే కాలం గతించింది. పెరిగిన సాంకేతిక పరిజ్ఞానం, సైన్స్ ఫలితాలు అరచేతిలో ప్రపంచాన్ని మనముందు సాక్షాత్కరింప చేస్తున్నాయి. నేటి ప్రపంచాన్ని సైన్స్ టెక్నాలజీ శాసిస్తున్నాయి. సైన్స్‌ను టెక్నాలజీని విభజించి చూడలేం. సైన్స్ అనే మహావృక్షానికి చెందిన ఫలమే టెక్నాలజీ. నేడు ప్రపంచం ఇంతగా అభివృద్ధి చెందడానికి పెరిగిన సాంకేతిక పరిజ్ఞానమే కారణం. అనేక రంగాలు సాంకేతిక పరిజ్ఞానంతో పెనవేసుకున్నాయి. ప్రభుత్వ, ప్రైవేటు వ్యవస్థలన్నీ టెక్నాలజీ సాయంతో నడుస్తున్నాయి. డిజిటల్ టెక్నాలజీ అనేక అద్భుతమైన ఫలితాలకు ఆలవాలంగా మారింది. విద్య వైద్య, ఇంజనీరింగ్, కళా సాంస్కృతిక రంగాలు టెక్నాలజీ వలన వినూత్నమైన రూపం సంతరించుకున్నాయి. అనేక వ్యాధులకు చికిత్సనందించడంలోను, శస్త్రచికిత్సల్లోను సాంకేతిక పరిజ్ఞానం ఎంతగానో ఉపయోగపడుతున్నది. విద్యార్థులకు స్మార్ట్ ఫోన్లు, ట్యాబ్‌లు, ల్యాప్‌టాప్‌లు అందుబాటులోకి రావడంతో నేర్చుకునే ప్రక్రియ సులభతరంగా మారింది. ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాలో సరికొత్త మార్పులొచ్చాయి. నేర పరిశోధనలో టెక్నాలజీ పాత్ర కీలకంగా మారింది. సమాచార వ్యవస్థ స్వరూప స్వభావాలు మారిపోయాయి. ఇంటర్నెట్‌లో సకల సమాచారం లభ్యమవుతున్నది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అత్యంత వేగంగా విస్తరించే అవకాశముంది. ఇప్పటికే ఏఐ ప్రకంపనలు మొదలయ్యాయి. గూగూల్ సెర్చ్ ఇంజన్ కూడా అదృశ్యమయ్యే అవకాశముంది. 'సైన్స్ అండ్ టెక్నాలజీ' మానవ జీవితాలను శాసిస్తున్నది. ప్రయోజనాలతో పాటు అనేక విపరీత పరిణామాలకు కూడా విజ్ఞాన, సాంకేతిక పరిజ్ఞానం దోహదం చేయడం బాధాకరం. ఇది కేవలం మానవ తప్పిదం. సైన్స్‌ను సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడంలో మంచి చెడుల విచక్షణ అవసరం. ఇప్పటికే సాంఘిక మాధ్యమాలు హోరెత్తిపోతున్నాయి. విద్యార్థులు, యువతతో పాటు విద్యాధికులు, పెద్దలు సైతం సోషల్ మీడియా కబంధ హస్తాల్లో చిక్కుకుని, వాటికి దాసోహమై మానవ సంబంధాలకు తిలోదకాలిస్తున్నారు. వేగవంతమైన ఇంటర్నెట్ వలన అనేక యూట్యూబ్ ఛానళ్లను ప్రజలు యథేచ్ఛగా చూడగలుగుతున్నారు. మెయిన్ స్ట్రీమ్ ఛానళ్ల కంటే యూట్యూబ్ ఛానళ్ల ప్రభావమే అధికంగా కనిపిస్తున్నది. అసభ్యకరమైన కంటెంట్ యువత జీవితాలను నాశనం చేస్తున్నది. అనేక ఫోర్న్‌సైట్లు అందుబాటులోకి వచ్చాయి. ధనార్జనే ధ్యేయంగా భావించి విలువలకు తిలోదకాలిస్తూ, నగ్న సంస్కృతిని ప్రోత్సహిస్తూ, బ్లాక్‌మెయిలింగ్ పద్ధతులకు పాల్పడడం వలన సమాజంలో ఆటవిక ప్రవర్తన పెరిగిపోయే అవకాశాలు ఏర్పడ్డాయి. మహిళలను, బాలికలను బెదిరిస్తూ, బాధిస్తూ, మానసిక, లైంగిక హింసలకు గురిచేస్తున్న వారిని శిక్షించడం కష్టసాధ్యంగా మారింది. అంతర్జాతీయ స్థాయిలో సాగుతున్న సైబర్ నేరాలకు అడ్డుకట్ట వేయకపోతే మోసాలే మానవ నైజంగా మారి, హింసా ప్రవృత్తి పెరిగేపోయే అవకాశముంది. ఆన్‌లైన్ గేమింగ్ ప్రక్రియలు వ్యసనంగా మారిపోతున్నాయి. కల్పితాలతో కూడిన కంటెంట్‌తో మానవ జీవితాలు అల్లకల్లోలమయ్యే పరిస్థితులకు సైన్స్ అండ్ టెక్నాలజీ కారణం కారాదు. ఎన్ని విజయాలు సాధించినా, ప్రపంచం వైజ్ఞానికంగా ఎంతగా ముందుకు దూసుకుపోతున్నా, శాస్త్రవేత్తల పరిశోధనలు ఆగలేదు. అనేక విషయాలపై నేటికీ విస్తృతంగా పరిశోధనలు, ప్రయోగాలు జరుగుతున్నాయి. భవిష్యత్తులో మనిషి మృత్యువును కూడా జయించగలడేమో అనే నమ్మకం కలుగుతున్నది. ప్రస్తుతం శాస్త్ర



సాంకేతిక రంగాల్లో జరుగుతున్న పరిశోధనలు ఈ నిజానికి బలం చేకూర్చుతున్నాయి. మనిషి ఆయుస్సును పెంచడానికి పరిశోధనలు జరుగుతున్నాయి. 'ఏజ్ రివర్సింగ్ ప్రాసెస్' ఎలాంటి సత్ఫలితాలనిస్తుందో వేచిచూడాలి. మానవ కణాలను, శరీర అవయవాలను మార్చి, ఎలాంటి రోగాలు లేకుండా మనిషి వందలాది సంవత్సరాలు జీవించడం కోసం పరిశోధనలు జరుగుతున్నాయి. మనిషి మెదడులో మైక్రోచిప్ అమర్చడానికి జరుగుతున్న ట్రయల్స్‌గురించి, చిప్ ట్రాన్స్ ఫ్లాంటేషన్ ప్రక్రియ గురించి వింటుంటే మానవ జీవితాలు భవిష్యత్తుల్లో ఎలాంటి మార్పులు సంతరించుకుంటాయో ఊహించుకోవడానికే భయం కలుగుతుంది. మానవ మేథస్సుకు కృత్రిమ మేథస్సుతోడుకావడం భవిష్య పరిణామాలపై ఆసక్తితో పాటు, భయోత్పాతం కలగడం సహజం. శాస్త్ర, సాంకేతిక రంగాల్లో సంభవిస్తున్న పరిణామాలు కొండ నాలుకకు మందు వేస్తే ఉన్న నాలుక ఊడిన చందంగా మారకూడదు. శాస్త్ర పరిశోధనలకు ఉపక్రమించే ముందు వాటి వలన ఏర్పడే విపత్కర పరిణామాల గురించి ముందే ఆలోచించాలి. ఇప్పటికే పెరిగిన శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానం వలన మానవ జీవితం అనేక మలుపులు తిరిగింది. కొన్ని ఊహించని పరిణామాలు కూడా సంభవించాయి. భూగోళంపై కాలుష్యం విపరీతంగా పెరిగిపోయింది. వాతావరణంలో అనేక మార్పులు సంభవిస్తున్నాయి. భూ ఉపరితలం వేడెక్కిపోతున్నది. నదులు, ఇతర జలరాశులు అంతరించే ప్రమాదం పొంచి ఉంది. శీతల దేశాల్లో కూడా అధికఉష్ణోగ్రతల వలన తీవ్రమైన పరిస్థితులు ఏర్పడే ప్రమాదముంది. రసాయనాలతో నిండిన ఆహారాన్ని భుజిస్తూ, కృత్రిమమైన జీవన శైలితో, అనేక అనారోగ్య సమస్యలతో బాధపడుతూ, నిరంతరం ఔషధాలను ఉపయోగిస్తూ, జీవచ్ఛవాల్లా బ్రతుకీడ్చే పరిస్థితులకు కారణం ఏమిటి? విజ్ఞానం పెరిగి, వినాశనానికి దారితీస్తే, మానవ మనుగడ అసాధ్యం. మానవ అవసరాలకు కావలసిన సహజ వనరులు తరిగిపోతున్నాయి. భూగర్భ సంపదను విచక్షణారహితంగా వాడేస్తున్నాం. సముద్రాలను కలుషితం చేస్తున్నాం. ప్రయోగాల పేరుతో అంతరిక్షాన్ని ఒక డంపింగ్ యార్డ్‌లా మార్చేస్తున్నాం. ప్రకృతిని విధ్వంసం చేసి, భూగోళాన్ని మృతగోళంగా మార్చే విధంగా మన ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. రోబోల శకం రాబోతున్నది. మానవ ప్రమేయం లేని 'మర మనుషుల లోకం' ఆవిర్భవించబోతున్నది. ఇవన్నీ ఆందోళన కలిగించే విషయాలే. కాలచక్ర పరిభ్రమణ ప్రక్రియలో భాగంగా ఈ ప్రపంచం అనేక మలుపులు తిరిగింది. అనేక మార్పులకు లోనై, నిరంతరం ఏదో ఒక కొత్తదనాన్ని తనలో ఇముడ్చుకుని, ముందుకు సాగుతున్నది. 'కొత్తొక వింత పాతొక రోత అన్న చందంగా ఈ భూతలంపై నివసిస్తున్న జనబాహుళ్యం కొంగ్రొత్త జీవన విధానాలను తమ నిత్య జీవితాలకు అన్వయించుకుంటున్నది. అయితే మనతో పాటు ఈభూగ్రహంపై నివసిస్తున్న ఇతరజీవరాశులుమాత్రం కేవలం ఆహారంకోసం మాత్రమే అన్వేషిస్తూ, యథావిధిగా జీవిస్తూ, గతిస్తున్నాయి. భూమండలంపై ఏర్పడుతున్న అనేక పరిణామాలను తట్టుకుని, మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణమైన మార్పులుచేసుకుంటూ, అనేక అంటు వ్యాధులను ఎదుర్కొంటూ, ప్రకృతి విపత్తులను సైతం తట్టుకుంటూ జీవిస్తున్న కారణంగానే మానవజాతి ఈ భూగ్రహంపై తన అస్థిత్వాన్ని కొనసాగిస్తున్నది. 'సైన్స్ అండ్ టెక్నాలజీ' ప్రభావంతో నేడు మనమంతా ఎంతో సౌకర్యవంతంగా జీవిస్తున్నాం. ఇలాంటి అనుకూల పరిస్థితులను కాదనుకుని, జంతువుల్లా జీవించాలనుకోవడం జంతు ప్రవృత్తిని అలవరచుకుని, మానవ నాగరికతకు, మానవ జీవన విధానంలోని విశిష్టతకు దూరంగా జరగాలనుకోవడం, కేవలం ఏదోలా జీవించడానికే మార్గాలను అన్వేషించడం దేనికి సంకేతం? కేవలం బ్రతకడానికే ప్రాధాన్యత నిచ్చే విపరీతమైన ధోరణులను అలవరచుకోవడం మానవ అస్థిత్వాన్నిప్రశ్నిస్తున్నాయి. వైజ్ఞానిక, సాంకేతిక ప్రగతిని స్వార్థం కోసం వినియోగించడం, నేరపూరిత ప్రవర్తనతో ఇతరులను వంచించి, హింసించి, చంపడం, కేవలం తినడానికే బ్రతకడం, బ్రతకడానికి మోసాలు చేయడం జంతు ప్రవృత్తికి నిదర్శనం. ఇకనైనా ఈ ధోరణి మారాలి. పెరిగిన విజ్ఞానం మెరుగైన జీవితాలకు సోపానం కావాలి. 'సైన్స్ అండ్ టెక్నాలజీ' వినియోగం మనతోపాటు మనతో మమేకమై జీవిస్తున్న ఇతర జీవరాశుల మనుగడకు ప్రమాదకరంగా పరిణమించకూడదు. ప్రస్తుత వైజ్ఞానిక ఆవిష్కరణలు మనిషిని మృత్యుంజయుడిగా మారుస్తాయో, మృత్యువుకు ఎరగా వేస్తాయో కాలమే సమాధానం చెప్పాలి. ●

Main tab page 111_Main tab page 111.qxd 11/23/2025 12:14 AM Page 1



## సబ్సిడీ పథకాలు రైతులు వినియోగించుకోవాలి
### - మంత్రి స్వామి, మార్టెం బోర్డు చైర్మన్ సత్య



**కొండపి, ప్రభాతవార్త**

ప్రభుత్వం అందించే సబ్సిడీ పథకాలు రైతులు వినియోగించుకోవాలని రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి, రాష్ట్ర మార్టెం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య రైతులకు సూచించారు. పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాష్ట్రీయ గోకుల్ మిషన్ కార్యక్రమంలో భాగంగా పశువైద్య శిబిరాన్ని శనివారం ముప్పవరం గ్రామంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రి స్వామి, మారి టైం బోర్డ్ చైర్మన్ సత్య హాజరై రైతులతో మాట్లాడారు. పశుపోషకుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎన్నో సబ్సిడీ పథకాలను అందిస్తుందని వారు అన్నారు. పశుపోషక రైతులు ఆయా పథకాలను వినియోగించుకొని పశు సంపదను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ముందుగా ఏర్పాటు చేసిన పశువైద్య శిబిరాన్ని వారు ప్రారంభించారు. అనంతరం ప్రభుత్వం నుండి 50 శాతం సబ్సిడీతో మండలానికి మంజూరైన పశుదానాలు పంపిణీని వారు ప్రారంభించారు. పశు సంపద అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాల ప్రోత్సాహం అందిస్తుందని అన్నారు. ప్రతి ఒక్క రైతు ఆ యొక్క పథకాన్ని వినియోగించుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జెడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలు పశువుల అభివృద్ధి గురించి క్షుణ్ణంగా రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ కె సుధీర్, ఉప్పలపాడు డాక్టర్ పేరయ్య, గ్రామ సర్పంచ్ బి సులోచన, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## కరాటే స్టేట్ సెలక్షన్స్‌కు ప్రతిభ కళాశాల విద్యార్థులు ఎంపిక



**సంతనూతలపాడు, నవంబర్ 22, ప్రభాతవార్త**

69వ స్కూల్ గేమ్స్ కరాటే సెలక్షన్స్ కు ఒంగోలు ప్రతిభ కళాశాల విద్యార్థులు ఎంపికయ్యారు. అండర్ 17 అండర్ 19 విభాగాల్లో ఆరుగురు విద్యార్థులు ఈ సందర్భంగా సెలెక్ట్ అయ్యారు. ఈనెల 23వ తేదీ నుంచి 27వ తేదీ వరకు రాజమండ్రిలో జరిగే ఇంటర్ డిస్టిక్ చాంపియన్షిప్ కరాటే పోటీల్లో ఆయా విద్యార్థులు పాల్గొననున్నారు. అండర్ 17 విభాగంలో మైనస్ 58 కేజీ కే కార్తీక్,.పి ఆనంద్ 62 కేజీ విభాగంలో, అండర్ 19 విభాగంలో మైనస్ 55 ఎం. మణికంఠ, మైనస్ 62 ఎస్ కె.కబీర్, మైనస్ 72,ఎస్. సతీష్,మైనస్ 64 కేజీ విభాగంలో ఎం. మణికంఠ తదితరులు జిల్లా తరఫున రాష్ట్రస్థాయిలో కరాటే పోటీల్లో పాల్గొననున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా ప్రతి భ విద్యాసంస్థల చైర్మన్ నల్లూరి వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ నల్లూరి రామాంజనేయులు, సీఈఓ. నల్లూరి జయ ప్రకాష్ నారాయణలు కరాటే పోటీల్లో పాల్గొనే విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కరాటే పోటీల్లో పాల్గొనటానికి ప్రతిభా కళాశాల యాజమాన్యం అవసరమైన ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమం ప్రకాశం జిల్లా కరాటే అసోసియేషన్ సీనియర్ కోచ్ నల్లూరి మోహన్ రావు ఆధ్వర్యంలో జరిగింది.

## మహిళా అభివృద్ధే ప్రభుత్వధ్యేయం - మంత్రి స్వామి





**కొండపి, ప్రభాతవార్త**

కొండపి మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందితే ఆయా కుటుంబం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మాత్యులు డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. శనివారం కొండపిలోని డిఆర్డిఏ వెలుగు ఆధ్వర్యంలో మెగా రుణాలు యూనిట్లు పంపిణీ కార్యక్రమం కొండేపి ఏపిఎం గోపీనాథ్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రివర్యులు బాల వీరాంజనేయ స్వామి, రాష్ట్ర మార్టెం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య హాజరై మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మహిళలకు పలు అభివృద్ధి సంక్షేమ పథకాలు ఏర్పాటుతో మహిళల అభివృద్ధి ధ్యేయంగా కృషి చేస్తున్నారని ఆయన అన్నారు. మహిళలను ఆర్థికంగా అభివృద్ధి పరిచేందుకు, వారిని పారిశ్రామిక పారిశ్రామికవేత్తలుగా తయారు చేసేందుకు వారికి పథకాలు ఏర్పాటు చేసి రుణాలు అందిస్తున్నారని అన్నారు. మహిళలకు ప్రభుత్వం అందించే రుణాల్లో అవకతవకలు దొరికితే క్షమించేది లేదని రాష్ట్ర మార్టమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన హామీలను సీఎం నెరవేరుస్తు నారని అన్నారు. ఉచిత దీపం పథకం శ్రీ శక్తి తల్లికి వందనం లాంటి పథకాలు అందిస్తున్నారని అన్నారు. మహిళలు అభివృద్ధి చెందాలంటే ఒక తెలుగుదేశం ప్రభుత్వంలోని సాధ్యమని ఆయన అన్నారు. సభలో మూడు మండలాలు డ్వాక్రా సంఘాల సభ్యులకు 25 కోట్ల 15 లక్షల రూపాయల విలువైన రుణాలు సంబంధిత యూనిట్లు వారి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి టి నారాయణ మూడు మండలాల డ్వాక్రా సంఘాలు ఏపీఎంలో డ్వాక్రా సంఘాల మహిళలు పాల్గొన్నారు.

## టీడీపీ కూటమి ప్రభుత్వం మరో మోసం.. రైతులకు పెట్టుబడి సాయం
### - అన్నదాత సుఖీభవ కింద ఇస్తామన్నది ఎంత..? వాస్తవంగా ఇస్తోంది ఎంత..?



**ఒంగోలు, ప్రభాతవార్త**

అన్నదాత సుఖీభవ పథకం కింద ప్రతి రైతుకు పెట్టుబడి సాయంగా ఏటా రూ.20వేలు ఇస్తామని ఎన్నికల ముందు ప్రస్తుత సీఎం చంద్రబాబు ప్రకటించారు,కానీ తొలి ఏడాది అన్ని పథకాల మాదిరిగా ఈ పథకాన్ని కూడా పూర్తిగా ఎగ్గొట్టారు. రెండో ఏడాది అమలు చేసినా లబ్దిదారుల్లో కోత పెట్టారని వైసీపీ నాయకులు, మాజీ పీడీసీసీ బ్యాంకు చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి(బన్ని), వైసీపీ నాయకులు ధ్వజమెత్తారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో వారు విలేకర్ల సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఏకంగా 7 లక్షల మంది రైతులకు పెట్టుబడి సాయం ఎగ్గొట్టారని అన్నారు. కాగా ఇప్పుడు రెండో విడత కింద ఈ రోజు రైతులకు పెట్టుబడి సాయం చేస్తున్నట్లు ఆర్భాటంగా ప్రచారం చేసుకుంటున్నారని అన్నారు. ఇదే రైతులకు పెట్టుబడి సాయంకు సంబంధించి, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో అమలు చేసిన వైఎస్సార్ రైతు భరోసా చూస్తే 53,58,366 మందికి ఏటా రూ.13,500 చొప్పున 5 ఏళ్లలో అర్హులైన ప్రతి రైతుకు చేసిన పెట్టుబడి సాయం రూ.67,500 అని అన్నారు. అందుకోసం చేసిన వ్యయం అక్షరాల రూ.34,378.16 కోట్లు అన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం కౌలు రైతులకు కూడా పెట్టుబడి సాయం చేసిందన్నారు. ఇప్పుడు టీడీపీ కూటమి ప్రభుత్వంలో రైతులకు పెట్టుబడి సాయంలో కౌలు రైతులకు మొండిచేయ్యి చూపించారన్నారు. వారికి అన్నదాత సుఖీభవ పథకాన్ని వర్తింపచేయడం లేదన్నారు. ఇప్పటికే ఉచిత పంటల భీమా, సున్నా వడ్డీ పంట రుణాలు, కనీస మద్దతు ధర కల్పన కోసం ధరల స్థిరీకరణ నిధి, ఈ క్రాప్ విధానం, ఇన్‌పుట్ సబ్సిడీ వంటి అన్ని సంక్షేమ పథకాలు, కార్యక్రమాలకు మంగళం పాడిన టీడీపీ కూటమి ప్రభుత్వం, రైతుల పాలిట శాపంలా మారిందని అన్నారు. చివరకు అన్ని వర్గాల వారిని మోసం చేసినట్లుగానే, రైతులకు కూడా కూటమి ప్రభుత్వం దారుణంగా దగా చేసింది.

## దివ్యాంగులకు ఎల్ఎల్ఆర్ మేళా



**ఒంగోలు, ప్రభాతవార్త**

జాయింట్ కలెక్టర్ ఆదేశంలో మేరకు ఈరోజు జిల్లాలోని డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ ఆర్ సుశీల ఆధ్వర్యంలో దివ్యాంగులకు ఎల్ఎల్ఆర్ మేళ నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా 57 మంది అప్లై చేయగా 57 మంది ఉత్తీర్ణులై ఎల్ ఎల్ ఆర్‌లు పొందారు. ఈ కార్యక్రమంలో రవాణాశాఖ అధికారులు ఏడి డిజైనర్ సువార్త, సూపర్డెంట్, అధికారులు హాజరైయ్యారు.

# ప్రకాశం



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

## సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ చేసిన ఎమ్మెల్యే మద్దులూరి




**వేటపాలెం నవంబర్ 22, ప్రభాతవార్త**

ఇటీవల ప్రమాదవశాత్తు సర్వీస్ వైర్ తగిలి విద్యుత్ శాఖకు గురై మరణించిన మోహనరవు బొడ్డు కుటుంబాన్ని ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య పరామర్శించారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం తరుపు నుంఇ రూ.5లక్షల చెక్కును, తెలుగుదేశం పార్టీ సంక్షేమ నిధి నుంచి రూ.5లక్షల చెక్కును అందించారు. ముమ్మందు ఏ కష్టం వచ్చినా పార్టీ అండగా ఉంటుందని వారికి చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య భోరోసా ఇచ్చారు.

# అన్నింటికి రేటు.. అదే మెప్మా రూటు..

**ఒంగోలు, ప్రభాతవార్త**

అవినీతి కూపంలో అధికార యంత్రాంగం జిల్లా పేదరిక నిర్మూలన సంస్థ( మెప్మా) అవినీతి కూపంలో కూరుకుపోయిందన్న ఆరోపణలు సర్వత్ర వినిపిస్తున్నాయి. పొదుపు సంఘాల్లోని ఖాళీల ను భర్తీ చేయాలన్న ఆయా సంఘాలకు రుణాలు మంజూరు చేయాలన్నా అధికారుల చేయి తడపాల్సిందే. బోగస్ సంఘాలను అరికట్టడానికి ఇటీవల ప్రభుత్వం కొత్త విధానం ప్రవేశపెట్టింది. సెల్ఫ్ హెల్ఫ్ గ్రూప్ ప్రొఫైలింగ్ యాప్ ద్వారా అసలైన సభ్యులను నిర్ధారించుకుని బ్యాంకుల ద్వారా రుణాలు ఇవ్వడానికి సిఫార్సు చేసే విధానం అనుసరిస్తుంది. దీంతో బోగస్ సంఘాల ఏర్పాటుకు ఆస్కారం లేకుండా పోయింది. అవినీతికి అలవాటు పడిన కొంత మంది అధికారులు వివిధ మార్గాల్లో సొమ్ము చేసుకుంటున్నారు. రుణాల మంజూరులోనూ చేతివాటం ప్రదర్శిస్తున్నారు. సంఘాల సభ్యులు రూ.20లక్షలు రుణం కావాలంటే రూ.5వేలు నుంచి రూ.10వేల వరకు ముట్టచెప్పాల్సి వస్తుందని సమాచారం. లేని పక్షంలో 289 రుణాల ప్రతిపాదనలు రాగా 76 తిరస్కరణ జాబితాలోకి చేరాయి. కార్యాలయంలో జరుగుతున్న అవినీతిపై విసిగిపోయిన కొంత మంది ఆర్పీలు గత నెలలో జరిగిన విజయవాడలో జరిగిన ఎండీ గ్రీవెన్స్ సెల్‌లో ఫిర్యాదు చేసినట్లు సమాచారం. ఒంగోలు, మార్కాపురం, గిద్దలూరు, కనిగిరి, దర్శి, చీమకుర్తి, పట్టణాల్లో 9545 పొదుపు సంఘాల ఉండగా 45వేల మంది సభ్యులు ఉన్నారు. ప్రతి సంఘానికి కనీసం పది మంది సభ్యులు ఉంటారు. ఎవరైనా సభ్యులు సంఘం నుంచి వైదొలిగిన, చనిపోయిన ఇతర రాష్ట్రాలు, దేశాలకు వలస వెళ్లిన తామంతటా తాము తప్పుకున్నా ఆ స్థానంలో ఇతరులను నియమించుకునే అవకాశాన్ని ఇటీవల ప్రభుత్వం కల్పించింది. కొత్త సభ్యులు రిసోర్సు పర్సన్స్‌కు దరఖాస్తు చేసుకుంటే సీవో లాగిన్‌కు, అనంతరం సిటీ మిషన్ మేనేజర్, టెక్నికల్ ఎక్స్‌ఫర్ట్‌లకు, చివరిగా ప్రాజెక్టు డైరక్టర్ లాగిన్‌కు చేరుతుంది. అక్కడ ఆమోదం లభిస్తేనే సభ్యులుగా చేరడానికి అవకాశం ఉంటుంది. వీటి ఆమోదానికి సైతం వసూళ్లకు పాల్పడుతున్నారు. వెయ్యి రూపాయలు చెల్లిస్తేనే ఆమోదముద్ర పడుతుందనే ఆరోపణలు ఉన్నాయి. నిబంధనల ప్రకారం మూడు రోజుల లోపు ఆటోమేటిక్‌గా ఆమోదం పొందే అవకాశం ఉంది. ఈలోపలే ఏదొక కొర్రీ వేసి వెనక్కి పంపుతున్నారు. ఈ విధంగా నెల వ్యవధిలోనే 978 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. మహిళలు ఆర్థిక పురోభివృద్ధి సాధించేందుకు ప్రభుత్వం వివిధ రుణాలు మంజూరు చేసి తోడ్పాటుఅందిస్తుండగా అవి మాత్రం వారికి చేరడం లేదు. నగరంలోని మున్సిపాలిటీలలో పలు పొదుపు సంఘాల వారు తమకు రుణాలు మంజూరు చేయాలని దరఖాస్తు చేసుకోగా వారి దరఖాస్తులను కొందరు ఆర్పీలను కోరగా.. రుణాలు మంజూరు కోసం ఆన్‌లైన్ రిక్వెస్ట్ పెట్టుకున్నారు. అయితే రుణాల మంజూరుకు అనుమతి ఇవ్వాలంటే తన వాట ఎంతో చెప్పాలని పీడీ నెల రోజులుగా జాప్యం చేస్తున్నారు. కొందరు ఆర్పీలు చెప్పున్నట్లు సమాచారం. ఒంగోలులోనే 40కి పైగా ఒరిజనల్ గ్రూపులకు రుణాలకు అనుమతులు ఇవ్వకుండా కొర్రీలు వేస్తున్న అధికారి బోగస్ రుణాల వ్యవహారంలో ఆగమేఘాలపై దృష్టి సారించడం అవినీతి ఆర్పీలకు అండదండలు అందిస్తున్నట్లు బహిరంగంగానే ఆరోపిస్తున్నారు. నెల రోజులుగా పీడీ లాగిన్‌లో రుణాల మంజూరుకు అనుమతులు ఇవ్వకుండా నిలిపివేయడంతో అర్హులైన పొదుపు సభ్యులు రుణాల కోసం ఎదురు చూస్తున్నారు. మార్కాపురం మెప్మా కార్యాలయంలో గత వైసీపీ హయాంలో ఆర్పీలుగా ఉన్న కొందరు బోగస్ గ్రూపు సృష్టించి భారీగా దండుకున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. గత ఎన్నికల సమయంలో 12మందిని తొలగించారు. అయితే వారికి తిరిగి లాగిన్‌లు ఇస్తామని, వారి నుంచి పీడీ భారీగా డబ్బులు వసూళ్లు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఏడాది కాలంగా వారికి లాగిన్ ఇవ్వకుండా అనధికారికంగా ఆర్పీలుగా కొనసాగేందుకు పీడీ ఆశీస్సులు ఉన్నట్లు సమాచారం. చీమకుర్తిలో మెప్మాలోనూ అవినీతి ఆరోపణలు ఉన్నట్లు సమాచారం. వీధి వ్యాపారులు, హోటల్స్‌లో పని చేసే రోజు వారి కూలీలను ఆసరాగా చేసుకుని జనధన్ అకౌంట్‌లు ఓపెన్ చేయడం ద్వారా రుణాలు ఇప్పిస్తామని చెప్పి వారి ఆధార్ కార్డుల ఆధారంగా బ్యాంకులను బురిడి కొట్టించి సుమారు 60లక్షల రూపాయలు స్వాహా చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. అక్కడి చేసే ఓ మహిళ కమ్యూనిటీ ఆర్గనైజర్(సీఓ)కి పీడీ అండదండలు పుష్కలంగా ఉండటంతో ఆమెను ఎవరు ఏమి చేయలేకపోతున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఒంగోలులోనూ పలువురు ఆర్పీల నుంచి భారీగా వసూళ్లు చేసిన పీడీ వారిని తొలగించకుండా కాలయాపన చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. వసూళ్ల పర్వం ఒక్కొక్కటిగా వెలుగులోకి రావడంతో ఉలిక్కి పాటుకు గురైన పీడీ దానిని కప్పిపుచ్చుకునేందుకు కార్యాలయంలో కొందరు సిబ్బందిని భయపెట్టి కక్షసాధింపు చర్యలు చేపడుతున్నారని పలువురు సిబ్బంది బాహాటంగానే ఆరోపిస్తున్నారు. ఏదీ ఏమైనా మెప్మాలో అవినీతికి అడ్డుకట్టవేయాల్సిన అధికారే అన్ని తానై చూసుకోవడం ఉన్నతాధికారుల ఆదేశాలు లెక్కచేయకుండా చేయడం వల్ల ప్రస్తుతం విచారణకు ఆదేశించినట్లు సమాచారం.




# భూసమస్యలకు స్వామిత్వ సర్వేతో శాశ్వత పరిష్కారం

### - రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి

**సింగరాయకొండ, నవంబర్ 22,ప్రభాతవార్త**

గ్రామాల్లో ఎన్నో వేళ్ళ భూ సమస్యలకు స్వామిత్వ సర్వేతో శాశ్వత పరిష్కారం లభిస్తుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి పేర్కొన్నారు. శనివారం మండలంలోని మూలగుంటపాడు గ్రామంలో ఏర్పాటు చేసిన స్వమిత్వ ప్రత్యేక గ్రామ సభలో మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ, మాల కార్పోరేషన్ చైర్మన్ డా. విజయకుమార్‌లతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.రీ సర్వే చేసి గ్రామాల్లో నెలకొని ఉన్న సమస్యలను తగ్గించాలన్న ఉద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వం స్వమిత్వ పథకాన్ని తీసుకురావడం జరిగిందన్నారు. మన రాష్ట్రంలో 5846 గ్రామాల్లో స్వమిత్వ కార్యక్రమం చేపట్టగా, ఇప్పటికి 4440 గ్రామాల్లో పూర్తి చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం అమలులో ప్రకాశం జిల్లా రాష్ట్రంలో 4వ స్థానంలో ఉండటం జిల్లా యంత్రాంగాన్ని ఈ సందర్భంగా అభినందిస్తున్నట్లు మంత్రి తెలిపారు.సింగరాయకొండ మండలంలో 5 గ్రామాల్లో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేశారన్నారు. ఈ రీ సర్వే వలన గ్రామాలలోని భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు. స్వమిత్వ సర్వే ద్వారా రెవిన్యూ సిబ్బంది తయారు చేసే రికార్డు శాశ్వతమైనదని, భవిష్యత్తు కాలంలో ఎలాంటి భూవివాదాలకు తావుండదని అన్నారు. ఈ సర్వే కార్యక్రమంలో భాగస్వాములు అయి సహకరించినందుకు గ్రామ ప్రజలకు మంత్రి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన 18 నెలల కాలంలో ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ ప్రజల సంక్షేమమే లక్ష్యంతో పనిచేస్తున్నదన్నారు. గత ప్రభుత్వ కాలంలో అన్నా క్యాంటిన్ లను మూసి వేయడం జరిగిందని, ప్రభుత్వం ఏర్పడిన తరువాత తిరిగి అన్నా క్యాంటిన్లను తెరిపించడం జరిగిందన్నారు. తల్లికి వందనం కార్యక్రమం క్రింద ఎంత మంది పిల్లలు చదువుకుంటుంటే అంత మందికి ఆర్థిక సహాయం అందించడం జరుగుచున్నదన్నారు. మహిళలకు ఉచిత బసు సౌకర్యం, రైతులకు అన్నదాత సుఖీభవ కింద ఇప్పటికే 14 వేల రూపాయలు ఇవ్వడం జరిగిందని, మిగిలిన 6 వేల రూపాయలు కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు.ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ,పేదల సంక్షేమానికి, అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి వుందని మంత్రి తెలిపారు. రాష్ట్ర మ్యారీటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య మాట్లాడుతు ఇచ్చిన హామీ మేరకు మూలగుంటపాడు గ్రామంలో 108 సర్వే నెంబర్ విషయంలో నెలకొన్న సమస్యకు ఈ పథకంలో భాగంగా ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపుతున్నట్లు తెలిపారు. యజమానులకు భూములపై స్పష్టమైన హక్కులను కల్పించామన్నారు. బ్యాంకుల ద్వారా రుణాలు పొందాలంటే స్థిరాస్తికి సంబంధించిన వివరాలు సమగ్రంగా ఉండాలని, ఈ దిశగానే ప్రజలకు ఉపయోగపడేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని వివరించారు. భూ ఆక్రమణలు తొలగించి యజమానులకు పూర్తిస్థాయి హక్కులు కల్పించడానికి ప్రభుత్వం దృష్టి సారించింది అన్నారు.మాల కార్పొరేషన్ చైర్మన్ పి.విజయకుమార్ మాట్లాడుతూ భూ వివాదాలు పరిష్కరించాలని ప్రజల నుంచి ఎక్కువగా విజ్ఞప్తులు వస్తున్న నేపథ్యంలో ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా స్వామిత్వ కార్యక్రమాన్ని ప్రభుత్వము చిత్తశుద్ధితో అమలు చేస్తున్నట్లు చెప్పారు. అధునాతన టెక్నాలజీ ఆధారంగా స్థిరాస్తులను వాటి హక్కుదారులతో ప్రభుత్వం మ్యాపింగ్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ వినియోగించుకోవాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో డీపీఓ ఎం.వెంకటేశ్వరరావు,సర్పంచ్ శివ రామిరెడ్డి, తహసీల్దార్ ఎన్విబి రాజేష్, అధికారులు,ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.





# మార్కాపురంలో అదనపు కోర్టు భవనాల ప్రారంభం

- ప్రజలకు మరింత చేరువవుతున్న న్యాయ సేవలు
- న్యాయ సేవలను ప్రజలకు మరింత సులభతరం చేసే దిశగా అవసరమైన వసతులను బలోపేతం చేస్తాం
- ఆంధ్రప్రదేశ్ హైకోర్టు పరిపాలన న్యాయమూర్తి నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు



**మార్కాపురం, 22 నవంబర్, ప్రభాతవార్త**

న్యాయ సేవలను ప్రజలకు మరింత సులభతరం చేసే దిశగా అవసరమైన వసతులను బలోపేతం చేస్తామని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు పరిపాలన న్యాయమూర్తి నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు అన్నారు. మార్కాపురం కోర్టు భవనాల సముదాయంలో నిర్మించిన 6వ అదనపు జిల్లా సెషన్స్ జడ్జి కోర్టు భవనాలను రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ధీరజ్ సింగ్ ఠాకూర్ శనివారం వర్చువల్ విధానంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా మాట్లాడిన నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు, న్యాయవ్యవస్థను బలోపేతం చేసేందుకు కోర్టు భవనాలు, న్యాయమూర్తుల నివాస గృహాల నిర్మాణానికి చర్యలు వేగవంతం చేస్తున్నట్లు తెలిపారు. మార్కాపురాన్ని జిల్లా కేంద్రంగా మార్చాలన్న డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో, భవిష్యత్తులో మరిన్ని కోర్టు భవనాల నిర్మాణానికి కృషి చేస్తామని అన్నారు. హైకోర్టు న్యాయమూర్తి జి. రామకృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ మార్కాపురంలో కోర్టు భవనాలు తక్కువ కాలంలో పూర్తి కావడం అభినందనీయమని పేర్కొన్నారు. ప్రజలకు సులభంగా న్యాయం అందించేందుకు మౌళిక వసతుల అభివృద్ధి కీలకమని అన్నారు. హైకోర్టు న్యాయమూర్తి డా వై లక్ష్మణరావు కొత్తగా నిర్మించిన రెండు కోర్టు భవనాలతో ప్రజలకు న్యాయం మరింత చేరువైనట్లు ఉందని వ్యాఖ్యానించారు. పెండింగ్ కేసుల పరిష్కారం వేగవంతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ వి రాజాబాబు మాట్లాడుతూ పునర్వ్యవస్థీకరణ తరువాత ప్రకాశం జిల్లా అతిపెద్ద జిల్లాగా మారిందని, భూమి సంబంధిత కేసులు కోర్టుల్లో అధికంగా పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. కొత్త కోర్టు భవనాలు కేసుల పరిష్కారాన్ని వేగవంతం చేస్తాయని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఏ. భారతీ, అదనపు జిల్లా ప్రధాన న్యాయమూర్తి రాజా వెంకటాద్రి, న్యాయవాదులు,న్యాయాధికారులు, రెవిన్యూ అధికారులు, తహశిల్దార్లు, పోలీస్ అధికారులు, మున్సిపల్ కమిషనర్, అధికారులు పాల్గొన్నారు.





6_6.qxd 11/23/2025 12:31 AM Page 1



## ఆగి, సాగిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

- కోరం లేక 1.0 గంటల వరకు వేచి చూసిన అధికారులు
- ఆ తరువాత ఒక్కొక్కరు ఎంపీటీసీలు వచ్చి మమ అనిపించిన సమావేశం
- గౌరవ వేతనాలు ఇవ్వలేదని సమావేశానికి హాజరు కాలేదని చర్చ

**సంతమాగులూరు నవంబర్ 22, ప్రభాతవార్త**



మండలంలోని పలు సమస్యలపై అజెండాతో శనివారం ఉదయం 11 గంటలకి ప్రారంభం కావలసిన సంతమాగులూరు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఆగి ఆ తర్వాత సాగింది. ఎంపీటీసీ సభ్యులకు గౌరవవేతనం గత రెండేళ్లుగా అందలేదని ఆవేదనతో ఎంపీటీసీలు సమావేశానికి హాజరయ్యేందుకు విముఖత చూపారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి జ్యోతిర్మయి తహశీల్దార్ కే.రవిబాబు ఇతర అన్ని శాఖల అధికారులు సమావేశ మందిరానికి చేరుకున్నప్పటికీ ఎంపీపీతో సహా ఎంపిటిసి సభ్యులు ఎవరు సమావేశానికి రాలేదు. మధ్యాహ్నం ఒంటిగంట దాటడంతో కోరం సభ్యులు రాలేదని సభను వాయిదా వేసేందుకు కూడా అధికారులు సిద్ధమయ్యారు. ఈ నేపథ్యంలో మండల పరిషత్ సమావేశం ఎట్టి పరిస్థితుల్లో పూర్తి చేయాలనే లక్ష్యంతో సంతమాగులూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తేలప్రోలు రమేష్ రంగంలో దిగి ఎంపీటీసీ సభ్యులకు నచ్చజెప్పి ఎట్టకేలకు ఒంటిగంటకు కోరంకు సరిపడా సభ్యులు హాజరయ్యేలా చేయగలిగారు. మండల పరిషత్ అధ్యక్షులు ఎనువర్ల ఎల్లమంద అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పలు అంశాలపై స్వల్పకాలకు చర్చ అనంతరం సభను ముగించారు. ఈ సమావేశానికి ఎంపీపీ ఇనుబర్ల ఎల్లమంద అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తేలప్రోలు రమేష్ పాల్గొన్నారు.ఎంపీడీవో జ్యోతిర్మయి తహశీల్దార్ కే రవిబాబు, ఐసిడిఎస్ సిడిపిఓ సుధ, విద్యుత్‌శాఖ ఏఈ దీపక్‌రెడ్డి, వెలుగు ఏపిఎం హనుమంతరావు,ఉపాధి హామీ ఏపీవో నాయక్, గ్రామీణ నీటిసరఫరా విభాగం ఏఈ కాసిం,అన్ని శాఖల అధికారులు,అన్ని గ్రామపంచాయతీల కార్యదర్శులు సిబ్బంది పాల్గొనగా సర్పంచులు మొక్కుబడిగా ఒకరిద్దరు మినహా ఎవ్వరు ఈ సమావేశంలో పాల్గొన్న దాఖలాలు కనిపించలేదు.

## చివరి దశకు చేరిన లంబాడి డొంక నిర్మణ పనులు

- హర్షం వ్యక్తం చేస్తున్న మక్కెనవారిపాలెం గ్రామ ప్రజలు

**సంతమాగులూరు ,నవంబర్ 22 ,ప్రభాతవార్త**





మండలం మక్కెనవారిపాలెం ప్రజలకు దశాబ్దాల కాలంగా సమస్యగా ఉన్న లంబాడి డొంక ఎట్టకేలకు నిర్మాణ పనులు చివరి దశకు చేరాయి.రెండు నెలల క్రితం గ్రామస్థులు ఐఖ్యంగా తీసుకన్న నిర్ణయం మేరకు గ్రామ పెద్దలు లంబాడి డొంక నిర్మాణం చేపట్టారు. రెండు కిలో మీటర్ల మేర నిడివిగలిగిన రోడ్డు న గ్రామ ప్రజలందరూ పొలాలకు వెళ్ళే మార్గాన్ని ఐఖ్యతగా నిర్మాణం చేపట్టారు. ఇటీవల ప్రకృతి వైపరిత్యాల నేపద్యంలో రోడ్డు నిర్మాణం కొంత జాప్యం జరిగినప్పటికి ఎట్టకేలకు నిర్మాణం తుదిదశకు చేరింది.ఈ పనులు చేపట్టేందుకు కృషిచేసిన మక్కెనశ్రీనివాసరావు (మెడికల్)గరిమిడి మల్లిఖార్జునరావు, మక్కెన అంజయ్య (స్రామాట్)పున్నయ్యలను ప్రజలు అభినందిస్తున్నారు.

## రోడ్డు నిభందనలు పాటించండి ప్రమాదాలను నివారించండి

- సంతమాగులూరు సీఐ వెంకట్రావు
- ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలి
- కారు చోదకులు సీట్ బెల్ట్ తప్పని సరి


**సంతమాగులూరు ,నవంబర్ 22, ప్రభాతవార్త**

రోడ్లపై వాహనాలను నడిపే ప్రతి ఒక్కరూ రోడ్డునిభందనలు పాటించి ప్రమాదాలను నివారించాలని సంతమాగులూరు సీఐ వెంకట్రావు అన్నారు. రెండు జాతీయ రహదారులు విస్తరించి ఉన్న సంతమాగులూరు మండలంలో ప్రమాదాల నివారణకు సంతమాగులూరు సీఐ ఆధ్వర్యంలో వాహన చోదకులకు అవగాహన కల్పించే కార్యక్రమం చేపట్టారు. గత రెండురోజులుగా సీఐ వెంకట్రావు, ఎస్సై పట్టాభిరామయ్య లు తమ సిబ్బందితో కలసి వాహన చోదకులకు అవగాహన కల్పించడంతో పాటు ద్విచక్ర వాహన చోదకులకు హెల్మెట్ ఆవశ్యకతను తెలియ జేస్తూ హెల్మెట్ లను స్థానిక దుకాణదారుల ద్వారా సముచిత ధరలకు అందిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారు. పుట్టవారిపాలెం కూడలిలో శనివారం నిర్వహించిన అవగాహనా కార్యక్రమంలో వాహనాలు నడిపే యువకులకు తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి వివరించారు. వాహనాలపై రోడ్లమీద తిరిగేవారు క్షేమంగా గమ్యంచేరాలని తద్వారా వారి కుటుంభాలు ఆనందంగా ఉంటాయన్నారు. చిన్న పొరపాట్ల వల్ల ప్రమాదాలకుగురై ప్రాణాలు పోగొట్టుకుని కుటుంభాలను వీధిన పడవేయడం మంచిది కాదని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలిన కారు చోదకులు సీట్ బెల్ట్ తప్పని సరిగా ధరించాలని మద్యం మత్తులో ఏ ఒక్కరూ వాహనాలు నడప వద్దని వాహన చోదకులను హెచ్చరించారు.

## అత్యవసర వైద్యం.. నాడిపట్టే నాధుడేడి

- పేరుకే వైద్యశాల.. వైద్యం అందని దైన్యం

**బల్లికురవ, నవంబర్ 22, ప్రభాతవార్త**





రెండు వైద్యశాలలకు చెందిన నలుగురు డాక్టర్లతో సహా 15 మంది సిబ్బంది ఆ హాస్పిటల్లో ఉంటారు. అత్యవసర పరిస్థితుల్లో మాత్రం వైద్యం అందని దయనీయ పరిస్థితి మండలంలోని గుంటుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నెలకొంది. శనివారం ఉదయం వైద్యశాలకు 20 మీటర్ల దూరంలో 70 ఏళ్ల వృద్ధుడు పురుగుమందు సేవించారు. [illegible]

## స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలను పరిశీలించిన మండల విద్యాశాఖాధికారులు

**మార్టూరు, నవంబర్ 22, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు ప్రతి నెలలో మూడో శనివారం నిర్వహించాల్సిన స్కూల్ కాంప్లెక్స్ సమావేశాల నిర్వహణలో భాగంగా శనివారం మార్టూరు మండలంలోని [illegible]

## బ్రహ్మగుండంలో ప్రత్యేక పూజలు

**బల్లికురవ, నవంబర్ 22, ప్రభాతవార్త**



బ్రహ్మగుండ మహాపుణ్యక్షేత్రంలో శనివారం మార్గశిర మాస పూజలు ఆరంభమయ్యాయి. శ్రీ గంగా పార్వతి సహిత నాగలింగేశ్వర స్వామి వారికి మహన్యాస పూర్వక మహా రుద్రాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగాస్వామివారికిప్రత్యేక అభిషేకాలు అలంకరణలు కొనసాగాయి. అనంతరం స్వామివారికి అష్టోత్తర పూర్వక మహా బిల్వ దళార్చన నివేదన నీరాజన, మహా మంత్రపుష్ప కార్యక్రమం కొనసాగింది. ఈ సందర్భంగా అయ్యప్ప భక్తులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బోధనా అంశాలపై కాంప్లెక్స్ సమావేశాలు

**బల్లికురవ, నవంబర్ 22, ప్రభాతవార్త**



చేపట్టబోయే విధివిధానాలను వివరించేందుకు శనివారంమండలంలోని నాలుగుకాంప్లెక్స్ సమావేశాలు నిర్వహించారు. బల్లికురవ,వైదన, కొప్పెరపాడు, కొనిదెన, కాంప్లెక్స్ ల పరిధిలో ఉపాధ్యాయులందరూఈ సమావేశాలకు హాజరయ్యారు. పదవ తరగతి విద్యార్థుల కోసం వంద రోజుల శిక్షణ కార్యక్రమాలు, డిసెంబర్ నెలలో జరిగే మెగా పేరెంట్స్ మీట్ వీధి విధానాలు, పదవ తరగతి పరీక్షల షెడ్యూల్ విడుదల చేసిన నేపథ్యంలో ఆయా పాఠశాలల పరిధిలో భోజన అంశాల మెరుగుపరిచే విధంగా తీసుకుపోయే అంశాలను ఈ కాంప్లెక్స్ సమావేశాల్లో వివరించారు. విద్యాశాఖ అధికారులు శ్రీనివాసరావు,కాకాని రమేష్‌బాబులు ఈ సమావేశాలలో పాల్గొని బోధన అంశాలను వివరించారు.

## అద్భుత భవిష్యత్తుకు బంగారు బాటలు

- మార్టూరులో మెగా జాబ్ మేళాలకు విశేష స్పందన
- జాబ్ మేళాలో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

**మార్టూరు, నవంబర్ 22, ప్రభాతవార్త**




నవ్యాంధ్రలో యువతకు అద్భుత భవిష్యత్తుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సారథ్యంలో కూటమి ప్రభుత్వం బంగారు బాటలు వేస్తుందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. శనివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో మార్టూరు పట్టణంలోని శ్రీహర్షిణి డిగ్రీ కళాశాలలో నిర్వహించిన మెగా జాబ్ మేళా ఉత్సాహభరితంగా సాగింది, ఎన్నో జిల్లాల నుంచి వేలాదిగా వచ్చిన విద్యార్థులు, అభ్యర్థులు కార్పొరేట్ కంపెనీల నియామక ప్రక్రియల్లో పాల్గొంటూ కళాశాల ప్రాంగణం సందడిగా మారింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఆంజనేయులు అధ్యక్షతన జరిగిన సభలో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు మాట్లాడుతూ గత ఐదేళ్ల రాష్ట్రంలో యువత పూర్తిగా నిర్లక్ష్యానికి గురయ్యారన్నారు. ప్రభుత్వ అవకాశాలు నిలిచిపోయాయి. ప్రైవేటు ఉద్యోగాలు రాక ప్రభుత్వం పట్టించుకోకపోవడం వల్ల నిరుద్యోగ యువత తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వంలో సీఎం చంద్రబాబునాయకత్వంలో యువతకు స్వర్ణయుగం ప్రారంభమైందన్నారు. రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాల కల్పన ప్రభుత్వ లక్ష్యం అన్నారు. అలాగే యువతను ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఉద్యోగం రాకపోతే నిరాశపడకండి. మీ వద్ద ఉన్న నైపుణ్యాలను పెంచుకొని అవకాశాలను వినియోగించుకోవాలని ఎమ్మెల్యే ఏలూరి పిలుపునిచ్చారు. స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ప్రతి యువత భవిష్యత్తును తీర్చిదిద్దుతుందని తెలిపారు. పర్చూరు నియోజకవర్గం రాజధానికి సమీపంలో ఉండటం వల్ల భవిష్యత్తులో పరిశ్రమలు, ఐటీ విభాగాలు పెద్ద ఎత్తున అభివృద్ధి చెందనున్నాయని అన్నారు. యువత నైపుణ్యాలను పెంచుకుని ఉద్యోగ అవకాశాల కోసం సిద్ధంగా ఉండాలని అన్నారు. దేశవ్యాప్తంగా 16 జాతీయ కంపెనీలు ఈ జాబ్ మేళాలో పాల్గొని నియామక ప్రక్రియను నిర్వహించాయన్నారు. ఎంపికైన అభ్యర్థులకు ఆఫర్ లెటర్లు అందజేయడం జరిగింది. జాబ్ మేళాలో పాల్గొన్న విద్యార్థులు, అభ్యర్థులు తమ నైపుణ్యాలను ప్రదర్శించుకోవడానికి లభించిన అవకాశంపై ఆనందం వ్యక్తం చేశారు. ఈ మేళా ద్వారా పర్చూరు నియోజకవర్గంతో పాటు సమీప మండలాల యువతకు మంచి ఉపాధి అవకాశాలు లభించాయని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో హర్షిణి కళాశాల కరస్పాండెంట్ గోరంట్ల రవికుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ గుంజి వెంకటరావు, నియోజకవర్గ ప్రత్యేక అధికారి లవన్న, రాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంట్ మేనేజర్ మాధవి, ఉన్నతాధికారులు, కళాశాల నిర్వాహకులు, అధ్యాపకులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## లేబర్ కోడ్‌ల అమలు శ్రామిక వర్గాలకు శాపం

**సీఎస్‌పురం, నవంబర్ 22, ప్రభాతవార్త**



కేంద్ర ప్రభుత్వం అమలు చేయనున్న నాలుగు లేబర్ కోడ్‌లు శ్రామిక వర్గాలకు శాపంగా మారనుందని సీఐటీయు సీనియర్ నాయకులు సన్నపురెడ్డి తిరుపతిరెడ్డి అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్‌ల అమలు కోసం మోడీ ప్రభుత్వం శుక్రవారం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంపై సీఐటీయు ఆధ్వర్యంలో శనివారం స్థానిక బస్టాండ్ సెంటర్‌లో నిరసన కార్యక్రమం చేపట్టారు. ముందుగా నాలుగు లేబర్ కోడ్‌లు అమలు జీవో కాపీలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ సర్కార్ అమలు చేయనున్న నాలుగు లేబర్ కోడ్‌లు కోట్లాది మంది కార్మికుల కుటుంబాలను చీకటి పాలు చేయనుందన్నారు. ఈ చీకటి చట్టాల అమలు బడా పెట్టుబడిదారి వర్గాలకు వరం లాంటిదని, కార్మిక వర్గానికి శాపం వంటిదని అన్నారు. కార్మికుల సంక్షేమం కోసం ఇప్పటి వరకు ఉన్న 29 లేబర్ చట్టాలు కల్పిస్తున్న సౌకర్యాలు, హక్కులను చట్ట విరుద్ధంగా కాలరాసే దశ నుంచి చట్టబద్ధంగా కాలరాసే దశకు మలుపు తిరిగి చీకటి పరిణామమిదని ఆయన అన్నారు. లేబర్ కోడ్‌ల అమలుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన శుక్రవారం దేశ, విదేశీ కార్పొరేట్ వర్గాలకు శుభ శుక్రవారం కాగా కార్మిక శ్రామిక వర్గాలకు చీకటి శ్రుకవారంగా ఆయన అభివర్ణించారు. ఈ కార్మిక వ్యతిరేక చర్యను ప్రతి ఒక్కరూ ఖండించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో సీఐటీయు మండల కన్వీనర్ ఉసా రాజ్యలక్ష్మి, నాయకులు బక్క ఏసురత్నం, బి.జాకబ్, పి.కొండలరావు, పి.నరసింహులు, ఎం.రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## కదిరి బాబురావు వ్యవసాయ కళాశాల విద్యార్థుల క్షేత్ర సందర్శన



**సీఎస్‌పురం, నవంబర్ 22, ప్రభాతవార్త**

కదిరి బాబురావు వ్యవసాయ కళాశాలలో మూడవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు తమ విద్యలో భాగంగా కీటక శాస్త్ర విభాగ అధ్యాపకులు డాక్టర్ పి.చైతన్యతో కలిసి శనివారం క్షేత్ర స్థాయి సందర్శన చేశారు. ఈ సందర్భంగా వారు వరి, మినుము, కంది, ఆముదం మొదలగు పంటలను సందర్శించి వాటిలో చీడపీడలు, వాటి లక్షణాలను గుర్తించి వాటిని సేకరించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ ప్రొఫెసర్ పి.చైతన్య రైతులకు చీడపీడల నివారణ చర్యలు పట్ల అవగాహన కల్పించారు.

## ఉపాధి హామీ పథకంపై గ్రామసభలు

- అర్హత ఉండి కూడా జాబ్ కార్డు లేని వారు తక్షణమే దరఖాస్తు చేసుకోండి
- ఈకేవైసీలో తొలగించబడిన వారు వివరాలు పరిశీలించుకుని అభ్యంతరాలు ఉంటే తెలియజేయండి

**నాగులుప్పలపాడు, నవంబర్ 22, ప్రభాతవార్త**

2025-26 ఆర్థిక సంవత్సరానికి గ్రామానికి ప్రయోజకరమైన పనులను గుర్తించి, లేబర్ బడ్జెట్ తయారు చేయండని, నాగులుప్పలపాడు గ్రామ సభలో పాల్గొన్న జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరక్టర్ గంగవరపు జోసెఫ్ కుమార్ పేర్కొన్నారు. ఇంకా ఈ గ్రామసభలో మాజీ జడ్పీటీ వైస్ చైర్మన్ మారెళ్ళ వెంకట శేషయ్య, ఎంపీడీవో తేళ్ల రవికుమార్, పంచాయతీ కార్యదర్శి ఏ.శరత్, ఏపీడీ సుబ్బారావు, టెక్నికల్ వెక్స్పర్ట్ రాజేష్, ఏపీవో డి.రవిబాబు, ఏపీఎం బి.నరేంద్ర, ఈజీఎస్ సిబ్బంది ఉపాధి పథకం కూలీలు పాల్గొన్నారు. పనులు గుర్తింపు కొరకు తయారు చేసిన సోషల్ మ్యాపు రిసోర్స్ మ్యాపు సీఆర్ఏ మ్యాపులను పరిశీలించారు. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆదేశాలు, జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు అనుసరించి, ఈ రోజు 22 నవంబర్ 2025 ఒక్క రోజులోనే అన్ని గ్రామ పంచాయతీలలో ఉపాధి హామీ పథకం గురించి గ్రామసభలు నిర్వహించారు. ఈ గ్రామ సభలలో మూడు ప్రత్యేక ఎజెండా అంశాల గురించి చర్చించడం అవగాహన కల్పించడం జరిగింది. ఇటీవల నిర్వహించిన జాబ్ కార్డుల ఈకేవైసీ ప్రక్రియలో అనేక కారణాలతో తొలగించబడిన వేతన దారుల వివరాల, రద్దు చేయబడిన జాబ్ కార్డుల వివరాలు, గ్రామ సభలో బహిరంగంగా తెలియజేయుట అభ్యంతరాలను స్వీకరించుట. కొత్తగా జాబ్ కార్డు అవసరం ఉన్న వారి నుండి దరఖాస్తులు స్వీకరించుట. రాబోయే దినాల్లో ఉపాధి పని కొరకు డిమాండ్ దరఖాస్తులను స్వీకరించుట. ఏపీవో, ఈసీ, టీఏలు ప్రత్యేక బాధ్యులుగా మూడేసి గ్రామాలకు ఒకరు చొప్పున ఈ ఒక్క రోజులోనే అన్ని గ్రామసభలను పూర్తి చేశారు.

## గంగాదేవిపల్లిలో గ్రామ సభ నిర్వహణ

**దొనకొండ నవంబర్ 22,ప్రభాతవార్త**





గంగాదేవిపల్లి పంచాయతీ పరిధిలోని గంగాదేవిపల్లి, గుడిపాడు,దొండపాడు గ్రామాల ప్రజల సమక్షంలో పంచాయతీ కార్యదర్శి తిరుమల నారాయణ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించడం జరిగింది.ఈ సభలో దొండపాడు గుడిపాడు గ్రామ ప్రజలు మాట్లాడుతూ రాష్ట్రంలో కొత్తగా కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పెద్దగా ఉన్న పంచాయతీలను రెండుగా విభజించుకునే అవకాశం కల్పించినందున దొండపాడు గుడిపాడు గ్రామాలను కలిపి ఒక పంచాయతీగా చేయాలని కోరారు, అదేవిధంగా గంగాదేవి పల్లి పంచాయతీకి గుడిపాడు రెండు కిలోమీటర్ల పైనే ఉందని 40 సంవత్సరాల క్రితం పంచాయతీ అనేది గుడిపాడు పేరు మీద ఉందని కానీ గంగాదేవి పల్లి వాళ్ల పంచాయతీ ఆఫీస్‌ను వాళ్ళ ఊరిలో రాత్రికి రాత్రి కట్టుకోవడం జరిగిందని ఇకనైనా విడిపోయేందుకు మాకు అవకాశం కల్పించాలని గుడిపాడు ప్రజలు వాపోయారు, అదేవిధంగా దొండపాడు ప్రజలు గంగాదేవి పల్లికి రావాలంటే పెద్దనపాలెం మీదుగా చిన్న గుడిపాడు పెద్దగుడిపాడుల మీదుగా రావాలని ఈ దూరం 15 కిలోమీటర్ల పైనే ఉంటుందని సచివాలయం కు రావాలన్నా, రేషన్ బియ్యం కోసం రావాలన్నా రాను పోను 30 కిలోమీటర్ల పైనే అవుతుందని, గుడిపాడు దొండపాడు గ్రామ ప్రజలు ముక్తా కంఠంతో చేతులెత్తి గుడిపాడు పంచాయతీ కావాలంటూ ఆవేదన వ్యక్తం చేశారు, అనంతరం గ్రామ ఉపసర్పంచ్ ఆంజనేయరెడ్డి మాట్లాడుతూ గంగాదేవి పల్లి పంచాయతీగా ఉన్నప్పటికీ రెవెన్యూ విలేజ్ అనేది గుడిపాడు పేరు మీద గానే ఉందని రేపటి రోజున గుడిపాడు పంచాయతీగా ఏర్పడితే రెవిన్యూ విలేజ్ కూడా అలానే గుడిపాడుగా ఉండటం వల్ల,గంగాదేవి పల్లికి సంబంధించినటువంటి పంచాయతీకి ఇటువంటి ఇబ్బందులు కలగకుండా భౌగోళికంగా పంచాయతీని రెండుగా చేసేటప్పుడు గంగాదేవి పల్లి గ్రామానికి సంబంధించినటువంటి భూములను గుడిపాడు రెవెన్యూ పరిధిలో కాకుండా గంగాదేవి పల్లి గ్రామ పరిధిలోకి వచ్చే విధంగా చేయాలని, గంగాదేవిపల్లికి చెందిన 60కి పైగా ఓట్లు గుడిపాడు బూత్‌లో ఉన్నాయని వాటిని కూడా మార్చాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి తిరుమల నారాయణ, గ్రామ రెవెన్యూ అధికారి తాళ్ల శివకోటేశ్వరరావు, విలేజ్ సర్వేయర్ మధు కొండ శీను,వార్డుసభ్యులు, గంగాదేవి పల్లి, గుడిపాడు దొండపాడు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## జై మాదిగ సేవా సంఘం సమావేశం

**దొనకొండ నవంబర్ 22,ప్రభాతవార్త**



జై మాదిగ సేవా సంఘం ఫౌండర్ కొదమల బెంజిమెన్ మాదిగ పత్రిక సమావేశం మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశం జనసేన బిజెపి చెప్పిన మాటని నెరవేర్చి 1.మెగా డీఎస్సీ 2. వికలాంగులు వృద్ధులు మిషన్ 6000, 4000 ఇచ్చిన ఘనత 3. తల్లికి వందనం ఇంట్లో ప్రతి ఒక్కరికి 4. సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు దీపం పథకం 5. అన్నదాత సుఖీభవ ప్రతి ఒక్క రైతు ఖాతాల్లో 20000 అందిస్తూ 6. ప్రతి మహిళలకు ఉచిత బస్సులు ప్రయాణం ఇంకా ఎన్నో కార్యక్రమాలు ఈ రాష్ట్రానికి ప్రజలకి గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ , బిజెపి నాయకులు మాధవన్ , రాష్ట్ర పర్యటనలో భాగంగా దర్శి నియోజకవర్గ ఇన్చార్జి గొట్టిపాటి లక్ష్మి ,కడియాల లలిత్ సాగర్ నియోజవర్గంలో ఉన్న ప్రజలు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలను రాష్ట్రంలో పథకాలు విషయంలో నియోజవర్గ ప్రజలకు నిత్యము తోడుగా ఉన్న నియోజవర్గ ఇన్చార్జి కూడా ధన్యవాదాలు తెలుపుతూ జై మాదిగ సేవా సంఘం ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల అందరికీ కూడా తెలుగుదేశం ప్రభుత్వం చేసే అభివృద్ధి గురించి ఈ కార్యక్రమంలో జై మాదిగ సేవా సంఘం ఫౌండర్ కొదమల బెంజమైన్ మాదిగ జిల్లా అధ్యక్షులు సంది పోగు రాంబాబు మండల అధ్యక్షుడు దారా నాగేష్ జై మాదిగ సేవా సంఘం నాయకులు మురికిపూడి దేవదాస్ తదితరులు పాల్గొన్నారు.

## 26వ తేదీ నిరసన ప్రదర్శన జయప్రదం చేయండి

**నాగులుప్పలపాడు, నవంబర్ 22, ప్రభాతవార్త**



రైతాంగ, కార్మిక సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈనెల 26వ తేదీన ఒంగోలులో సంయుక్త కిసాన్ మోర్చా,ట్రేడ్ యూనియన్ల ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన ప్రదర్శనలను జయప్రదం చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా నాయకులు చుండూరి రంగారావు తెలిపారు. శనివారం నాగులుప్పలపాడు మండలం ఉప్పుగుండూరు గ్రామంలో రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నల్ల చట్టాలకు వ్యతిరేకంగా ఢిల్లీలో రైతాంగం సంవత్సరం పాటు చేసిన పోరాటం నవంబర్ 26 నాటికి ఐదు సంవత్సరాలు పూర్తయిందన్నారు. ఆ పోరాటంకు కార్మిక వర్గం మద్దతూ తెలిపారన్నారు. ఉద్యమ ఫలితంగా దిగివచ్చిన ప్రభుత్వం 2021 డిసెంబర్ 9న రాతపూర్వకంగా ఇచ్చిన హామీని నిలబెట్టుకోకుండా కేంద్ర ప్రభుత్వం ద్రోహపూరితంగా వ్యవహారిస్తుందని విమర్శించారు. అప్పటి నుండి సీ 20,50 మద్దతు ధరల చట్టం కోసం రైతుల వ్యవసాయ కార్మికుల రుణ విముక్తి కోసం పోరాటాలు చేయడం జరిగిందన్నారు. తద్వారా గత ఎన్నికల్లో బీజేపీ సొంత మెజార్టీ కోల్పోయిందన్నారు. తిరిగి మూడో సారి అధికారం చేపట్టిన ఎన్డీఏ ప్రభుత్వం కార్పొరేట్‌లకు అనుకూలంగా వ్యవహారిస్తూ విద్యుత్ రంగాన్ని ప్రైవేటు పరం చేసేందుకు విద్యుత్ చట్టాన్ని తీసుకురావడానికి పూనుకుందన్నారు. రైతులకు మద్దతు ధర కల్పించకపోగ ఎరువుల కొరత బ్లాక్ మార్కెట్ ప్రకృతి వైపరీత్యాలు రైతాంగాన్ని మరింత కృంగ తీశాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘ మండల అధ్యక్షులు టి.శ్రీకాంత్, జి.బసవపున్నయ్య, మాదాసు నాగేశ్వరరావు, యు.వెంకటేశ్వర్లు, కాకాణి సుబ్బారావు, పాలపర్తి యోనా, జాగర్ల మూడి సాయి ప్రసాద్, ఎన్.రామారావు, కే.శ్రీనివాసరావు, మిండాల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులపై గ్రామసభ

**హనుమంతునిపాడు, నవంబర్ 22, ప్రభాతవార్త**



మండల పరిధిలోని వీర రామాపురం గ్రామ సచివాలయంలో పంచాయతీ కార్యదర్శి రాజేష్ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ ఆల్లా శాంతి కుమారి అధ్యక్షతన మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులపై శనివారం గ్రామసభ నిర్వహించారు. ఈ సమావేశంలో 2026-27 సంవత్సరంలో గ్రామంలో ఉపాధి హామీ పని ద్వారా చేపట్టనున్న అభివృద్ధి పనులపై చర్చించారు. ఈ సందర్భంగా టెక్నికల్ అసిస్టెంట్ ఆదినారాయణ మాట్లాడుతూ కొత్తగా జాబ్ కార్డు కావాల్సిన వారికి అదే విధంగా ఈకేవైసీ చేయించుకోక కార్డు రద్దు అయిన వారు అప్లికేషన్ పెట్టుకుంటే త్వరలో జాబ్ కార్డు మంజూరు చేయడం జరుగుతుందని గ్రామంలో ప్రతి కూలికి పని కల్పించడమే ఉపాధి హామీ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ గ్రామ పార్టీ అధ్యక్షుడు ఉప్పుటూరి శ్రీనివాసులు, మాజీ సర్పంచ్ కనుమర్లపూడి వెంకట నారాయణ, గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ మాదాల మల్లిఖార్జున, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ రాజశేఖర్, వెటర్నరీ అసిస్టెంట్ నాగేశ్వరరావు, కొండెపోగు రాబర్ట్, మోషే, దూదేకుల ఇమ్మయ, గోన నాగయ్య, కాంతారావు, గుంటూరి ప్రసాద్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యాలయంలో గ్రామసభ

**యర్రగొండపాలెం, నవంబర్ 22, ప్రభాతవార్త**




గ్రామీణాభివృద్ధి శాఖ కమీషనర్ ఆదేశాలలో భాగంగా ఉపాధి హామీ పథకం గ్రామ సభలు శనివారం యర్రగొండపాలెం మండలంలోని అన్ని పంచాయతీలలో ఆయా సర్పంచ్‌లు, కార్యదర్శుల ఆధ్వర్యంలో జరగనున్నా విషయం తెలిసిందే. మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులకు సంబంధించిన జాబ్ కార్డుల శానిటైజేషన్‌పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు యర్రగొండపాలెం పంచాయతీ సర్పంచ్ రామావత్ అరుణాబాయి, పంచాయతీ కార్యదర్శి పోట్ల రామ సుబ్బయ్య ఆధ్వర్యంలో యర్రగొండపాలెం పట్టణంలోని పంచాయతీ కార్యాలయం ఒకటవ సచివాలయ భవనంలో గ్రామసభ జరిగింది. ఈ సందర్భంగా యర్రగొండపాలెం మండల ఎపీవో శైలజ మాట్లాడుతూ ఉపాధి హామీలో జాబ్ కార్డులు కలిగిన ప్రజలందరూ ఈకేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలని కోరారు. ఇటీవల కేంద్రం ప్రభుత్వ ఆదేశాలతో ఉపాధి కూలీల జాబ్ కార్డులన్నింటికి ఈకేవైసీ ప్రక్రియ జరుగుతుందని, జాబ్ కార్డులు ఉండి అందుబాటులో లేని కూలీలు, వలస వెళ్లిన వారు తమ జాబ్ కార్డులను పునరుద్ధరించుకోవాలని కోరారు.జాబ్ కార్డులపై అవగాహన కోసమే గ్రామసభ సమావేశాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశాల్లో ఈకేవైసీ అప్‌డేషన్, కొత్త జాబ్ కార్డుల కోసం దరఖాస్తులను స్వీకరణ జరుగుతుందని పేర్కొన్నారు.

7_7.qxd 11/23/2025 12:32 AM Page 1



## రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు దోర్నాల విద్యార్థులు ఎంపిక



**పెద్దదోర్నాల, నవంబర్ 22, ప్రభాతవార్త**
పెద్దదోర్నాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న బాలబాలికలు వివిధ క్రీడాంశముల యందుకు(అండర్-17 కేటగిరి) ఎస్.దావణ్య, యు.మౌర్య, చంద్ర సిద్దార్థ.. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వారి ఆధ్వర్యంలో జరిగిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ ఈవెంట్స్ పోటీల్లో పాల్గొని అద్భుతమైన ప్రతిభ కనపరిచి. పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.శ్యామ్ ప్రసన్నతాంజలి, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్స్ పి.రామానాయక్, హెచ్ రామా నాయక్ శనివారం తెలిపారు.ఈ నెల21వ తేదీ నవోదయ స్కూల్(బాయ్స్) ఒంగోలు నందు ఎస్.దావణ్య 200 మీ పరుగు పందెంలో ప్రథమ స్థానం, 100 మీ హడిల్స్. ద్వితీయ స్థానం కైవసం చేశారు. యు.మౌర్య చంద్ర సిద్దార్థ హై జంప్ నందు ద్వితీయ శ్రేణిలో సత్తా చాటారు. ఎస్‌జీఎఫ్ కమిటీ వారి పర్యవేక్షణలో ఎంపిక చేశారు. ఈ రాష్ట్ర అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ పోటీలు నవంబర్ నెల 23, 24,25వ తేదీలలో పల్నాడు జిల్లా వినుకొండ లయోలా హై స్కూల్ నందు జరుగుతున్న రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన బాల, బాలికలు ప్రాతినిధ్యం వహించనున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం పి.శ్యామ్ ప్రసన్న తాంజలి, వ్యాయామ ఉపాధ్యాయులు పి.రామానాయక్, హెచ్ రామానాయక్, జి.విజయ మాణిక్యం, వి.నాగమూర్తి, ఎస్.అనసూయ దేవి, షేక్ రహమత్, టి.వెంకట శివ, షేక్ అబ్దుల్ సలాం, డి.పోలయ్య, కే.కిరణ్ కుమార్, కే.మీటే నాయక్, కే.శిరీష రాణి, షేక్ మభూబ్ బీ, ఎంకే మహదేవి, కే.ఆవులయ్య, సుబ్బారెడ్డి, శ్రీకాంత్, రమాదేవి, కే.ప్రసాద్, ఎం.అనిత్, సయ్యద్ నాయబ్ రసూల్, టి.నరేష్, ఎం.కార్తీక్, ఉపాధ్యాయేతర సిబ్బంది బీసీహెచ్ శ్రీరామ్, రామ సుబ్బారెడ్డి, డి.మధు, టి.సౌమ్య, జెడ్ సౌమ్య, ఎస్ఎంసీ ఛైర్మన్ షేక్ ఖాదర్ వలి తదితరులు పాల్గొని ప్రతిభ కనపరిచిన క్రీడాకారులు దావణ్య, సిద్దార్థలను శిక్షణ ఇచ్చిన ఫిజికల్ డైరెక్టర్స్ పి.రామానాయక్‌ను, హెచ్ రామా నాయక్‌లను ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## దోర్నాల సేఫ్టి డ్రైవర్స్ యూనియన్ రక్త దానంతో రోగికి అండ



**పెద్దదోర్నాల, నవంబర్ 22, ప్రభాతవార్త**
రంగా ఆసుపత్రిలో ఒక రోగికి రక్తం అత్యవసరం కాగా ఆ రోగిని ప్రాణాపాయం నుండి తప్పించడంలో పెద్దదోర్నాల సేఫ్టి డ్రైవర్స్ యూనియన్ కీలక పాత్ర పోషించింది. స్థానిక రంగ ఆసుపత్రిలో చికిత్సలు పొందుతున్న పెద్దదోర్నాల మండలం చిన్న దోర్నాలకు చెందిన దానమ్మకు రక్తం అత్యవసరం అయింది. సమాచారం అందుకున్న వెంటనే సేఫ్టీ డ్రైవర్‌న యూనియన్ అధ్యక్షుడు షేక్ షేక్షావలి ఆధ్వర్యంలో యూనియన్ సభ్యులు ముందుకు వచ్చి మానవతను చాటుకున్నారు. రంగా ఆసుపత్రిలో చికిత్సలు పొందుతున్న దానమ్మకు యూనియన్ అధ్యక్షుడు షేక్ షేక్షావలి ఆధ్వర్యంలో సభ్యులు షేక్ అబ్దుల్లా రక్తదానం చేశారు. రోగి కుటుంబ సభ్యులు ఇలాంటి రక్తదాతల సేవలు అనేక ప్రాణాలను కాపాడుతున్నాయని అభినందించారు.ఈ సందర్భంగా సేఫ్టీ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షుడు షేక్ షేక్షావలి మాట్లాడుతూ రోడ్లపై ప్రతి రోజు ప్రమాదాలను చూసే డ్రైవర్లము మేము. రక్తం ఎంత విలువైనదో బాగా తెలుసు. మన రక్తం ఒక ప్రాణాన్ని నిలబెట్టగలదు. ఎవరైనా ఆపదలో ఉన్నప్పుడు మనము అండగా నిలబడడం మానవత్వం అని తెలిపారు. డ్రైవర్లు చూపించిన సేవాభావం అందరికి ఆదర్శం. రక్తదానం చేద్దాము ఆపదలో రోగులను ఆదుకుందాం.

## జాబ్ కార్డుల పరిశీలనకై ప్రత్యేక గ్రామసభలు




**పుల్లలచెరువు, నవంబర్ 22, ప్రభాతవార్త**
ఉపాధి హామీ గ్రామీణ పథకం జాబ్ కార్డుల పరిశీలన చేసేందుకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం యండ్రపల్లి పెద్దపీఆర్పీ తండా పుల్లలచెరువు మానేపల్లి కొమరోలు గ్రామాలలో గ్రామసభలు నిర్వహించడం జరిగిందని ఎంపీడీవో సంజీవరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పంచాయతీలోనూ జాతీయ ఉపాధి హామీ పథకం సంబంధించి ప్రత్యేక గ్రామసభను నిర్వహించడం జరిగిందన్నారు. ఈ గ్రామసభ ముఖ్య ఉద్దేశం జాబ్ కార్డ్స్ పరిశీలన, కొత్త జాబ్ కార్డ్స్ దరఖాస్తులు తీసుకోవడం జరిగిందన్నారు. అంతే కాకుండా ప్రస్తుతం ఉన్న జాబ్ కార్డ్ దారులకు ఈకేవైసీ చేయించడం కూడా జరిగిందని ఆయన అన్నారు. అలాగే ఈ మధ్య తొలగించబడిన జాబ్ కార్డు దారుల జాబితాను గ్రామసభలో చదివి వినిపించి పొరపాట్లు ఏమైనా జరిగి ఉంటే వాటిని పునరుద్ధరించడం కూడా జరుగుతుందన్నారు. ముఖ్యంగా ఉపాధి పని కొరకు డిమాండ్ చేసుకోవచ్చని ఆయన తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులు మేరకు గ్రామ సభలు ఈ గ్రామ సభలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని పంచాయతీలలోని కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది, పంచాయతీ సర్పంచ్‌లు, ఉపాధి పనిచేసినటువంటి వేతనదారులైన ప్రజలు పాల్గొనడం జరిగిందని ఆయన తెలిపారు.

## ఎమ్మెల్యే విజయ్ కుమార్ కార్యాలయంలో జరిగిన ప్రజా దర్బార్‌కు 30 అర్జీలు



**సంతనూతలపాడు, నవంబర్ 22, ప్రభాతవార్త**
ఒంగోలులోని సంతనూతలపాడు శాసనసభ్యులు బీఎన్ విజయ్ కుమార్ కార్యాలయంలో శనివారం జరిగిన ప్రజాదర్బార్‌కు సంతనూతలపాడు నియోజకవర్గ పరిధిలోని వివిధ వర్గాలకు సంబంధించి పలు సమస్యలపై ప్రజల నుండి 30 అర్జీలు దాఖలయ్యాయి. సంతనూతలపాడు నియోజకవర్గ పరిధిలోని సంతనూతలపాడు, చీమకుర్తి, మద్దిపాడు, నాగులుప్పలపాడు మండలాల నుండి ప్రజలు తమతమ సమస్యలపై స్వయంగా ఎమ్మెల్యే బీఎన్ విజయ్ కుమార్‌కు వివరించి అర్జీలను అందజేశారు. రేషన్ కార్డులు, కొత్త పెన్షన్లు ఇళ్ల స్థలాలు, గృహ నిర్మాణాలు తదితర వాటికి అధికంగా అర్జీలు ప్రజల నుండి వచ్చాయి. కొన్ని అర్జీలను అక్కడికక్కడే అధికారులతో మాట్లాడి సమస్యలను ఎమ్మెల్యే విజయ కుమార్ స్వయంగా పరిష్కరించారు.ఆయా అర్జీలను సంబంధిత అధికారులకు పంపించి సత్వరమే సమస్యలను పరిష్కరించవలసిన్నట్లు ఎమ్మెల్యే విజయ్‌కుమార్ మేరకు బాధితులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని ప్రజా ప్రతినిధులు, టీడీపీ తదితర కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాల అమలుకే లేబర్ కోడ్స్



**సంతనూతలపాడు, నవంబర్ 22, ప్రభాతవార్త**
కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్‌ను అమలు చేసేందుకు పూనుకోవడాన్ని సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు బంకా సుబ్బారావు ఖండించారు. మండలంలోని పేర్నమిట్టలోని ఒంగోలు నగర పాలక సంస్థ కార్యాలయం వద్ద శనివారం జరిగిన నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సుబ్బారావు మాట్లాడుతూ కార్మికులకు ద్రోహం చేసే విధంగా కార్మిక చట్టాలను యజమానులకు అనుకూలంగా మార్పులు చేసి దుర్మార్గమని అన్నారు. ప్రస్తుతం కార్మిక చట్టాలు అమలు కాక కార్మికులు తీవ్రమైన దోపిడికి గురవుతున్నారని విమర్శించారు. ఇప్పుడు లేబర్ కోడ్స్ అమలు జరిగితే పర్మినెంట్, కాంట్రాక్ట్ కార్మికులు తీవ్రంగా నష్టపోతారన్నారు. ఈ విధానాలు ప్రమాదకరమని అన్నారు. పెట్టుబడిదారుల లాభాల కోసం కార్మికులను బలిచ్చేందుకు లేబర్ కోడ్స్‌ను అమల్లోకి తెచ్చారని విమర్శించారు. వెంటనే లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని లేని పక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా నగరపాలక సంస్థ వర్కర్స్ ఎస్.వెంకటేశ్వర్లు, ఎం.ప్రతాప్, పి.జాన్, రంగయ్య, విజయ్ పాల్గొన్నారు.

## మంత్రి మనోహర్‌ను కలిసిన జనసేన నియోజకవర్గ నేత కందుకూరి



**సంతనూతలపాడు, నవంబర్ 22, ప్రభాతవార్త**
ఈ నెల 26వ తేదీన సంతనూతలపాడు మండలం పేర్నమిట్టలో జరిగే బొడ్డు రాయి ప్రతిష్ట వేడుకలకు ఆహ్వాన నిమిత్తం సంతనూతలపాడు నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త కందుకూరి వెంకటేశ్వర్లు(అలియాస్) బాబు తదితరులు తెనాలిలో రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెళ్ల మనోహర్‌ను కలిసి ఆహ్వాన పత్రం అందజేశారు. ఈ బొడ్డు రాయి ప్రతిష్ట వేడుకలకు మంత్రి మనోహర్‌ను హాజరు కావాల్సిందిగా జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త కందుకూరి బాబు కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ మాల కార్పొరేషన్ ఛైర్మన్ పెదపూడి విజయకుమార్, చీమకుర్తి మండల జనసేన పార్టీ నాయకులు యాసిన్ షరీఫ్ తదితరులు బాబు వెంట పాల్గొన్నారు.

## దశదిన కర్మకు హాజరైన వైవి.భద్రారెడ్డి



**అద్దంకి , నవంబరు 22, ప్రభాతవార్త**
వైఎస్ఆర్ సీపీ నాయకుడు, అద్దంకి మాజీ ఏఎంసీ ఛైర్మన్ వైవి భద్రారెడ్డి మండలంలోని రావి నూతల గ్రామానికి చెందిన చేబోలు నాగేశ్వరరావు దశదిన కర్మ క్రమంలో పాల్గొన్నారు. ఆయన వెంట గ్రామ సర్పంచ్ విజయ వీణ, బాపట్ల జిల్లా రైతు విభాగ అధ్యక్షులు ఈ దా శ్రీనివాసరెడ్డి, మండల యువజన విభాగ అధ్యక్షుడు నూక తేటి ఆశోకులతోపాటు పలువురు ఆయన అభిమానులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్ బిల్లు అమలు చేయండి

### - సి.ఐ.టి.యు. డిమాండ్




**అద్దంకి, నవంబరు 22,ప్రభాతవార్త**
లేబర్ కోడ్ బిల్లు అమలు చేయడం కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నోటిపై రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈరోజు అద్దంకిలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ సిఐటియు అద్దంకి కమిటీ ఆధ్వర్యంలో నోటిఫై జీవో కాపీలను దగ్ధం చేసి నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని లో కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ కార్మిక హక్కులను కాలరాసే విధంగా కార్మిక చట్టాలను రద్దుచేసి, లేబర్ కోడ్ బిల్లు పేరుతో కార్మికులను ఎట్టి చాకిరి చేయించే విధానాలు అమలు చేయడం కోసం కేంద్ర ప్రభుత్వం ఈ నోటిఫికేషన్ తీసుకురావటం జరిగిందని, దీన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నిన్న మొన్నటి వరకు బీహార్ ఎన్నికలు ఉన్నందున నోట్ 5 చేయకుండా ఉన్నారని ఎన్నికలు అనంతరం దేశంలో కార్మిక వర్గాన్ని మోసం చేసి లేబర్ కోడ్ బిల్లును అమలు చేయడం కోసం కేంద్ర ప్రభుత్వం మోసం చేయటానికి పూనుకుందని వెంటనే ఈ లేబర్ కోడ్ రద్దు చేయాలని డిమాండ్ చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు పి ఆదాం. అద్దంకి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి ఉసిరిపాటి సామ్యూల్. ఇంజనీర్ విభాగం అధ్యక్షులు జాన్ డి వీరయ్య. కృష్ణ అలివేలమ్మ తదితర కార్మికుల పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వస్తువుల వినియోగం తగ్గించాలి - ఎంపీపీ ప్రసన్న కుమారి




**అద్దంకి , నవంబరు 22, ప్రభాతవార్త**
గ్రామాలలోని ప్రజలు ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గిం చాలని కొరిశపాడు ఎంపీపీ సాధినేని ప్రసన్నకుమారి పిలుపునిచ్చారు. శనివారం ఉదయం 11 గంటలకు మండల సమావేశ హాలులో జరిగిన సర్వ సభ్య సమావేశానికి ఆమె అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగం వలన పర్యావరణం కలుషిత మవటమే కాక అవి భూమిలో కలుసుకోవడానికి ఎక్కువ సమయం పడుతుంది అన్నారు.కనుక ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలన్నారు అలాగే కూటమి ప్రభుత్వం గ్రామాలలో పేదలందరికీ గృహాలు నిర్మించాలని పట్టుదలతో ఉందన్నారు. ప్రస్తుతం గ్రామాలలో ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ఇల్లు లేని పేదలను గుర్తించడానికి సర్వే నిర్వహిస్తున్నారని ఆ సర్వేలో ఇల్లు కావలసినవారు తమ పేర్లను నమోదు చేసుకోవాల్సిందిగా కోరారు. ఎంపీటీసీలు కొందరు తాము ఎన్నికైన తర్వాత 13 నెలలు మాత్రమే నెలకు 3000 చొప్పున జీతాలు వచ్చాయన్నారు, అప్పటినుంచి ఇప్పటివరకు కనీసం ఆ 3,000 జీతం కూడా రావడం లేదన్నారు. ఈ సమస్యను ప్రభుత్వ దృష్టికి తెలియజేయవలసిందిగా కోరారు. వ్యవసాయ శాఖపై ఆరోగ్య శాఖలపైసమీక్ష నిర్వహించారు. అనంతరం మండలంలోని ఆయా శాఖల అధికారులు తమ పరిధిలోని చేపట్టిన అభివృద్ధి పనుల గురించి వివరించారు. ఈ సర్వసభ్య సమావేశంలో జడ్పీటీసీ తుళ్లూరు వెంకటరమణ, డిప్యూటీ ఎంపీడీవో చంద్రసేన్, రీ సర్వే డిటి రవికుమార్‌తో పాటు ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# బాలల చట్టాలపై అవగాహన



**నాగులుప్పలపాడు, నవంబర్ 22, ప్రభాతవార్త**
జడ్పీహెచ్ స్కూల్‌లో ప్రకాశం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారిణి సువర్ణ ఆధ్వర్యంలో జిల్లా బాలల సంరక్షణ విభాగం ద్వారా జరిగిన కార్యక్రమంలో ఫోన్ వాడటం వలన వచ్చే నష్టాలు గురించి, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి చైల్డ్ హెల్ప్‌లైన్ నెంబరు 1098, బాల్య వివాహాలు వల్ల కలిగే అనర్థాలు, పిల్లలపై జరిగే లైంగిక దాడులు గురించి బి.రత్న ప్రసాద్ న్యాయ పరిరక్షణ అధికారి బాలల చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం నందు స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎస్.కృష్ణవేణి కిశోర వికాసం పై పలు అంశాలు వివరించి ఉన్నారు. ఈ ఫ్రోగ్రాం నందు ఉపాధ్యాయులు ఐసీడీఎస్ సూపర్, అంగన్‌వాడీ టీచర్స్, స్కూల్ విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్వామిత్వతో గ్రామాకంఠ భూమి హక్కుదారులకు లబ్ది

### - డిప్యూటీ ఎంపీడీఓ మురళి




**త్రిపురాంతకం, నవంబర్ 22,ప్రభాతావార్త**
మండలంలోని మిట్టపాలెం గ్రామ పంచాయతీ నందు సర్పంచ్ అధ్యక్షతన స్వామిత్వ ప్రత్యేక గ్రామసభ నిర్వహించడం జరిగింది.ఈ గ్రామ సభ నందు ప్రతివ్యక్తి సంభందించిన స్థలం యొక్క మ్యాప్‌ను పరిశీలించడం జరిగింది. యజమాని సంతకం తీసుకోవడం జరిగింది.ఏవైనా అభ్యంతరాలు ఉన్నవాటిని గుర్తించి వివరాలు నమోదు చేయడం జరిగింది. సదరు గ్రామ సభ ప్రత్యేక పర్యవేక్షణ అధికారి అయిన డిప్యూటీ ఎంపీడీఓ మురళీ స్వామిత్వ ప్రాముఖ్యత గురించి తెలియపరచడం జరిగింది. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం గ్రామాలలో ఉన్న గ్రామాకంఠ భూమి హక్కుదారులకు దానిమీద పూర్తి హక్కు కల్పించడమే ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశమని అయన వివరించారు. ఈకార్యక్రమంలో పంచాయతీ అభివృద్ధి అధికారి పగడాల శ్రీనివాసరావు, మరియు సచివాలయ సిబ్బంది, గ్రామప్రజలు పాల్గొనడం జరిగింది.

## ఉపాధ్యాయులకు క్లస్టర్ సమావేశాలు నిర్వహించిన ఎంఈఓ గిరిధర శర్మ



**రాచర్ల, నవంబర్ 22 ప్రభాతవార్త**
రాచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ఆయన సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు, స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయులకు విడివిడిగా ఎంఈఓ వి గిరిధర్ శర్మ క్లస్టర్ సమావేశాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశాల నిర్వహణ యొక్క ముఖ్య ఉద్దేశాన్ని వారికి తెలియజేశారు. పదవ తరగతి విద్యార్థులను ఏబిసిడి గ్రూపులుగా విభజించి వారికి వందరోజుల కార్యచంద్ర ప్రణాళికను అమలుపరచవలసినదిగా సూచించారు ఇందులో భాగంగా సి,డి గ్రూపులో గల విద్యార్థుల స్థాయిని పెంచటకు చేపట్టవలసినటువంటి కార్యక్రమాల గురించి వివరించడం జరిగింది.

## బాదినేనిపల్లె గ్రామంలో స్వామిత్వ ఫేస్ 2 గ్రామసభ



**కొమరోలు, నవంబర్ 22, ప్రభాతవార్త**
మండలంలోని బాధనేనిపల్లె గ్రామంలో సర్పంచ్ ముత్తుముల జయరామిరెడ్డి అధ్యక్షతన శనివారం స్వామిత్వ ఫేస్2 గ్రామ సభ నిర్వహించారు. ఎంపీడీవో సానికొమ్ము సత్యం మాట్లాడుతూ గ్రామ కంఠం భూములపై యజమానులకు ఎలాంటి హక్కు లేకపోవడం, రిజిస్ట్రేషన్లు కాకపోవటం, బ్యాంకులు లోన్లు ఇవ్వకపోవడం తదితర సమస్యలపై ప్రభుత్వం స్వామిత్వ అనే రీసర్వే ప్రాజెక్ట్ ద్వారా గ్రామకంఠ భూములను హక్కు కల్పించి యజమానికి అందుకు సంబంధించిన భూ హక్కు పత్రాలను మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామసభలో యజమానుల ఆస్తుల వివరాలు చదివి వినిపించి,అభ్యంతరాలు, అంగీకార పత్రాలు పొందడం జరుగుతుందని తెలిపారు. జిల్లా నుంచి వచ్చిన 270 పిపిఎం గాను జిటి వెక్టరిసేషన్ పూర్తి అయిన తరువాత క్యూజిఐఎస్ సాఫ్ట్వేర్‌లో 437 పిపీఎంలు జనరేట్ కాబడినవి తెలిపారు. వాటిని కోఆర్డినేట్ అధికారి అయిన డిప్యూటీ ఎంపీడీవో ఆస్తులు యజమానులుకు గ్రామ సభలో వినిపించారు. అనెక్సర్ 1 నందు తీర్మాణం చేసి, సర్పంచ్ అధ్యక్షతన అనెక్సర్ 2నందు యజమానుల అంగీకారం తీసుకొని, అనెక్సర్3 నందు గ్రీవెన్స్ ప్రెస్ నోట్ నాటికి ఏమియు నమోదు కాలేదని తెలిపారు. ఈ గ్రామ సభ యందు మండల పరిషత్ అభివృద్ధి అధికారి, సానికొమ్ము సత్యం,డిప్యూటీ మండలపరిషత్ అభివృద్ధి అధికారి జెసిచెన్నారావు,సర్పంచ్‌శ్రీముత్తుమూలజయరామిరెడ్డి,గ్రామకూటమి నాయకులు యం.ఎల్లారెడ్డి, పంచాయతీ కార్యదర్శి, పంచాయతీ రెవెన్యూ అధికారి, ఇంజనీరింగ్ అసిస్టెంట్, సర్వేయర్, డిజిటల్ అసిస్టెంట్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా 69వ స్కూల్ గేమ్స్‌లో

### - కొమరోలు సర్వైట్ విద్యార్థిని ప్రతిభ



**కొమరోలు, నవంబర్ 22 ,ప్రభాతవార్త**
ఒంగోలు జవహర్ నవోదయ విద్యాలయంలో నిర్వహించిన ప్రకాశం జిల్లా 69వ స్కూల్ గేమ్స్‌లో కొమరోలు సర్వైట్ పాఠశాల విద్యార్థిని ఈ వెంకట మానస మంచి ప్రతిభ కనబరిచినట్లు హెడ్మిస్ట్రెస్ జాన్సీ తెలిపారు. అండర్ 17 గర్ల్స్ అథ్లెటిక్స్ నందు, జిల్లా స్థాయి పోటీలలో కొమరోలు సర్వైట్ హైస్కూల్ విద్యార్థిని ఈ వెంకట మానస హేమర్ త్రో విభాగం నందు జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానం సాధించినట్లు తెలిపారు. ఈ నెల 24, 25 తేదీల్లో వినుకొండలో జరగబోయే రాష్ట్రస్థాయి పోటీలకు ఈ వెంకట మానస పాల్గొనబోతున్నట్లు తెలిపారు. వెంకట మానసను హెడ్మిస్ట్రెస్ జాన్సీ, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు అభినందించారు.

### ఘనంగా ప్రారంభమైన బొడ్డురాయి,

## పలు దేవతల ప్రతిష్ఠ మహోత్సవ వేడుకలు





**సంతనూతలపాడు, నవంబర్ 22, ప్రభాతవార్త**
సంతనూతలపాడు మండలం పేర్నమిట్టలో శనివారం నాడు ఘనంగా వేద పండితులు ఆధ్వర్యంలో శ్రీ శీతలాంబ(నాభిశిల) బొడ్డు రాయి, శ్రీ పోలేరమ్మ, నాంచారమ్మ, శ్రీ నాగదేవతా ప్రతిష్ట మహోత్సవ వేడుకలు ప్రారంభమయ్యాయి. ఈనెల 22వ తేదీ శనివారం నాడు వేద పండితులు డి.సుబ్రహ్మణ్యం ఆచార్యులు ఆధ్వర్యంలో 15 మంది రుత్వితులచే అంకురారోపణ, పుణ్యాహ వచనం, మహాగణపతి, విగ్రహములు యాగశాల ప్రవేశం, ప్రాణ ప్రతిష్ఠ, మంగళ హారతులు తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈనెల 22న ప్రారంభమైన బొడ్డురాయి తదితర దేవతల ప్రతిష్ఠ మహోత్సవ వేడుకలు 26వ తేదీ వరకు జరగనున్నాయి. ప్రతి రోజు ప్రత్యేక పూజలను నిర్వహించనున్నారు. ఈనెల 26వ తేదీ ఉదయం 7గంటల 44 నిమిషాల నుండి 9గంటల 52 నిమిషాల మధ్య తొమ్మిది గంటల 15 నిమిషాలకు శ్రవణ నక్షత్ర లో భాగంగా బొడ్డు రాయి, శ్రీ పోలేరమ్మ, నాంచారమ్మ, నాగదేవతల ప్రతిష్ఠ మహోత్సవ వేడుకలు జరగనున్నాయి. ఈనెల 24వ తేదీ రాత్రి పేర్నమిట్ట గ్రామంలో బొడ్డు రాయి విగ్రహానికి వైభవంగా గ్రామోత్సవం, అభిషేకాలు తదితర ప్రత్యేక పూజలు జరగనున్నాయి. పేర్నమిట్ట బొడ్డురాయి కమిటీ ఆధ్వర్యంలో ఈ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈనెల 26వ తేదీ మధ్యాహ్నం వేలాది మందికి అన్నదాన వేడుకలను నిర్వహించనున్నారు. పేర్నమిట్టలో ఈ బొడ్డు రాయి ప్రతిష్ఠ మహోత్సవ వేడుకలు ఒక పండుగ వాతావరణంలో జరుగునున్నాయి. పేర్నమిట్ట కేంద్రానికి చెందిన మహిళలు, ప్రజలు ఇతర ప్రాంతాల నుండి ఈనెల 26వ తేదీన జరిగే బొడ్డురాయి ప్రతిష్ఠ మహోత్సవ వేడుకలకు వేలాది మంది తరలివస్తున్నారు. ముఖ్యంగా మహిళలకు చీరలు నిమిత్తం కోట్లాది రూపాయలు వ్యయం కానుంది. ఒక్కొక్క కుటుంబానికి చెందిన వెళ్లి అయిన మహిళలు ఇతర ప్రాంతాల నుండి భారీగా తరలి రానున్నారు. మొదటి రోజున ఈనెల 22వ తేదీ శనివారం నాడు ప్రారంభమైన బొడ్డు రాయి ప్రతిష్ఠ మహోత్సవ వేడుకల్లో పేర్నమిట్ట గ్రామానికి చెందిన పలువురు దంపతులు కూర్చున్నారు. గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో ఈ వేడుకల్లో పాల్గొన్నారు.

# టిప్పర్ ఢీకొని వృద్ధుడు మృతి



**సింగరాయకొండ, నవంబర్ 22, ప్రభాతవార్త**
జాతీయ రహదారిపై దూసుకొచ్చిన టిప్పర్ లారీ సైకిల్‌పై వెళ్తున్న వృద్ధుడిని ఢీకొట్టిన ప్రమాదంలో వృద్ధుడు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన మండలంలోని పాతసింగరాయకొండ పంచాయతీ పరిధిలోని లారీ యూనియన్ ఆఫీస్ సమీపంలో శనివారం ఉదయం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలు మేరకు టంగుటూరు మండలం పోతుల చెంచయ్య నగర్‌కు చెందిన సానికొమ్ము మాణిక్యాల రావు (70) శనివారం ఉదయం ఆరు గంటలకు సైకిల్‌పై ఉలవపాడు వైపు బయలుదేరారు.జాతీయ రహదారిపై ఒంగోలు నుండి నెల్లూరు వైపు పాత సింగరాయకొండ పంచాయతీ పరిధిలోని లారీ యూనియన్ కార్యాలయం, ఐస్‌ఫ్యాక్టరీ సమీపానికి రాగానే, వెనుక నుంచి వచ్చిన AP 27 UB 1750 నంబర్ టిప్పర్ ఆయన సైకిల్‌ను ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో మాణిక్యాల రావు సైకిల్ మీద నుండి కింద పడడంతో టిప్పర్ ఆయన మీదుగా వెళ్లడంతో శరీర భాగాలు నుజ్జునుజ్జు కావడంతో అక్కడికక్కడే మృతి చెందారని పోలీసులు తెలిపారు.ఈ ఘటనపై మృతుడి కుమారుడు సాంబశివరెడ్డి ఫిర్యాదు మేరకు ఎస్ఐ బి. మహేంద్ర కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఉత్తమ బోధన ఉజ్వల భవిష్యత్

### - మార్కాపురంలో ఉపాధ్యాయుల సముదాయ సమావేశం



**మార్కాపురం, నవంబరు 22,ప్రభాతవార్త**
మార్కాపురం శత వసంతాల బాలుర ఉన్నత పాఠశాల పరిధిలో నవంబర్ నెల పాఠశాల సముదాయ సమావేశం శనివారం మధ్యాహ్నం ఒంటి గంటకు విజయవంతంగా నిర్వహించారు. ప్రభుత్వ ఆధీనంలోని మండలంలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. సమావేశానికి పాఠశాలప్రధానోపాధ్యాయులు మునగాల చంద్రశేఖర్‌రెడ్డి అధ్యక్షత వహించగా, నోడల్ అధికారిగా మండల విద్యాశాఖ అధికారి రాందాస్ నాయక్ పాల్గొన్నారు. అలాగే వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సబ్జెక్టు ఉపాధ్యాయులు, ఎస్జీటీలు హాజరయ్యారు.ఈ సందర్భంగా విద్యార్థుల విద్యా ప్రగతి, పదవ తరగతి విద్యార్థులకు 100 రోజుల ప్రత్యేక ప్రణాళిక, డిసెంబర్‌లో నిర్వహించనున్న మెగా పీటీఎం ఏర్పాట్లపై విస్తృతంగా చర్చించారు. ఎస్‌సిఇఆర్‌టి విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం సబ్జెక్టు వారీగా సముదాయ సమావేశాలు నిర్వహించామని నోడల్ అధికారి రాందాస్ నాయక్ తెలిపారు. ఉపాధ్యాయులు నూతన బోధనా పద్ధతులను అవలంభించి విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలన్న అభ్యర్థనతో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మునగాల చంద్రశేఖర్ రెడ్డి కార్యక్రమాన్ని ముగించారు.

## ప్రతి ఒక్కరికి పని కల్పించాలి

### - టీడీపీ మండల అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి



**హనుమంతునిపాడు, నవంబర్ 22, ప్రభాతవార్త**
ప్రతి ఒక్కరికి పనులు కల్పించి ఉపాధి తో జీవనోపాధి కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని టీడీపీ మండల అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డిఅన్నారు. శనివారం మండలంలోని నందనవనం గ్రామంలో నిర్వహించిన ఎన్ఆర్ఈజీఎస్ గ్రామ సభలో ముఖ్యఅతిథులుగా ఆయన పాల్గొని మాట్లాడుతూ గ్రామాల్లో ఉపాధి హామీ పథకంలో చేయదగిన పనులను గుర్తించి ఉపాధి కూలీల ప్రతి ఒక్కరికి పని కల్పించాలని ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బందిని ఆదేశించారు. అనంతరం ఆయన చేతుల మీదుగా పలువురికి జాబ్ కార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల యూనిట్ కన్వీనర్ దేవిరెడ్డి రాజారామిరెడ్డి, కార్యనిర్వహక కార్యదర్శి చీకటి వెంకట సుబ్బయ్య, గ్రామ కమిటీ అధ్యక్షులు పెంచికల రామకృష్ణ, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గుడిపాటిపల్లిలో పొలంబడి




**వెలిగండ్ల, నవంబర్ 22, ప్రభాతవార్త**
వెలిగండ్ల మండలంలోని గుడిపాటిపల్లి గ్రామంలో నిర్వహించిన ఐఎన్‌డీ జీఏపీ పొలంబడి కార్యక్రమం ఖరీఫ్ 2025వ సంవత్సరంనకు గాను సజ్జ పంటను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్కోప్ సరనఇటఫికేట్ కొరకు సేకరించిన సజ్జ విత్తనాలను ల్యాబ్‌కి పంపి వాటిలో ఎలాంటి రసాయనాలు లేవు అని ధృవీకరణ తరువాత రైతులకు స్కోప్ సర్టిఫికేట్లు జారీ చేయబడతాయి మండల వ్యవసాయాధికారి టి.శిల్ప పేర్కొన్నారు. స్కోప్ సర్టిఫికేట్ పొందటం వల్ల రైతులు మంచిరేటుకు పంట ఉత్పత్తులు విక్రయించవచ్చు అన్నారు. గుడిపాటిపల్లి గ్రామంలో రైతు బంధు ఎఫ్‌పీఓ, ప్రకాశం జిల్లా ఇవాలేటోర్ కే.శ్రీహరి ప్రసాద్, వీఏఏ స్టీఫెన్, మండల వ్యవసాయాధికారి టి.శిల్పా, రైతులు పాల్గొన్నారు.

8_8.qxd 11/23/2025 12:35 AM Page 1



# కరెంట్ కష్టాలకు క్లియర్ కట్

## - ఉగ్ర రివ్యూ మీటింగ్‌తో మార్పు దిశగా



**కనిగిరి, నవంబర్ 22, ప్రభాతవార్త**

కనిగిరి నియోజకవర్గంలో నెలకొన్న విద్యుత్ సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి కీలక అడుగులు వేశారు. శనివారం స్థానిక అమరావతి గ్రౌండ్స్‌లో విద్యుత్ శాఖ నిర్మాణ, ఆపరేషన్ విభాగాల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి ఆర్‌డీఎస్ఎస్ పథకం కింద సుమారు రూ.95 కోట్లతో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న విద్యుత్‌లైన్లు, ప్రమాదకరంగా మారిన స్తంభాలు, మరమ్మత్తులు అవసరమైన ప్రాంతాలను వెంటనే గుర్తించి ఆలస్యం లేకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాలు, కాలనీల్లో పాడైన స్తంభాలు, జాడిపోయిన కేబుల్ వైర్ల మార్పిడికి అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం చేశారు. రోడ్ల మధ్య అడ్డంగా ఉన్న స్తంభాలు, విరిగిపోయిన విద్యుత్ సదుపాయాల వల్ల ప్రమాదాలు చోటుచేసుకునే అవకాశాలను పూర్తిగా తొలగించాలని అధికారులకు సూచించారు. సిబ్బంది కొరత ఉన్న ప్రాంతాల్లో తక్షణమే కొత్త నియామకాలు చేపట్టి సేవల నాణ్యతను మెరుగుపరచాలని, ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులకు వేగంగా స్పందించాలని ఆయన ఆదేశించారు. పరిధిలో పరిష్కరించలేని సమస్యలను ఉన్నతాధికారులకు నివేదించి ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా తీరుస్తూ అవసరమైతే ఇతర శాఖలతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఎస్ఈ కట్టా వెంకటేశ్వర్లు, ఈఈ ఉమాకాంత్, కనస్ట్రక్షన్ ఈఈ నాగేశ్వరరావు, ఏడీఈలు, ఏఈలు తదితర విద్యుత్ శాఖ అధికారులు పాల్గొని చేపడుతున్న పనుల వివరాలను ఎమ్మెల్యేకు నివేదించారు. ప్రజలకు సురక్షిత, నిరంతర విద్యుత్ సరఫరా అందేలా అన్ని చర్యలు తీసుకుంటామని అధికారులు భరోసా ఇచ్చారు.

# సంగు వారి నూతన గృహప్రవేశంలో పాల్గొన్న దద్దాల



**కనిగిరి, నవంబర్ 22, ప్రభాతవార్త**

కనిగిరి మండలం చిన్న ఇర్లపాడు గ్రామంలో సంగు కృష్ణారెడ్డి-శ్రీదేవి దంపతుల నూతన గృహప్రవేశ వేడుక శనివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కనిగిరి నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ ముఖ్య అతిధిగా హాజరై కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సత్యనారాయణ స్వామి వ్రతంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నూతన గృహంలోకి అడుగుపెట్టిన సంగుకృష్ణారెడ్డికుటుంబానికి ఆయన శుభాభినందనలు తెలియజేస్తూ, ఈ ఇల్లు ప్రేమ, ఆప్యాయత, సుఖశాంతులతో నిండిగా నిలవాలని, లక్ష్మీదేవి అనుగ్రహం ఎల్లప్పుడూ కలగాలని ఆకాంక్షించారు. ఈవేడుకలో మడతల కస్తూరిరెడ్డి, సూరసాని మోహన్‌రెడ్డి, ఆవుల భాస్కర్‌రెడ్డి, వీరంరెడ్డి సురేష్‌రెడ్డి, మిట్ట రమేష్‌రెడ్డి, వడ్డే రవి, గొని తిరుపాలురెడ్డి, భీమిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, మూలే వెంకట సుబ్బారెడ్డి, మూలే బాలకృష్ణారెడ్డి, తదితర ప్రముఖులు పాల్గొని దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. గ్రామంలో పండుగ వాతావరణం నెలకొనగా, గృహప్రవేశ కార్యక్రమం భక్తిశ్రద్దలతో సాంప్రదాయబద్దంగా నిర్వహించబడింది.

## ఏఐటీయుసీ నిరసన.. కార్మికుల హక్కుల పరిరక్షణకు సయ్యద్ యాసిన్ పిలుపు



**కనిగిరి, నవంబర్ 22, ప్రభాతవార్త**

కేంద్ర ప్రభుత్వం అమలులోకి తీసుకువచ్చిన నాలుగు నూతన లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేసి, గతంలో ఉన్న కార్మిక చట్టాలను యధాతధంగా అమలు చేయాలని ఏఐటీయుసీ జిల్లా అధ్యక్షులు సయ్యద్ యాసిన్ డిమాండ్ చేశారు. శనివారం మార్కాపురం సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొని కార్మిక వర్గాల హక్కుల పట్ల కేంద్ర ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా విమర్శించారు. ఈ సందర్భంగా సయ్యద్ యాసిన్ మాట్లాడుతూ రాజ్యాంగబద్దంగా కార్మికులు ఎన్నో పోరాటాల ద్వారా సాధించుకున్న ఎనిమిది గంటల పని విధానం యూనియన్ హక్కులు వంటి ప్రాథమిక హక్కులను కూల్చివేస్తూ కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్‌లను అమలు చేయడం కార్మిక వర్గాలపై దాడిగా అభివర్ణించారు. గత 11 ఏళ్లలో కార్మిక సంఘాలు ఎనిమిది సార్వత్రిక సమ్మెలు నిర్వహించినప్పటికి కేంద్రం స్పందించకపోవడం బాధాకరమన్నారు. కార్మికుల ఐక్యతను దెబ్బతీసే విధంగా విధానాలు అమలు కావడం ప్రజాస్వామ్యానికి ప్రమాదమని హెచ్చరించారు. ఏఐటీయుసీ సీనియర్ నాయకులు అందే నాసరయ్య, జిల్లా కార్యదర్శి షేక్ కాశీం మాట్లాడుతూ కార్మిక చట్టాలను కాలరాస్తూ లేబర్ కోడ్‌లు అమలుకు కేంద్రం తీసుకున్న నిర్ణయం అన్యాయమని అన్నారు. అనేక పోరాటాల ఫలితంగా సాధించిన హక్కులను రద్దు చేసి కొత్త కోడ్‌లను తీసుకురావడం కార్మిక వర్గాలకు తీరని నష్టం కలిగిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ సంఘం నాయకులు దాసరి మల్లిఖార్జున, కనిగిరి నియోజకవర్గ నాయకులు షేక్ గులాం, ఎస్‌కే కాశీం పీరా, జీపీ రామారావు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయ ఏఓకు వినతిపత్రం సమర్పిస్తూ తమ డిమాండ్‌ను లిఖితపూర్వకంగా తెలియజేశారు.

## శ్రీశ్రీశ్రీ హజరత్ కరీముల్లాష వలి దర్గాను దర్శించుకున్న షంషూర్ దంపతులు

### - షంషూర్ దంపతులకు ఘనంగా సన్మానించిన ముజావర్ గౌస్



**పామూరు, నవంబర్ 22, ప్రభాతవార్త**

కనిగిరి నియోజకవర్గం పామూరు గ్రామ పంచాయతీ పరిధిలోని గోపాలపురం గ్రామంలో వెలసి ఉన్న శ్రీశ్రీశ్రీ హజరత్ కరీముల్లషా ఖాదరి ఉరఫ్ కాలేష పీర్ మస్తాన్ వలీ దర్గాలో శనివారం రాత్రి పామూరు పట్టణ తెలుగుదేశం పార్టీ ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ షంషూర్ ధర్మపత్ని సైరా బానులను దర్గా ముజావర్ గౌస్ దుశ్శాలువాతోసత్కరించి బాబావారి చిత్రపటాలను బహుకరించారు. ఈ సందర్భంగా గౌస్ భాయ్ మాట్లాడుతూ దర్గా అభివృద్ధి కొరకు షంషూర్ దంపతులు వారి వంతు సహాయ సహకారాలు అందించారని, జనవరి 1వ తేదీన జరిగే కంబల్ గంధాన్ని పురష్కరించుకుని కుల మతాలకు అతీతంగా భక్తులు తమ వంతు సహాయ సహకారాలు అందించి బాబా వారి కృపకు పాత్రులు కాగలరని పేర్కొన్నారు. షంషూర్ దంపతులు మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా గోపాలపురంలో బాబా వారి దర్శనం నిమిత్తం విచ్చేయు భక్తులకు సకల శుభాలు, చీడ, పీడ సోకిన వారిని బాబా ప్రార్థనలతో పారద్రోలుతూ భక్తుల విశేష మన్ననలు పొందుతున్న గౌష్ భాయ్‌ని అభినందించారు. గోపాలపురంలోని దర్గాలో బాబా వారిని ప్రతి ఒక్కరూ దర్శించుకోవాల్సిన ఆవశ్యకత ఉందని, బాబా వారి దర్శనంతో సకల చీడ, పీడలు తొలగిపోయి సకల సౌభాగ్యాలు లభిస్తాయని భక్తులకు అపారమైన నమ్మకమని షంషూర్ తెలిపారు.

# జడ్పీ బాలిక ఉన్నత పాఠశాలకు 100 కుర్చీల విరాళం



**వేటపాలెం, నవంబర్ 22, ప్రభాతవార్త**

స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలకు పట్టభద్రుల సంఘం ఆధ్వర్యంలో వంద కుర్చీల బహుకరణ శనివారం నాడు జరిగింది. పట్టభద్రుతల సంఘ అధ్యక్షులు పత్తి వెంకట సుబ్బారావు మాట్లాడుతూ హైస్కూల్ ఉపాధ్యాయ బృందం హైస్కూల్ యొక్క అభివృద్ధిని పదోన్నతిని తెలియజేసి పాఠశాలలో జరుగు కార్యక్రమాలకు, ఉపాధ్యాయుల సౌకర్యార్థం అడిగినంతనే తాము ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల యొక్క విద్యాభివృద్ధిని కాంక్షిస్తూ, వారికి కుర్చీలు అందజేశామన్నారు. ఉపాధ్యాయులు ఈ వెనుకబడిన ప్రాంతం యొక్క విద్యార్థుల విద్యాభివృద్ధికి దోహదపడాల్సిందిగా కోరారు. ప్రధానోపాధ్యాయురాలు దేవరకొండ సరోజిని మాట్లాడుతూ పట్టభద్రుల సంఘం హైస్కూల్‌కు చేస్తున్నటువంటి సహాయ సహకారాలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు ఫౌండర్ మెంబర్స్ నున్నా శివ ప్రసాదరావు, చుండూరి మురళీకృష్ణ, గుడిమూటి శేఖర్‌బాబు, శ్రీమన్నారాయణ, శరత్‌బాబు, ఉపాధ్యాయులు వేణుగోపాల్, సరళాదేవి, నీలిమ, శివశంకర్, పోతురాజు, సేవక్, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# ది గుంటూరు కో- ఆపరేటివ్ అర్బన్ లిమిటెడ్

## నూతన బ్రాంచ్‌ను ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే మద్దులూరి



**చీరాల, నవంబర్ 22, ప్రభాతవార్త**

చీరాల బెస్తపాలెం నందు ది గుంటూరు కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ నూతన బ్రాంచ్ ప్రారంభోత్సవం చేసిన చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య, నరసరావుపేట శాసనసభ్యులు అరవింద్‌బాబు, ఏపీ టూరిజం చైర్మన్ నూకసాని బాలాజీ, గుంటూరు కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు చైర్మన్ బి.శ్రీనివాస్ యాదవ్, వైస్ చైర్మన్ బసవిరెడ్డి, ఒంగోలు బుడా చైర్మన్ షేక్ రియాజ్, శ్రీశైలం దేవస్థానం ట్రస్టు బోర్డు మెంబర్ అల అనిల్ కుమార్. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మామిడాల రాములు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కెల్లంపల్లిలో స్వామిత్వ గ్రామసభ



**ముండ్లమూరు, నవంబర్ 22, ప్రభాతవార్త**

ముండ్లమూరు మండలం కెల్లంపల్లి గ్రామ పంచాయతీ నందు స్వామిత్వ ప్రత్యేక గ్రామసభను నిర్వహించడం జరిగింది. సదరు గ్రామ సభకు ముండ్లమూరు మండల డిప్యూటీ ఎంపీడీవో ఆర్.జనార్ధన్ హాజరయ్యారు. గ్రామ సభ నందు గ్రామంలో గ్రామకంఠ భూముల సరిహద్దులను నిర్ణయించుకోవాలని ఎటువంటి వివాదం లేకుండా స్వామిత్వ స్వేకి అందరూ సహకరించి శాశ్వత భూ హక్కును పొందాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జమ్మల గురవయ్య, ఎంపీటీసీ కుంట ఏగేశ్వరమ్మ, గ్రామ నాయకులు నిడమానూరి శ్రీను, సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

## ప్రస్తుత పంటల్లో సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటించాలి



**దర్శి, నవంబర్ 22, ప్రభాతవార్త**

ప్రస్తుత పంటల్లో చీడ పీడలను గుర్తించి యాజమాన్య పద్దతులు, నివారణ చర్యలు చేపట్టాలని ప్రకాశం జిల్లా సంయుక్త వ్యవసాయ సంచాలకులు శ్రీనివాసరావు వ్యవసాయ పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త, హెడ్ డాక్టర్ పి.సంధ్యారాణి అధ్యక్షతన నవంబర్ మాసానికి గాను వ్యవసాయశాఖ, వ్యవసాయ పరిశోధన స్థానం సంయుక్తంగా నిర్వహించే శిక్షణ సందర్శన కార్యక్రమాన్ని నిర్వహించి వ్యవసాయ అధికారులకు సస్యరక్షణ, సమగ్ర విలువల యాజమాన్యంపై సూచనలు అందించారు. డాక్టర్ పి.సంధ్యారాణి మాట్లాడుతూ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ జి.రమేష్ రబీ కాలనీకి వ్యవసాయ పరిశోధన స్థానం, ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ సీహెచ్ వరప్రసాద రావు పప్పు శనగ, వరి, మొక్కజొన్న, వ్యవసాయ పరిశోధన స్థానం ప్రజనన శాస్త్రవేత్త డాక్టర్ పి.సుమన్ వ్యవసాయ పరిశోధన స్థానంలో కార్యక్రమాన్ని హాజరై ఆత్మ ప్రకాశం జిల్లా, ప్రాజెక్టు డైరక్టర్ రత్న మంజుల జిల్లాలో జరుగుతున్న ఆత్మ కార్యక్రమాల గురించి వివరించారు. కార్యక్రమంలో మార్కాపురం, కనిగిరి, ఒంగోలు, గిద్దలూరు, దర్శి, యర్రగొండపాలెం, ఒంగోలు మండలాల అదనపు వ్యవసాయ సంచాలకులు వారి వ్యవసాయ సబ్ డివిజన్‌లలో సాగు చేసిన పంటల విస్తీర్ణం, వర్షపాత వివరాలు వివరించి పంటలను ఆశించిన చీడపీడల సమస్యలకు శాస్త్రవేత్తల ద్వారా సూచనలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో వ్యవసాయ పరిశోధన స్థానం ,కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్తలు వివిధ మండలాల వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

## చెట్టును ఢీకొన్న బైక్

### - ఒకరు మృతి, ఒకరికి గాయాలు



**దర్శి, నవంబర్ 22, ప్రభాతవార్త**

దర్శి మండలంలోని అబ్బాయిపాలెం గ్రామం నుంఇ దర్శికి వస్తున్న సమయంలో బైకు చెట్టుకు ఢీకొట్టిన ఘటనలో ఈ రత్నారెడ్డి, చిన్న బంగారయ్య, పి.వెంకటేశ్వర్లు ఒకరు మృతి చెందారు. మరొకరికి గాయాలు అయ్యాయి. సమాచారం అందుకున్న 108 సిబ్బంది ఈఎంటీ డి.బాలజ్యోతి పైలెట్‌కి నరేష్‌బాబులు దర్శి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువచ్చి వైద్యాధికారి చేత చికిత్స చేయించారు.

## ఉద్యోగ విరమణ చేస్తున్న ఉపాధ్యాయుడికి సన్మానం



**దర్శి, నవంబర్ 22, ప్రభాతవార్త**

ఈ నెలాఖరున ఉద్యోగ విరమణచేస్తున్న ఉపాధ్యాయుడు లోకిరెడ్డి వెంకటేశ్వరరెడ్డిని తోటి ఉపాధ్యాయులు సన్మానించారు. శనివారం తూర్పు వెంకటాపురం హైస్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో వెంకటేశ్వరరెడ్డిని పూలమాలలతో దుశ్శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమానికి కాంప్లెక్స్ చైర్మన్ కే.ప్రకాశరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ వెంకటేశ్వరరెడ్డి వృత్తి పట్ల అంకితభావంతో పని చేశారని అన్నారు. ఆయనసేవలను పలువురు ఉపాధ్యాయులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జి.వేణు, కోటేశ్వరరావు, జాన్‌వెస్లీ, శ్రీను, కోటేశ్వరరావు, చక్రధర్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ హమాలీ కార్మికులకు గుర్తింపు కార్డులు పంపిణీ చేసిన ఎస్సై మురళి

**దర్శి, నవంబర్ 22, ప్రభాతవార్త**

దర్శి పట్టణంలో హమాలి కార్మికులుగా పని చేస్తున్న 120 మంది హమాలి కార్మికులకు దర్శి ఎస్సై ఎం.మురళి స్థానిక పోలీసు స్టేషన్ ఆవరణలో శనివారం గుర్తింపు కార్డులు పంపిణీ చేశారు. ఈ సమావేశానికి జిల్లా ఏఐటీయుసీ ఉపాధ్యక్షుడు జూపల్లి కోటేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మురళి మాట్లాడుతూ లారీలో వస్తున్న సిమెంటు బస్తాలు, ఇనుప కడ్డీలు లోడింగ్ అన్‌లోడింగ్ చేస్తుంటారని రాత్రుల సమయంలో చుట్టు పక్కల ప్రాంతాలకు వెళ్తుంటారని, అందువల్ల ఈ గుర్తింపు కార్డులు ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఏఐటీయుసీ ఆర్గనైజింగ్ కార్యదర్శి కోటంశెట్టి హనుమంతరావు, జిల్లా ఏఐటీయుసీ నాయకులు సింగరకొండ శ్రీను, హమాలీ మేస్త్రీలు, బీర్జాల శ్రీనివాసరావు, వెంకటరావు, శ్రీను, చెన్నకేశవులు, బిక్షాలు తదితరులు పాల్గొన్నారు.

## అతివేగం, నిద్రమత్తు ప్రమాదాలకు దారి

### - డ్రైవర్లు అప్రమత్తంతో జాగ్రత్తగా నడపాలి - ఎస్సై మహేష్ సూచన



**పెద్దదోర్నాల, నవంబర్ 22, ప్రభాతవార్త**

వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా రోడ్డు నియమాలను పాటించాలని, నిద్రమత్తుతో స్టీరింగ్ పట్టుకోవడం అత్యంత ప్రమాదకరమని దోర్నాల ఎస్సై వి.మహేష్ హెచ్చరించారు. జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు డ్రైవర్లకు రోడ్డు భద్రత అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. హైవేలలో రోడ్డు ప్రమాదాలకు కారణం నిద్ర మత్తులో డ్రైవింగ్ చేయడమేనని, నిద్ర మత్తు వలన త్వరగా స్పందించడం ఆలస్యమై ప్రమాదాలకు దారి తీస్తుందన్నారు. మీతో పాటు ఇతర ప్రయాణికులకు, పాదచారులకు ప్రాణాలకు ముప్పు అన్నారు. ప్రయాణాలు మొదలుపెట్టే ముందు సరిపోయే నిద్ర తప్పనిసరిగా తీసుకోండి, దీర్ఘ ప్రయాణాలతో ప్రతి రెండు గంటలకు ఒక సారి బ్రేక్ తీసుకోండి, వీలైతే మరొకరు మార్చి డ్రైవ్ చేయడం మంచిది. డ్రైవింగ్ చేసే ప్రతి ఒక్కరూ మోటార్ వెహికల్ చట్టం రూల్స్ పాటించాల్సిందేనన్నారు. డ్రైవింగ్ చేస్తున్నప్పుడు క్షణం నిర్లక్ష్యమే ప్రమాదానికి కారణమవుతుందని తెలిపారు. రాత్రి వేళలో అలసటలో వాహనం నడపటం ప్రమాదం వైపు నేరుగా తీసుకెళ్తుందని చెప్పారు. వేగం తగ్గిస్తే ప్రాణాలు కాపాడవచ్చుని, నిబంధలో ఉన్న మేరకు నడుపుకోవచ్చని అతి వేగం పరమ ప్రమాదం నడుపుము నెమ్మదిగా అంటూ డ్రైవర్లకు సూచనలు చేశారు. ప్రమాదాలు తగ్గించడానికి డ్రైవింగ్ చేసే ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని ఎస్సై వి.మహేష్ సూచించారు.

## జాతీయ స్థాయి పోటీలలో తలపడాలన్న జడ్పీ బాలికోన్నత పాఠశాల పీఈటీ



**వేటపాలెం, నవంబర్ 22, ప్రభాతవార్త**

విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో రాష్ట్ర స్థాయి సివిల్ పోటీలలో వేటపాలెం బాలికోన్నత పాఠశాలకు చెందిన పీఈటీ జరుబుల శ్రావణి అత్యుత్తమ ప్రతిభ కనపరిచి జాతీయస్థాయి కబడ్డీ, వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు దేవరకొండ సరోజిని శనివారం తెలియజేశారు. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో నవంబర్ 20, 21వ తేదీలలో విజయవాడ ఇంజనీర్ గాంధీ మున్సిపల్ స్టేడియంలో సివిల్ సర్వీసెస్ గేమ్స్ నిర్వహించిన ఆటలలో ప్రతిభ కనపరిచిన శ్రావణి త్వరలో జరగబోవు సివిల్ సర్వీసెస్ గేమ్స్‌లో ఆంధ్రప్రదేశ్ తరుపున జాతీయ స్థాయి కబడ్డీ, వాలీబాల్ పోటీలలో పాల్గొంటారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

## అన్నదానం



**చీరాల, నవంబర్ 22, ప్రభాతవార్త**

మనిషి అన్నదానంతోనే సంతృప్తి చెందుతాడని బట్ట మోహన్‌రావు చారిటబుల్ ట్రస్టు చైర్మన్ మోహన్‌రావు తెలిపారు. శనివారం మండలంలోని దేవాంగపురి పంచాయతీలో గల గంగా భ్రమరాంబ సమేత నాగలింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో వీరన్నపాలెం గ్రామస్తులు చిన్నం నరసింహారావు నాలుగో వర్ధంతి సందర్భంగా వారి భార్య వెంకటగిరిజ, కుమార్తె అరుణకుమారి ఆర్థిక సహాయంతో 70 మందికి అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. నరసింహారావు ఆత్మకు శాంతి కలగాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో వ్యాపారస్తులు బి.సాంబశివరావు, ట్రస్టు సభ్యులు గుత్తి పరంజ్యోతి, సుబ్రమ్మణ్యం పేదలు పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయిలో సమస్యలు తెలుసుకోవాలి

## - టీడీపీ మండల అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి



**హనుమంతునిపాడు, నవంబర్ 22, ప్రభాతవార్త**

స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశానుసారం శనివారం మండలంలోని వాలిచర్ల, వీర రామాపురం గ్రామాలలో మండల మహిళ అధ్యక్షురాలు అన్నమాటి సుబ్బలక్ష్మీ ఆధ్వర్యంలో ఆయా గ్రామపార్టీల అధ్యక్షులు ఉప్పుటూరి శ్రీనివాసులు, ఆలా బసవయ్య అధ్యక్షతన కేఎస్ఎస్ మహిళ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా టీడీపీ మండల అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ కేఎస్ఎస్ సభ్యులుగా నియమితులైన మహిళా కార్యకర్తలు క్షేత్ర స్థాయిలో పర్యటించి ప్రతి ఇంటికి వెళ్లి వారి సమస్యలు అడిగి తెలుసుకుని ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఇంకా అందని వారిని గుర్తించి, అందేలా చర్యలు తీసుకోవాలని అలాగే రాబోయే స్థానిక ఎన్నికల్లో పార్టీ గెలుపుకు కృషి చేయాలని తెలియజేశారు. ఈ సందర్భంగా మండల మహిళ అధ్యక్షురాలుగా నూతనంగా ఎన్నికైన అన్నమాటి సుబ్బలక్ష్మీకి వివిధ హోదాల్లో మహిళలు, కార్యకర్తలు, ఆయా గ్రామ ప్రజలు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల ఉపాధ్యక్షులు కోటపాటి శేషయ్య, టీడీపీ మండల యూనిట్ కన్వీనర్ దేవిరెడ్డి రాజారామిరెడ్డి, కార్యనిర్వహక కార్యదర్శి చీకటి వెంకట సుబ్బయ్య, మహిళలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీలో సిబ్బందికి తెలియకుండా బయటకు వచ్చిన బాలిక తిరిగి పాఠశాలకు పంపిన పోలీసులు

**సీఎస్‌పురం, నవంబర్ 22, ప్రభాతవార్త**

స్థానిక కేజీబీవీలో సిబ్బందికి తెలియకుండా ఓ బాలిక బయటకు రాగా పోలీసులు ఆ బాలికను తిరిగి పాఠశాలకు చేర్చిన సంఘటన శనివారం సీఎస్‌పురంలో జరిగింది. ఒంగోలుకు చెందిన కీర్తన అనే బాలిక దానికి కేజీబీవీలు 9వ తరగతి చదువుతుంది. ఈ బాలిక శనివారం కేజీబీవీ సిబ్బందికి తెలియకుండా పాఠశాల నుంచి బయటకు వచ్చేసింది. దీనిని గమనించిన వెంకటరెడ్డి అనే స్థానికుడు ఆ బాలికను పాఠశాలకు పంపించేందుకు ప్రయత్నించారు. దీంతో ఆ బాలిక పరిగెత్తుకుంటూ అక్కడి నుంచి వెళ్ళిపోయింది. దీంతో సందేహం వచ్చిన వెంకటరెడ్డి ఆ బాలికను వెతుక్కుంటూ వెళ్లి పామూరు రోడ్డులో ఆ బాలికను పట్టుకుని పోలీసులకు అప్పగించారు. దీంతో స్థానిక పోలీసులు ఆ బాలిక తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చి ఆ బాలికకు నచ్చచెప్పి తిరిగి పాఠశాలకు పంపించారు.

## పదో తరగతిలోని అన్ని పాఠ్యాంశాలలో సిలబస్ పూర్తి చేయాలి

### - ఎంఈఓ - 2 బరిగే నరసింహారావు



**కొనకనమిట్ల, నవంబర్ 22, ప్రభాతవార్త**

పదో తరగతిలో అన్ని పాఠ్యాంశాలలో సిలబస్ పూర్తి చేయాలని, నూరు రోజులు స్టడీ అవర్స్ యాక్షన్ ప్లాన్ తయారు చేసుకోవాలని మండల విద్యాశాఖాధికారి-2 బరిగే నరసింహారావు అన్నారు. శనివారం మండల స్థాయిలో గొట్లగట్టు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వేదికగా మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల తెలుగు, ఇంగ్లీష్, హిందీ, మ్యాథ్స్, ఫిజికల్ సైన్స్, బయాలజీ, సోషల్, ఫిజికల్ ఎడ్యుకేషన్ ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులతో క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశం కాంప్లెక్స్ చైర్మన్ ఆదినారాయణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి నోడల్ ఆఫీసర్ ఎంఈఓ-2 వ్యవహరించి మాట్లాడారు. పాఠ్యాంశాల వారీగా ఉపాధ్యాయుల సమావేశంలో ఆయా పాఠ్యాంశాల మోడల్ లైసెన్స్ రిసోర్స్ పర్సన్స్‌లతో నిర్వహించారు. సబ్జెక్టు ఉపాధ్యాయులను ఉద్దేశించి అన్ని పాఠశాలలో మండల అకాడమిక్ ఫోరంతో తనిఖీ నిర్వహించడం జరుగుతుందని, విద్యార్థుల గైర్హాజరు, విద్యార్థుల అసెస్మెంట్, టీచర్ హ్యాండ్ బుక్స్, పదో తరగతి విద్యార్థుల కొరకు 100 రోజుల స్టడీ అవర్స్ యాక్షన్ ప్లాన్ నిర్వహణను తయారు చేసుకోవాలని ఎంఈఓ నరసింహారావు సూచించారు. ఆయా తరగతుల వారీగా సబ్జెక్టుల వారీగా సిలబస్ పూర్తి చేయాలని, డిసెంబర్ 5న నిర్వహించే మెగా పేరెంట్స్ సమావేశం హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డ్స్, మధ్యాహ్నం భోజనం తనిఖీ, రికార్డ్స్ నిర్వహణ, విద్యాభివృద్ధిలో విద్యార్థుల ప్రావీణ్యత పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. కావున అన్ని సబ్జెక్టుల ఉపాధ్యాయులందరూ తమతమ పాఠశాలలో సిద్ధంగా ఉండాలని కోరారు. ఈ క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశంలో వెలుగొండ గురుకులం ప్రిన్సిపాల్ షేక్ ఇబ్రహీం, కేజీబీవీ గొట్లగట్టు ప్రిన్సిపాల్ సురేఖ, మండలఅకాడమిక్ ఫోరంసభ్యులు మండ్లరామాంజనేయులు, వెంకటేశ్వర్లు, మురళి, గీత, తిరుపత, శ్రీనివాసరావు, మండలంలోని అన్నిపాఠ్యాంశాల ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వైభవోపేతంగా అష్ట కాలభైరవ హవనం...

## - అందరు సుభీక్షంగా ఉండాలి ...

### - బ్రహ్మశ్రీ మఠంపల్లి దక్షిణామూర్తి



**ఒంగోలు/కాశీ. ప్రభాతవార్త**

భూకైలాస క్షేత్రం వారణాసిలో రుద్ర సహిత అష్ట కాలభైరవ హవనం అత్యంత వైభవోపేతంగా జరిగింది. ప్రముఖ వేదపండితులు మఠంపల్లి దక్షిణామూర్తి ఆధ్వర్యంలో ఈమని రామావధాని, బనారస్ వేదిక విశ్వవిద్యాలయంలో అభ్యసించిన స్మార్త వేద పండితులు ఈ హోమ క్రతువులు చేశారు. తొలుత బటుక భైరవ, కాలభైరవ, ఇత్యాది అష్టభైరవుల హవనం చేశారు. అనంతరం రుద్ర హోమం చేశారు. ప్రత్యేక పూజాది క్రతువులను వేద పండితులు నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా వేద పండితులు దక్షిణామూర్తి మాట్లాడుతూ ఇటువంటి అష్ట భైరవ హవనం చేయడం సమాజానికి ఎంతో మంగళ ప్రదం అన్నారు. పూర్వం రాజ్యంలో దురభిక్ష్యం తాండవించినప్పుడు కానీ శత్రువులు దండయాత్ర చేసే టప్పుడో ప్రజారక్షణ, రాజ్య రక్షణ కొరకు రాజులు పండితుల చేత హవనాలు నిర్వహించేవారాని ఇతి హాసాలు చేపితున్నాయాన్నారు. నేడు కూడా ఇటువంటి యాగాదులు నిర్వహించడం వలన ఉగ్రవాదుల దాడుల నుంచి ప్రజల ప్రాణాలు ఆ అష్ట భైరవులు రక్షిస్తారని అన్నారు. అలాగే పారిశ్రామిక ప్రాంతల్లో కార్మిక రక్షణ కలుగుతుందన్నారు. రుద్రాంశ అయిన భైరవుల హవనం చేయడం వలన శత్రువుల పై విజయం సాధించ వచ్చునన్నారు. పైగా పరమ శివుడు కొలువై ఉన్న కాశీ క్షేత్రంలో అష్ట భైరవ హవనం చేయడం ఎంతో శక్తివంతం అన్నారు. ఇత్యాది హవనాలు వారణాసి క్షేత్రంలో చేయించిన యజ్ఞ కర్తలకు ఆ దేవ దేవుడు ఆశీస్సులు ఎల్ల వెళ్లలా ఉంటాయనడంలో ఎటువంటి సందేహం లేదని వక్కాణించ్చారు. సంతోషదాయకం....ఇటువంటి హవనాది క్రతువులు చేసుకోవడానికి కాశీక్షేత్రంలోని ఆంధ్రాశ్రమంలో అవకాశం ఇవ్వడం



ఎంతో సంతోషదాయకం అని హవన కర్తలు, వేద పండితులు దక్షిణామూర్తి అన్నారు. నిత్య నారాయణ సేవ .. ఆశ్రమ మేనేజింగ్ ట్రస్టి వేమూరి సుందరశాస్త్రి మాట్లాడుతూ ఆంధ్రాశ్రమం లో నిత్యం నారాయణ సేవ, యతి సేవ కార్యక్రమాలు నిర్వహిస్తుంటామని, అలాగే హవనాది క్రతువులు, ఆశ్రమం లో కొలువైనున్న శ్రీ గంగా అన్నపూర్ణ సమేత మానసే శ్వర స్వామికి నిత్య అభిషేకాది క్రతువులు వేద పండితుల చేత చేయిస్తూ భక్తులకు పంచామృత, తీర్ధాదులు ఇస్తున్నట్లు తెలిపారు. భక్తుల సహకారంతో యాగాది కార్యక్రమాలు కూడా చేయిస్తున్నట్లు చెప్పారు. అనంతరం హవన కర్తల చేత వేద పండితులు పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించారు. తీర్ధ ప్రసాద వినియోగం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ ఫార్మా కంపెని ప్రతినిధులు చెన్నారెడ్డి శ్రీనివాసరావు, వేణుగోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

23-11Pg5 9_23-11Pg5.qxd 22/Nov/25 10:42 PM Page 1



# క'ర్నాటకం'లో కొత్త సమీకరణాలు!

## దళిత సీనియర్ నేతకు సిఎం పదవి?

## మరోసారి ఢిల్లీకి డికెవర్గం



**బెంగళూరు, నవంబరు 22:** కర్ణాటక కాంగ్రెస్‌లో ముఖ్యమంత్రి పదవి కోసం జరుగుతున్న అంతర్గత పోరు మరింత ముదిరింది. సీఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ మధ్య ఆధిపత్య పోరు తారాస్థాయికి చేరడంతో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. ఎవరికివారు మంకుపట్టుతో ఉంటే సీనియర్ దళిత ఎమ్మెల్యేను సీఎం చేయాలని ప్రతిపాదించారు. ఈరేసులో మొట్టమొదటగా వచ్చేది కర్ణాటక హోంమంత్రి పరమేశ్వర రేసులో ముందుంటారు. తాజాగా డీకే శివకుమార్ వర్గం ఢిల్లీలో పాగా వేయగా, ముఖ్యమంత్రి సిద్ధరామయ్య వర్గం బెంగళూరులో ప్రతివ్యూహాలకు పదును పెడుతోంది. సీఎం పదవి మార్పు కోసం ఒత్తిడి పెంచే వ్యూహంలో భాగంగా, డీకే శివకుమార్ మద్దతుదారులుగా ఉన్న 10 మందికి పైగా ఎమ్మెల్యేలు గత రెండు రోజులుగా ఢిల్లీలో మకాం వేశారు. త్వరలోనే మరో ఎమ్మెల్యేల బృందం కూడా ఢిల్లీకి బయలుదేరనున్నట్లు తెలుస్తోంది. ఈ పరిణామాలతో అప్రమత్తమైన సిద్ధరామయ్య వర్గం, డీకే దూకుడుకు కళ్లెం వేసేందుకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. ఇటీవల ఢిల్లీలో కాంగ్రెస్ అధిష్ఠానంతో భేటీ అయిన సిద్ధరామయ్య, డీకే శివకుమార్‌కు చెక్ పెట్టేందుకు రాష్ట్రంలో మరో ఇద్దరు డిప్యూటీ సీఎంలను నియమించాలని ప్రతిపాదించినట్లు సమాచారం. ఇది డీకే శివకుమార్ ప్రాబల్యాన్ని తగ్గించే ఎత్తుగడగా రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. మరోవైపు, బెంగళూరులో సిద్ధరామయ్యకు విధేయులైన సీనియర్ మంత్రులు కేఎన్ రాజన్న, వెంకటేశ్, డాక్టర్ జి.పరమేశ్వర, హెచ్‌సీ మహదేవప్ప తదితరులు మంత్రి సతీశ్ జార్కిహోళి నివాసంలో విందు సమావేశం నిర్వహించడం తీవ్ర చర్చనీయాంశమైంది. డీకే వర్గం ఢిల్లీలో చేస్తున్న ఒత్తిడిని ఎలా ఎదుర్కోవాలనే దానిపై ప్రధానంగా చర్చించినట్లు తెలుస్తోంది. పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘిస్తున్నారని, ఈ విషయాన్ని అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్లాలని మంత్రులు నిర్ణయించారు. ఒకవేళ అధిష్ఠానం అధికార మార్పిడి వైపు మొగ్గుచూపితే, ముఖ్యమంత్రి పదవి డీకే శివకుమార్‌కు కాకుండా దళిత నేతకు ఇవ్వాలని వారు ఏకగ్రీవంగా తీర్మానించినట్లు తెలుస్తోంది. ఇదే సమయంలో దళిత నేతలు కూడా ప్రత్యేకంగా సమావేశం కావడం ఈ వాదనకు బలం చేకూరుస్తోంది. మొత్తం మీద, విందు రాజకీయాలు, వర్గ సమీకరణాలతో కర్ణాటక కాంగ్రెస్‌లో పోరు తీవ్రస్థాయికి చేరింది. ప్రస్తుతం రెండు వర్గాలు అధిష్ఠానం నిర్ణయం కోసం వేచిచూస్తున్నాయి. రాబోయే కొన్ని రోజులు కర్ణాటక రాజకీయాలకు అత్యంత కీలకం కానున్నాయి.



# ట్రంప్ శాంతిప్రతిపాదనకు పుతిన్ అంగీకారం

**మాస్కో, నవంబరు 22:** రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ముగింపు దిశగా కీలక పరిణామం చోటుచేసుకుంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతిపాదించిన 28అంశాల శాంతి ప్రణాళికకు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ సూత్రప్రాయంగా అంగీకారం తెలిపారు. 2022 నుంచి కొనసాగుతున్న ఈ భీకర యుద్ధానికి ఒక తుది పరిష్కారం కనుగొనడానికి ఈ ప్రణాళికను ప్రాతిపదికగా తీసుకోవచ్చని అన్నారు. ప్రభుత్వ టివిలో చేసిన ప్రసంగంలో పుతిన్ ఈ విషయం వెల్లడించారు. అమెరికా నుంచి తమకు ప్రతిపాదన అందిన విషయాన్ని ధ్రువీకరించారు. తుది శాంతియుత పరిష్కారానికి దీనిని ఆధారంగా ఉపయోగించుకోవచ్చని నేను నమ్ముతున్నానని పుతిన్ పేర్కొన్నారు. అలాస్కాలోని యాంకరేజ్‌లో జరిగిన చర్చల సందర్భంగా అమెరికా వైపు నుంచి కొన్ని సర్దుబాట్లు, సౌలభ్యం చూపాలని కోరినట్లు పుతిన్ తెలిపారు. కొన్ని క్లిష్టమైన సమస్యలు ఉన్నప్పటికీ రష్యా ఈ ప్రతిపాదనకు అంగీకరించిందని ఆయన వివరించారు. అదే సమయంలో ఈ ప్రతిపాదనను ఉక్రెయిన్ తిరస్కరిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని పుతిన్ హెచ్చరించారు. ఒకవేళ కీవ్ అధ్యక్షుడు జెలెన్స్కీ ఈ ప్రతిపాదనను తిరస్కరిస్తే గతంలో కుపియాన్స్క్‌లో జరిగిన పరిణామాలే యుద్ధరంగంలోని ఇతర కీలక ప్రాంతాల్లోనూ పునరావృతం అవుతాయి. మొత్తం మీద ఈ పరిస్థితి మాకు ఆమోదయోగ్యమేనని ఆయన స్పష్టం చేశారు. మరోవైపు, ఈ శాంతి ప్రణాళిక రష్యా డిమాండ్లకు అనుకూలంగా ఉందని భావిస్తున్న ఉక్రెయిన్ తీవ్ర సందిగ్ధంలో పడింది.

దీనిపై జెలెన్స్కీ మాట్లాడుతూ ఇప్పుడు ఉక్రెయిన్ ముందు చాలా కఠినమైన ఎంపిక ఉంది. ఆత్మగౌరవాన్ని వదులుకోవడమా? లేక ఒక ప్రధాన భాగస్వామి మద్దతును కోల్పోవడమా? అనేది తేల్చుకోవాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే, నిజమైన, గౌరవప్రదమైన శాంతిని అందించే ప్రణాళిక కోసం తాము ఎదురుచూస్తున్నామని, ట్రంప్ బృందం ప్రయత్నాలను గౌరవిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ శాంతి ప్రణాళికను అంగీకరించేందుకు ఉక్రెయిన్‌కు వచ్చే గురువారం వరకు ట్రంప్ గడువు విధించారు.



## దుబాయ్ ఎయిర్‌షోలో వింగ్‌కమాండర్ మృతి

## ఘటన చూస్తూ హతాశుడైన అతని తండ్రి!

**న్యూఢిల్లీ, నవంబరు 22:** భారత వైమానిక దళానికి చెందిన తేజస్ యుద్ధవిమానం దుబాయ్ ఎయిర్‌షోలో కూలిపోవడంతో వింగ్‌కమాండర్ నమాంశ్ స్యాల్ ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. కుమారుడు పాల్గొన్న ఎయిర్‌షో వీడియోలను నమాంశ్ తండ్రి ఆసక్తిగా చూస్తోన్న సమయంలో ఈ షాకింగ్ ఘటన జరిగింది. ఆ దృశ్యాల ద్వారానే కుమారుడి మరణవార్తను తెలుసుకుని ఆ తండ్రి హతాశులయ్యారు. నమాంశ్ తండ్రి జగన్నాథ్ స్యాల్ హిమాచల్ ప్రదేశ్‌లో కాంగ్రా పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పనిచేసి, పదవీ విరమణ పొందారు. నమాంశ్ దుబాయ్ ఎయిర్‌షోలో తేజస్ యుద్ధవిమానాన్ని నడుపుతుండటంతో ఆ దృశ్యాలను యూట్యూబ్‌లో చూస్తున్నారు. అప్పుడే విమానం కుప్పకూలిపోవడం ఆయన కంటపడింది. దాంతో వెంటనే తన కోడలికి ఫోన్ చేశారు. ఆమె కూడా వైమానిక దళంలో వింగ్ కమాండర్‌గా ఉన్నారు. ఆ తర్వాత కొద్దిసేపటికే కొందరు అధికారులు జగన్నాథ్ ఇంటికి వచ్చారు. దాంతో తన కుమారుడికి ఏదో చెడు జరిగిందని ఆయన మనసు కీడు శంకించింది. కానీ అప్పటికే అంతా జరిగిపోయిందని ఆయన కన్నీరుమున్నీరయ్యారు. కుమారుడి మృతదేహం భారత్‌కు ఎప్పుడు తీసుకువస్తారనే దానిపై ఆ అధికారులు స్పష్టత ఇవ్వలేదని, అక్కడ అధికారిక ప్రక్రియలు పూర్తిచేసేందుకు రెండు రోజుల సమయం పట్టవచ్చని ఆయన విలపించారు. ఎయిర్‌షోలో తన విన్యాసాలను టివి, యూట్యూబ్‌లో చూడమని వెళ్లేముందు నమాంశ్ చెప్పాడని గుర్తుచేసుకున్నారు. నమాంశ్ తెలివైనవాడు. తన ఆలోచనలు ఎప్పుడూ గొప్పగా ఉండేవి. హిమాచల్ ప్రదేశ్‌లోని ఆర్మీ పబ్లిక్ స్కూల్, సైనిక్ స్కూల్‌లో చదువుకున్నాడు. 2009లో ఎన్‌డిఎ పరీక్షలను క్లియర్‌చేసి విధుల్లో చేరాడు. నమాంశ్ భార్య ప్రస్తుతం కోల్‌కతాలో శిక్షణ పొందుతున్నారు. దుబాయ్ ఎయిర్‌షోలో నేల నుంచి తక్కువ ఎత్తులో విన్యాసాలు చేస్తున్న సమయంలో ఈ ప్రమాదం జరిగింది.

# 'ఓట్ చోరీ'పై కాంగ్రెస్ భారీ ర్యాలీ

## వచ్చే 14న ఢిల్లీ రామ్‌లీలా మైదానంలో నిర్వహణ



**న్యూఢిల్లీ, నవంబరు 22:** ఎన్నికలు ఏవైనా ఓట్ల చోరీతోనే బిజెపి అధికారంలోకి వస్తోందని, ప్రజాస్వామ్య వ్యవస్థను పరిహసిస్తోందని కొద్దికాలంగా ఎడతెగని విమర్శలు కురిపిస్తున్న కాంగ్రెస్ పార్టీ తన వాదనను మరింత ముందుకు తీసుకువెళ్లేందుకు పట్టుదలగా ఉంది. ఇందులో భాగంగా 'ఓట్ చోరీ'కి వ్యతిరేకంగా దేశ రాజధాని ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో డిసెంబరు 14న భారీ ర్యాలీ నిర్వహించనుంది. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సంతకాల సేకరణను ఈ సభలో హైలైట్ చేయనుంది. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్‌గాంధీ ఈ ర్యాలీలో పాల్గొంటారు. ఓటు దొంగల కబంధ హస్తాల నుంచి భారతదేశ ప్రజాస్వామ్యాన్ని విడిపించేందుకు జరుపుతున్న పోరాటానికి ఇది ఆరంభమని కాంగ్రెస్ చెబుతోంది. కాంగ్రెస్ 'మహా ర్యాలీ' వివరాలను పార్టీ ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ వివరిస్తూ, వచ్చే నెల 14వ తేదీ మధ్యాహ్నం 1.30 గంటలకు ర్యాలీ ప్రారంభమవుతుందని చెప్పారు. ప్రస్తుత తరుణంలో ప్రజాస్వామ్యాన్ని కమ్మేస్తున్న అతిపెద్ద ప్రమాదం ఓట్ చోరీ అని, దేశ రాజ్యాంగాన్ని ధ్వంసం చేసేందుకు జరుగుతున్న ప్రయత్నాలకు వ్యతిరేకంగా రామ్‌లీలా నుంచి గట్టి సందేశాన్ని ప్రజల్లోకి పంపుతామని తెలిపారు.

'బోగస్ ఓట్లను చేర్చడం, విపక్ష అనుకూల ఓటర్లను తొలగించడం, పెద్ద ఎత్తున ఎన్నికల జాబితాల్లో అవకతవకలకు పాల్పడటం వంటి దుష్ట పన్నాగాలకు బిజెపి-ఇసిఐ పాల్పడుతున్నాయి. వీటికి వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా కోట్లాది మంది సంతకాలు మాకు అందాయి. నిబంధనలను ఇసిఐ ఏ విధంగా తుంగలో తొక్కుతోందో, ఎంసిసి ఉల్లంఘనలను బేఖాతరు చేస్తోందో, పట్టపగలే డబ్బులు పంచుతూ బిజెపి రిగ్గింగ్‌కు పాల్పడుతుంటే ఏవిధంగా సహకరిస్తోందో ప్రజలందరికీ తెలుసు' అని కెసి వేణుగోపాల్ విమర్శించారు.

నిష్పాక్షికంగా వ్యవహరించాల్సిన ఎన్నికల కమిషన్ ఇప్పుడు వివక్షాపూరితంగా వ్యవహరిస్తూ ఎన్నికల వ్యవస్థను కళ్ల ముందే ధ్వంసం చేస్తుంటే తాము చూస్తూ ఊరుకోలేమని చెప్పారు. బీహార్ ఎన్నికల ఫలితాల తర్వాత జరిపిన సమీక్షా సమావేశంలో ఓట్ చోరీకి వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించాలనే నిర్ణయం కాంగ్రెస్ పార్టీ తీసుకుందన్నారు. బీహార్ ఫలితాలకు ఓట్ చోరీనే కారణమన్నారు. ఇందుకు ప్రధాని, హోం మంత్రి, ఎన్నికల కమిషన్ కలిసి భారీ వ్యూహం పన్నాయని ఆరోపించారు.

కాగా, ఓట్ చోరీపై రాహుల్‌గాంధీ గత ఆగస్టులో ఏర్పాటు చేసిన మీడియా సమావేశానంతరం కాంగ్రెస్ పార్టీ సెప్టెంబరు నుంచి సంతకాల ఉద్యమం ప్రారంభించింది. కర్ణాటక కాంగ్రెస్ 1.12 కోట్ల సంతకాలు సేకరించగా, పంజాబ్ యూనిట్ 27 లక్షల సంతకాలను సేకరించి పార్టీ అధిష్ఠానానికి అందజేసింది. ఇతర రాష్ట్రాల్లో సైతం కాంగ్రెస్ విభాగాలు సంతకాల సేకరణ జరిపాయి.

## నోబెల్‌పురస్కారం అందుకోవాలన్నా అన్నీ సమస్యలే..



**కారకాస్, నవంబరు 22:** వెనెజులా ప్రతిపక్ష నేత మరియా కోరీనా మచాడోను ఈ ఏడాది ప్రతిష్ఠాత్మక బహుమతి నోబెల్ శాంతి పురస్కారం వరించిన సంగతి తెలిసిందే. ఈ పురస్కారాన్ని అందుకోవడంలో మరియా కొత్త చిక్కులను ఎదుర్కొంటున్నారు. నోబెల్ పురస్కారాలను డిసెంబర్ 10న నార్వేలోని ఓస్లోలో ప్రధానం చేయనున్నారు. ఈ వేడుకకు హాజరయ్యే విషయంలో మరియాకు ఇబ్బందులు తప్పడంలేదు. వెనెజులా ప్రభుత్వ ఆంక్షల కారణంగా ప్రస్తుతం ఆమె అజ్ఞాతంలో ఉన్నారు. నోబెల్ అందుకోవడానికి నార్వేకు వెళితే మరియాను పరారీలో ఉన్న నేరస్థురాలిగా ప్రకటిస్తామని తాజాగా వెనెజువెలా అటార్నీ జనరల్ ప్రకటించారు. దేశాధ్యక్షుడిపై ప్రజల్లో విద్వేషాన్ని ప్రేరేపించడం, ప్రభుత్వంపై కుట్ర, ఉగ్రవాదం సహా పలు ఆరోపణలు మరియాపై ఉన్నాయి.

## జి20 సమ్మిట్‌లో ప్రధాని మోడీ, ఇటలీ ప్రధాని మెలోనీ



**న్యూఢిల్లీ, నవంబరు 22:** భారత్, ఇటలీ ప్రధానులు నరేంద్రమోడీ, జార్జియా మెలోనీ మంచి స్నేహితులు. అంతర్జాతీయ వేదికలపై వారిద్దరూ కలుసుకొన్నప్పుడు ఒకరినొకరు ఆత్మీకంగా పలకరించుకుంటుంటారు. ఆయా సందర్భాలకు సంబంధించిన దృశ్యాలు మెలోనీ పేరుతో వైరల్ అవుతుంటాయి. దక్షిణాఫ్రికాలోని జొహెన్నెస్‌బర్గ్‌లో శనివారం జరిగిన జి20 దేశాల 20వ శిఖరాగ్ర సదస్సుకు ప్రపంచ దేశాల అధినేతలు హాజరయ్యారు. సమావేశంలో పాల్గొనడానికి ముందు మోడీ, మెలోనీ ఎదురుపడడంతో వారు చిరునవ్వులు చిందిస్తూ ఆత్మీయంగా పలకరించుకున్నారు. 2023 డిసెంబర్‌లో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లోని దుబాయ్ వేదికగా జరిగిన 'కాప్28' సదస్సు సందర్భంగా మొదటిసారి మోడీ, మెలోనీ సెల్ఫీ వైరల్ అయింది. మోడీతో తీసుకున్న స్వీయ చిత్రాన్ని మెలోనీ ఎక్స్‌లో షేర్ చేశారు. సదస్సుకు ముందు దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రమఫోసా చేతులు జోడించి మోడీకి నమస్కరిస్తూ స్వాగతం పలికారు. జి7 సదస్సులో భాగంగా ప్రధాని మోడీ వరుస ద్వైపాక్షిక భేటీలతో బిజీబిజీగా గడిపారు. చైనా, ఇటలీ, బ్రిటన్, ఫ్రాన్స్, కెనడా, జర్మనీ, జపాన్, ఆస్ట్రేలియా సహా పలు దేశాల అధినేతలతో విడివిడిగా సమావేశమయ్యారు. మోడీ ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ ఆల్బనీస్‌తో రక్షణ, అణుఇంధనం సహా పలు రంగాల్లో పరస్పర సహకారం పెంపుపై చర్చించినట్లు విదేశాంగ శాఖ వెల్లడించింది.

# పాక్‌లో మనీలాండరింగ్ అవినీతి ఎక్కువే..

## ఐఎంఎఫ్ సంచలన నివేదిక విడుదల



**కరాచి, నవంబరు 22:** పాకిస్థాన్‌లో అవినీతి సంబంధిత మనీ లాండరింగ్ ప్రమాదం అత్యంత తీవ్ర స్థాయిలో ఉందని అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) హెచ్చరించింది. దేశంలో జవాబుదారీతనం బలహీనంగా ఉండటం, దర్యాప్తు సంస్థల పనిలో తరచూ రాజకీయ జోక్యం జరగడమే ఈ దుస్థితికి ప్రధాన కారణాలని స్పష్టం చేసింది. ఈ మేరకు పాకిస్థాన్ ఆర్థిక మంత్రిత్వ శాఖ నవంబర్ 19న విడుదల చేసిన గవర్నెన్స్ అండ్ కరప్షన్ డయాగ్నస్టిక్ నివేదికలో ఐఎంఎఫ్ వెల్లడించింది. ఐఎంఎఫ్ నివేదిక ప్రకారం, బ్యాంకింగ్, రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగం, ప్రభుత్వ కొనుగోళ్లు వంటివి మనీ లాండరింగ్‌కు అత్యంత ప్రమాదకర రంగాలుగా ఉన్నాయి. ముఖ్యంగా రాజకీయ పలుకుబడి ఉన్న వ్యక్తులతో ముడిపడిన కార్యకలాపాల్లో ఈ ప్రమాదం మరింత ఎక్కువగా ఉందని తెలిపింది. డొల్ల కంపెనీలు, కార్పొరేట్ వ్యవస్థల దుర్వినియోగం, అనధికారిక నగదు బదిలీ మార్గాల ద్వారా అవినీతి సొమ్మును దాస్తున్నారని వివరించింది. న్యాయవ్యవస్థలో జాప్యం, సుదీర్ఘ విచారణలు, తక్కువ శిక్షల రేటు వల్ల మనీ లాండరింగ్ నిరోధక చట్టాల అమలు నీరుగారిపోతోందని అభిప్రాయపడింది. అయితే, దేశంలో మారుతున్న పరిస్థితులను కూడా ఐఎంఎఫ్ ప్రస్తావించింది. పాక్ జనాభాలో 60 శాతానికి పైగా 30 ఏళ్లలోపు యువతే ఉండటం, వారు అవినీతిని ఏమాత్రం సహించకపోవడంతో జవాబుదారీతనం కోసం డిమాండ్ పెరుగుతోందని పేర్కొంది. ఈ ఒత్తిడి కారణంగా రాజకీయ నాయకులు కూడా అవినీతిని అరికట్టాల్సిన అవసరాన్ని గుర్తిస్తున్నారని తెలిపింది. పాకిస్థాన్‌లోని నేషనల్ అకౌంటబిలిటీ బ్యూరో వంటి దర్యాప్తు సంస్థల పనితీరులో తీవ్ర లోపాలు ఉన్నాయని ఐఎంఎఫ్ ఎత్తిచూపింది. అవినీతి ఫిర్యాదులపై అధికారిక విచారణ ప్రారంభించడానికే సుమారు నాలుగు నెలల సమయం పడుతోందని, చాలా ఫిర్యాదులు మధ్యలోనే ఆగిపోతున్నాయని తెలిపింది. 2023-24లో 17 బ్యాంకులపై రూ.944 మిలియన్ల జరిమానాలు విధించినప్పటికీ, రాజకీయ సంబంధాలున్న కేసుల్లో దర్యాప్తు పక్షపాతంగా జరుగుతోందనే ఆందోళనలు ఉన్నాయని ఐఎంఎఫ్ స్పష్టం చేసింది. దర్యాప్తు సంస్థల మధ్య సమన్వయ లోపం, పారదర్శకత లేకపోవడం వ్యవస్థపై ప్రజల నమ్మకాన్ని దెబ్బతీస్తున్నాయని పేర్కొంది.

## సంక్షిప్తంగా..

### అణుదాడిని తట్టుకునే ఫ్లోటింగ్ ఐలాండ్ నిర్మిస్తున్న చైనా



**బీజింగ్, నవంబరు 22:** అణ్వస్త్ర దాడిని తట్టుకుని నిలిచే తేలియాడే కృత్రిమ దీవిని చైనా నిర్మిస్తున్నట్లు తెలుస్తున్నది. దీనిని మెగా సైన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అని చైనా ప్రభుత్వ పరిశోధకులు చెపుతున్నారు. ఈ 78,000 టన్నుల బరువైన సెమీ సబ్‌మెర్సిబుల్ ట్విన్ హల్ ప్లాట్‌ఫామ్ ప్రపంచంలో మొదటి సంచార, స్వయం సమృద్ధ కృత్రిమ దీవి. ఈ ప్రాజెక్టు సారథి, అకడమీషియన్ లిన్ ఝోంగ్‌కిన్ మాట్లాడుతూ, 2028 నాటికి ఈ ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తి చేయాలని కాలంతో పరుగులు పెడుతున్నామన్నారు. దీనిలో 238 మంది 4 నెలలపాటు బస చేయగలరు. విధ్వంసకరమైన ప్రకంపణలను తట్టుకునేలా మెటా మెటీరియల్ శాండ్‌విచ్ ప్యానెల్స్‌తో దీనిని రూపొందిస్తారు. దీనిలో అత్యవసర విద్యుత్, కమ్యూనికేషన్స్, నేవిగేషన్ కంట్రోల్ వంటివి ఉంటాయి.


### జీన్స్‌తో వచ్చి ప్రమాణ స్వీకారం చేసిన యువ మంత్రి



**పాట్నా, నవంబరు 22:** బీహార్ ముఖ్యమంత్రి రాష్ట్ర మంత్రుల ప్రమాణస్వీకారోత్సవంలో ఒక యువమంత్రి అందరి దృష్టిని ఆకర్షించాడు. ఉన్నత విద్యావంతుడయిన దీవక్‌ప్రకాష్ క్యాజువల్ జీన్స్, షర్ట్‌లో వచ్చి ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కలిసి మంత్రిగా ప్రమాణం చేసి అందరి దృష్టిని ఆకర్షించాడు. అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ కూడా చేయని ఈ యువకుడు ఎవరంటూ సోషల్ మీడియాలో ఒక్కసారిగా చర్చ మొదలైంది. ఆ ఎమ్మెల్యే పేరు దీపక్ ప్రకాశ్ (36). ఎన్డీయే భాగస్వామ్య పక్షమైన రాష్ట్రీయ లోక్ మోర్చా (ఆర్ఎల్ఎం) అధినేత, రాజ్యసభ ఎంపీ ఉపేంద్ర కుష్వాహా కుమారుడే ఈయన. దీపక్ తల్లి స్నేహలతా కుష్వాహా ససారం నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఆర్ఎల్ఎం పార్టీకి కేటాయించిన ఏకైక మంత్రి పదవిని, ఎమ్మెల్యేగా గెలిచిన తన తల్లికి బదులుగా దీపక్ దక్కించుకోవడం రాజకీయ వర్గాలను ఆశ్చర్యపరిచింది.

# కాలేయ మార్పిడిలో ప్రపంచానికి భారత్ మార్గదర్శి

## కాలేయమార్పిడి సొసైటీ వార్షిక సదస్సులో వైద్యనిపుణులు




**న్యూఢిల్లీ, నవంబరు 22:** కాలేయ మార్పిడి (లివర్ ట్రాన్స్‌ప్లాంటేషన్) శస్త్రచికిత్సల్లో భారత్ ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తోందని వైద్య నిపుణులు ప్రశంసించారు. ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, అత్యంత నైపుణ్యం కలిగిన సర్జన్లు, పటిష్ఠమైన నియంత్రణ వ్యవస్థల వల్లే ఇది సాధ్యమైందని వారు స్పష్టం చేశారు. శనివారం ఢిల్లీలో ప్రారంభమైన లివర్ ట్రాన్స్‌ప్లాంటేషన్ సొసైటీ ఆఫ్ ఇండియా వార్షిక సదస్సులో నిపుణులు ఈ అభిప్రాయాలను పంచుకున్నారు. గ్లోబల్ అబ్జర్వేటరీ ఆన్ ఆర్గాన్ డొనేషన్ అండ్ ట్రాన్స్‌ప్లాంటేషన్ , నేషనల్ ఆర్గాన్ అండ్ టిష్యూ ట్రాన్స్‌ప్లాంట్ ఆర్గనైజేషన్ గణాంకాల ప్రకారం 2024లో భారతదేశంలో సుమారు 5,000 కాలేయ మార్పిడి ఆపరేషన్లు జరిగాయి. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 200కు పైగా క్రియాశీల లివర్ ట్రాన్స్‌ప్లాంట్ కేంద్రాలు పనిచేస్తున్నాయి. ఈ సందర్భంగా లివర్ ట్రాన్స్‌ప్లాంటేషన్ సొసైటీ ఆఫ్ ఇండియా కాబోయే అధ్యక్షుడు డాక్టర్ అభిదీప్ చౌదరి మాట్లాడుతూ భారత్‌లో లివర్ ట్రాన్స్‌ప్లాంట్ వ్యవస్థ అనేది విజ్ఞానం, నైతికత, మానవత్వం మధ్య సంపూర్ణ సమన్వయాన్ని సూచిస్తుంది. ఇక్కడి ప్రతి విజయం వెనుక కఠినమైన ప్రోటోకాల్స్, పారదర్శక దాతల ఎంపిక విధానం, వైద్యుల నిబద్ధత ఉన్నాయి. కేవలం సంఖ్యలోనే కాకుండా కరుణ, జవాబుదారీతనం వంటి విలువలతో కూడిన ప్రక్రియ భారత్‌ను ప్రత్యేకంగా నిలుపుతోందని వివరించారు. ప్రపంచంలోనే జీవించి ఉన్న దాతల నుంచి కాలేయ మార్పిడి సర్జరీలు అత్యధికంగా చేసే దేశం భారత్ అని నిపుణులు తెలిపారు. ఇక్కడ దాత, గ్రహీత ఇద్దరి భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తూ, పారదర్శకమైన, చట్టబద్ధమైన ప్రక్రియను అనుసరిస్తున్నారు. దాతలు సాధారణంగా దగ్గరి బంధువులే ఉంటారు. ప్రతి కేసును వైద్య, మానసిక, నైతిక కోణాల్లో క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే అనుమతి ఇస్తారు. ఈ కఠిన నిబంధనల వల్లే అభివృద్ధి చెందిన దేశాలతో సమానంగా, కొన్నిసార్లు వారికంటే మెరుగైన సక్సెస్ రేటును భారత్ సాధిస్తోంది. ఇంటర్నేషనల్ లివింగ్ డోనర్ లివర్ ట్రాన్స్‌ప్లాంటేషన్ అధ్యక్షుడు ప్రొఫెసర్ మొహమ్మద్ రెలా మాట్లాడుతూ భారత ఎల్‌డీఎల్‌టీ నమూనా ప్రపంచానికే ఒక బంగారు ప్రమాణంగా నిలిచింది. మా అనుభవాలను పంచుకోవడం ద్వారా ప్రపంచవ్యాప్తంగా లివర్ ట్రాన్స్‌ప్లాంటేషన్‌ను అందరికీ సురక్షితంగా, అందుబాటులోకి తీసుకురావడానికి కృషి చేస్తామని అన్నారు. రేపటి వరకు జరగనున్న ఈ సదస్సుకు 20కి పైగా దేశాల నుంచి వెయ్యి మందికి పైగా నిపుణులు, పరిశోధకులు హాజరయ్యారు.

## హిందూ సమాజం లేకుంటే ప్రపంచమే ఉనికి కోల్పోతుంది..

### ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్‌భగవత్

**ఇంఫాల్, నవంబరు 22:** ప్రపంచాన్ని నిలబెట్టడంలో హిందూ సమాజం కీలకపాత్ర పోషిస్తోందని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ చీఫ్ మోహన్ భాగవత్ అన్నారు. హిందువులు ఉనికి కోల్పోతే ప్రపంచానికే ఉనికి ఉండదని పేర్కొన్నారు. ప్రపంచంలోని ప్రతి దేశం అన్ని రకాల పరిస్థితులను చూసిందని,



యునాన్ (గ్రీస్) మిస్ర (ఈజిప్టు), రోమ్ వంటి సామ్రాజ్యాలు, నాగరికతలు కనుమరుగైనా హిందూ సమాజం చెక్కు చెదరలేదని చెప్పారు. జాతుల మధ్య ఘర్షణలతో ఇటీవల కాలంలో అట్టుడికిన మణిపూర్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో మోహన్ భాగవత్ మాట్లాడుతూ, హిందూ సమాజం ధర్మానికి ప్రపంచ సంరక్షుడిగా ఉందన్నారు. భారత్ అంటే అమర నాగరికతకు పేరని, సమాజంలో అలాంటి నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసుకున్నందునే హిందూ కమ్యూనిటీ చెక్కుచెదరకుండా ఉందని, హిందువులు ఉనికి కోల్పోతే ప్రపంచమే ఉనికి కోల్పోతుందని అన్నారు. ఇండియాలో ఉన్నవారంతా హిందువులేనని, హిందూ వారసత్వానికి చెందినవారే ముస్లింలు, క్రిస్టియన్లని చెప్పారు. దేశ పటిష్టతకు ఆర్థిక స్వావలంభన చాలా ముఖ్యమనిమోహన్ భాగవత్ అన్నారు. దేశ నిర్మాణంలో మిలటరీ సామర్థం, నాలెడ్జ్ కెపాసిటీకి సమ ప్రాధాన్యత ఉందని చెప్పారు. దేశ నిర్మాణం జరగలాంటే బలం కావాలని, బలం అంటే ఆర్థిక సామర్థ్యమని చెప్పారు. ఆధిపత్యం అనే పదానికి ఒక్కోసారి విపరీత అర్థం వస్తుందన్నారు. అయితే మన దేశ ఆర్థిక వ్యవస్థ ఎవరిపైనా ఆధారపడకూడదన్నారు. నక్సలిజం తగ్గుముఖం పట్టడంపై మాట్లాడుతూ, నక్సలిజాన్ని ఇంకెంత మాత్రంసహించేది లేదని సమాజం నిర్ణయించుకోవడమే ఇందుకు కారణమని అన్నారు.

# అయ్యప్ప దర్శనానికి పోటెత్తుతున్న భక్తులు

## టికెట్ల జారీలో ఆంక్షలపై భక్తుల్లో నిరసన వెల్లువ



**పతనంతిట్ట(కేరళ), నవంబరు 22:** మండల మకరు విళక్కు పూజల కోసం తెరిచిన శబరిమల అయ్యప్ప స్వామి దర్శనాల కోసం భక్తులు పోటెత్తారు. దీంతో సన్నిధానం నుంచి పంబ వరకూ క్యూలైన్ నిలిచిపోయింది. సౌకర్యాలు కూడా అంతంతమాత్రంగా ఉండటంతో భక్తులు ఇబ్బందులు పడ్డారు. దీనిపై కేరళ హైకోర్టు జోక్యం చేసుకోవడంతో అధికారులు చర్యలు చేపట్టి, పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. స్పాట్ బుకింగ్ టిక్కెట్ల కోటాను 5 వేలకు తగ్గించడం సహా పలు ఆంక్షలు విధించారు. అలాగే, నిలక్కల్, వండిపెరియార్ వద్ద మాత్రమే స్పాట్ బుకింగ్ టిక్కెట్లను జారీచేస్తున్నారు. పంపా, ఎరుమేలి, చెంగనూరు లోని బుకింగ్ సెంటర్లను తాత్కాలికంగా నిలిపివేశారు. వర్చువల్ క్యూ దర్శనం టిక్కెట్లను ఆన్‌లైన్‌లో భక్తులు బుక్ చేసుకోవాలని ట్రావెన్‌కోర్ దేవస్థానం బోర్డు విజ్ఞప్తి చేసింది. శబరిమలలో పరిస్థితులు, టీడీబీ చేపట్టిన చర్యలపై కేరళ హైకోర్టు తీవ్ర విమర్శలు గుప్పించింది. నవంబరు 17 నుంచి శబరిమలలో దర్శనాలకు అనుమతించగా.. 48 గంటల్లోనే 2 లక్షల మంది భక్తులు తరలివచ్చారు. దీంతో భక్తులను నియంత్రించలేక అధికారులు చేతులెత్తేశారు. క్యూలైన్‌లో ఓ మహిళా భక్తురాలు చనిపోయిన సంగతి తెలిసిందే. నిలక్కల్‌లో అర్ధరాత్రి తర్వాత స్పాట్ బుకింగ్‌లు నిలిపివేయడంతో భక్తులు నిరసనకు దిగారు. ఆకస్మిక ఆంక్షలతో ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు గందరగోళానికి గురయ్యారు. స్పాట్ బుకింగ్‌లపై కేరళ హైకోర్టు ఆంక్షల గురించి తెలియక నిలక్కల్, పంపా వద్ద భారీగా భక్తులు బారులు తీరారు. బుకింగ్ మొదలైన కొద్ది సమయంలో టోకెన్ల కోటా పూర్తికావడంతో టిక్కెట్ దొరక్క వందల మంది నిరాశకు గురయ్యారు. శబరిమల వెళ్లేందుకు అనుమతించకపోవడంతో క్షేత్రస్థాయి సిబ్బందితో వాగ్వాదానికి దిగారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులకు కొత్త నిబంధనల గురించి వివరించేందుకు సిబ్బంది నానా తంటాలు పడ్డారు. శబరిమల ఏడీఎం అరుణ్ ఎస్ నాయర్ మాట్లాడుతూ ప్రస్తుతం పరిస్థితి పూర్తిగా నియంత్రణలోకి వచ్చిందన్నారు.

### ఢిల్లీ పేలుడు కేసులో కాశ్మీర్‌నుంచి మరొకరి అరెస్టు



**న్యూఢిల్లీ, నవంబరు 22:** ఢిల్లీ ఎర్రకోటవద్ద జరిగిన కారుబాంబు పేలుడుకేసులో జమ్ముకాశ్మీర్ దర్యాప్తుసంస్థ ఎస్ఐఎ, ఎస్ఒజి శనివారం మరొకరిని అరెస్టుచేసింది. పుల్వామా నివాసి అయిన తుఫైల్ అహ్మద్‌ను దర్యాప్తుదళాలు అదుపులోకి తీసుకున్నాయి. ఒక పారిశ్రామిక ఎస్టేట్‌లో పనిచేసే ఎలక్ట్రీషియన్ అయిన తుఫైల్‌ను ప్రస్తుతం పోలీసులు ఇంటరాగేషన్ చేస్తున్నారు. తుఫైల పాత్ర గతంలో తాము విశ్వసించిన స్థాయికంటే విస్తృతంగా ఉన్నట్లు ఆధారాలు ఉన్నాయని దర్యాప్తు బృందాలు పేర్కొంటున్నాయి. తుఫైల్‌కు ఉన్న సంబంధాలు, ఢిల్లీ కారుబాంబుదాడిలో పాత్ర ఎంతమేరకుందన్న అంశంపై దర్యాప్తు చేస్తున్నాయి. ఈ మొత్తం కుట్రలో భాగం ఉన్న అందరినీ ఛేదించాలనే ఈ దర్యాప్తుసాగుతున్నది.

### రెండేళ్లక్రితమే ఉగ్ర కుట్రలకు బీజం..



**న్యూఢిల్లీ, నవంబరు 22:** దేశ రాజధాని ఢిల్లీలో ఎర్రకోట వద్ద జరిగిన పేలుడు కేసుకు సంబంధించి దర్యాప్తులో విస్తుపోయే నిజాలు వెలుగులోకి వస్తున్నాయి. ఇది కేవలం ఒక్క నగరానికి పరిమితమైన దాడి కాదని, దేశవ్యాప్తంగా పలు నగరాల్లో సిరియల్ పేలుళ్లకు జైషే మహ్మద్‌తో సంబంధమున్న ఓ వైట్ కాలర్ ఉగ్రవాద ముఠా భారీ కుట్ర పన్నినట్లు తేలింది. ఈ కుట్రకు 2023లోనే బీజం పడిందని నిందితుల్లో ఒకరు విచారణలో అంగీకరించినట్లు వెలుగులోకి వచ్చింది. ఈ నెల 10న ఎర్రకోట సమీపంలో ఓ కారులో జరిగిన పేలుడులో 13 మంది మృతిచెందిన విషయం తెలిసిందే. అయితే, ఇది ఉగ్రవాదులు భయంతో ముందుగానే పేల్చేయడం వల్ల జరిగిందని, అసలు ప్రణాళిక మరింత పెద్దదని దర్యాప్తు సంస్థలు గుర్తించాయి. ఈ కేసులో ప్రధాన నిందితుడు, ఆత్మాహుతి బాంబర్ ఉమర్ మహ్మద్ సహచరుడైన డాక్టర్ ముజమ్మిల్ షకీల్‌ను జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఎ) విచారించగా కీలక వివరాలు వెల్లడయ్యాయి.

# శాంతికి బ్రాండ్ అంబాసిడర్ సత్యసాయి

## - బాబా సిద్ధాంతాల్ని సర్వవ్యాప్తం చేయాలి - ముఖ్యమంత్రి చంద్రబాబు



సమావేశంలో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

**సత్యసాయి జిల్లా, నవంబర్ 22, ప్రభాత వార్త ప్రతినిధి :** భగవాన్ సత్యసాయి బాబా శాంతికి బ్రాండ్ అంబాసిడర్ గా నిలుస్తారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. భగవాన్ సత్య సాయిబాబా శతజయంతి ఉత్సవాల్లో భాగంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తో కలిసి శనివారం ఉదయం ప్రశాంతి నిలయంలో భగవాన్ సత్య సాయిబాబా మహాసమాధిని దర్శించుకున్నారు. ముఖ్యమంత్రితో పాటు మంత్రి నారాలోకేష్‌తో పాటు ఆయా శాఖల మంత్రులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు బాబా మహాసమాధినిదర్శించుకున్నారు. అక్కడ ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, సత్యసాయి బాబా చెప్పిన సిద్ధాంతాలు సూత్రాలను పాటిస్తే ప్రపంచం శాంతియుతంగా ఉంటుందన్నారు. సత్యసాయి సాయిబాబా సిద్దాంతాన్ని సర్వత్రా వ్యాపితం చేసేలా కృషి చేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. " అందరినీ ప్రేమించు - అందరినీ సేవించు" (లవ్ ఆల్ - సర్వ్ ఆల్), "ఎప్పుడూ సేవ చేస్తూనే ఉండాలి - ఎవ్వరిని నొప్పించకూడదు" (హెల్ప్ ఎవర్ - హర్ట్ నెవర్) అనేది సత్యసాయిబాబా సిద్ధాంతం అనీ , సత్యం, ధర్మం, శాంతి, ప్రేమ, అహింసా అనేది సత్య సాయి బాబా ప్రవచించిన ఐదు సూత్రాలు గా అభి వర్ణించారు. ఆంధ్రా, తమిళనాడు, తెలంగాణ వంటి రాష్ట్రా ల్లో తాగు నీటి సౌక ర్యాన్ని కల్పించారనీ, సత్యసాయి బాబాతో తనకు ప్రత్యేక అనుబంధం ఉందన్నారు. తాగు నీటి ప్రాజెక్టు కోసం అవసరమైతే ప్రశాంతి నిలయాన్ని తాకట్టు పెట్టాలని సత్యసాయి బాబా భావించారనీ, కానీ ఆయన అభిప్రాయాన్ని తెలుసుకున్న భక్తులు, విరాళాలు సేకరించి ప్రాజెక్టులకు నిధులు సమకూర్చడం జరిగిందన్నారు.

# భారత రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతులకు ఘనస్వాగతం

**పుట్టపర్తి , నవంబర్ 22, ప్రభాతవార్త :**భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శత జయంతోత్సవాలలో పాల్గొనేందుకు శనివారం ఉదయం పుట్టపర్తి విమానాశ్రయానికి చేరుకున్న భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, మధ్యాహ్నం సత్యసాయి యూనివర్శిటీ స్నాతకోత్సవంలో పాల్గొనేందుకు విచ్చేసిన ఉప రాష్ట్ర పతి సి.పి.రాధాకృష్ణన్‌లకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్ర విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, వైద్య విద్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమం, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల సంక్షేమం, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత, రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, హిందూపురం ఎంపీ బికే. పార్థసారథి, అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, 13వ జాతీయ నెహ్రూ యువ కేంద్రం వైస్ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, సీసీఎల్ఏ స్పెషల్ సిఎస్ జయలక్ష్మి, జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్, డిఐజి షిమోషీ, జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్, జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, తదితరులు పుష్పగుచ్చాలు అందజేసి ఘన స్వాగతం పలికారు. అలాగే రాష్ట్ర పతి, ఉపరాష్ట్రపతులు తిరుగు ప్రయాణంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రిలోకేష్‌తో పాటు మంత్రు లు, ఎమ్మెల్యేలు, కలెక్టర్, డిఐజి, ఎస్‌పి, అధికారులు వీడ్కోలు పలికారు.

## నిరుద్యోగ భృతి ఇవ్వండి - మంత్రి నారా లోకేష్ కు ఎఐవైఎఫ్ వినతి

**విజయవాడ,నవంబరు 22,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్నికల వాగ్దానాల ప్రకారం నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి రూ.3000 ఇవ్వాలని జాబ్ క్యాలెండర్ ప్రకటించాలని అఖిలభారత యువజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు మొజ్జడ యుగంధర్ పరుచూరి రాజేంద్ర రాష్ట్ర మంత్రి నారా లోకేష్‌ను కోరారు. ఉండవల్లి క్యాంపు కార్యాలయంలో మంత్రి లోకేష్‌ను కలిసి పత్రం అందజేశారు.

## సత్యసాయి విద్యార్థులు విశిష్ట విద్యా విధానానికి ప్రతిరూపాలు : ముఖ్యమంత్రి చంద్రబాబు

**పుట్టపర్తి, నవంబర్ 22, ప్రభాత వార్త:** భగవాన్ శ్రీ సత్య సాయి బాబా యూనివర్సిటీ విద్యార్థులు బాబా విశిష్ట విద్య విధానానికి ప్రతిరూపాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. శ్రీ సత్యసాయి ఇనిస్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ లెర్నింగ్ 44వ శతకోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ, విలువల ఆధారిత, వ్యక్తిత్వ నిర్మాణమే కేంద్రంగా ఉన్న శ్రీ సత్యసాయి ఇనిస్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ లెర్నింగ్ స్నాతకోత్సవానికి హాజరైనందుకు గౌరవంగా ఉందన్నారు. బోధనా మాధ్యమం క్రమశిక్షణ, ప్రేమ అనేవి విద్యార్థులకు ఫస్ట్, సెకండ్, థర్డ్ లాంగ్వేజీలన్నీ సేవే అని సత్య సాయి బాబా చెప్పారని, ఇప్పుడు పట్టభద్రులు అయిన వారంతా నిస్వార్థ సేవ, కరుణ నిజాయితీ అనే విలువలను ఆచరించాలన్నారు. భారతదేశం వేల సంవత్సరాలుగా తన ఆధ్యాత్మిక జ్ఞానాన్ని ప్రపంచంతో పంచుకుంటోందన్నారు. "వసుధైక కుటుంబకం" అనేది శాశ్వత సందేశం, మన సంస్కృతికి గుండె వంటిదన్నారు. సత్యసాయి యూనివర్సిటీ సైన్స్ అండ్ టెక్నాలజీ, ఆర్ట్స్ వంటి రంగాల్లో నైపుణ్యంతో పాటు, సామాజికంగా ఉపయోగపడే పరిశోధనలపై ఇక్కడ బలమైన ప్రాధాన్యత ఉందన్నారు. సాయి సిద్దాంతాన్ని, సూత్రాల ద్వారా అత్యుత్తమ యువ మేధావులను తీర్చి దిద్దుతున్నారన్నారు. 21వ శతాబ్దం భారతదేశానిదనీ, అధిక జనాభా వల్ల ప్రయోజనాలు కలుగుతున్నాయన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ బలమైన నాయకత్వం మనకు ఉందనీ, ఈ అనుకూలతలన్నీ సద్వినియోగం చేసుకోవడం ద్వారా దేశం 10వ స్థానం నుంచి 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదగడానికి ఉపయోగపడిందన్నారు. 2047 నాటికి మనం ప్రపంచంలోనే నంబర్ వన్ దేశంగా అవతరిస్తామన్నారు. దీనిని సాధించడానికి మనం భవిష్యత్తు రంగాలు అయిన ఏఐ , డేటా సెంటర్లు, క్వాంటం, ఏరో స్పేస్, డ్రోన్, అంతరిక్షం, సెమీకండక్టర్, రక్షణ రంగాలలోని



ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు జ్ఞాపిక అందిస్తున్న ఆర్.జె.రత్నాకర్

పెట్టుబడులపై దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. సీఐఐ సదస్సులో రూ. 13.25 లక్షల పెట్టుబడులు తెచ్చామని, 16 లక్షల ఉద్యోగాలు రానున్నాయన్నారు. డేటా సెంటర్ కోసం 15 బిలియన్ డాలర్ల పెట్టుబడులను గూగుల్ పెట్టనుందనీ, వినూత్న ఆలోచనలకు వేదికగా ఆర్టీఐహెచ్ ఉందన్నారు. దేశంలో తెలు గు వాళ్లు నెంబర్1గా ఉండేలా పనిచేస్తున్నామన్నారు.



## ప్రపంచ తెలుగు మహా సభలకు సిఎం చంద్రబాబుకు ఆహ్వానం

**విజయవాడ,నవంబరు 22,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్వర్యంలో గుంటూరులో 2026 జనవరి 3 నుంచి 5వ తేదీ వరకు మూడో ప్రపంచ తెలుగు మహాసభలు నిర్వహించనున్నారు. అమరావతి శ్రీసత్యసాయి స్పిరిచ్యువల్ సిటీ ప్రాంగణం(హైవే)లోని నందమూరి తారక రామారావు వేదికపై జనవరి 3న ఉదయం 10 గంటలకు ప్రారంభోత్సవ సభ జరుగనుంది. ఈ నేపథ్యంలో ఏపీ సిఎం చంద్రబాబు ఆంధ్ర సారస్వత పరిషత్తు అధ్యక్షులు గజల్ శ్రీనివాస్ కలిశారు. ఈ కార్యక్రమానికి సతీసమేతంగా ముఖ్య అతిథిగా విచ్చేయాలని చంద్రబాబును కోరారు. ఆయన ఎంతో సానుకూలంగా స్పందించారని, మాతృ భాషా వికాసం కోసం ప్రజలందరూ కలిసికట్టుగా పనిచేయాలని అన్నారని తెలుగు మహా సభల ముఖ్య సమన్వయకర్తలు పి.రామ చంద్ర రాజు,వాసిరెడ్డి విద్యాసాగర్‌లు తెలిపారు.

## అరటి మార్కెట్ ధరపై రాష్ట్రస్థాయి సమావేశం

**సచివాలయం,నవంబర్ 22,ప్రభాతవార్త :** అరటిపంట మార్కెట్ విషయంలో వచ్చిన సంక్షోభం మీద రాష్ట్ర ఉద్యాన శాఖ డైరెక్టర్ అన్ని దళారి కంపెనీ ప్రతినిధులతో అంతర్జాల సమావేశం ఏర్పాటు చేశారు.దీనికి వివిధ కంపెనీలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు. ఇందులో ముఖ్యంగా ఎస్‌కె బనానా, ఐఎన్ఐ,నోవా,శాంగ్రియా విగ్రో,బందన్ కంపెనీ ప్రతినిధులు మరియు ఉద్యాన శాఖ అధికారులు పాల్గొన్నారు.అరటిలో నాణ్యత ఉన్న పంట రూ.7.50నుంచి 8.00ల రైతుల నుండి తీసుకోవడం జరుగుతుందని కంపెనీ ప్రతినిధులు తెలపడం జరిగింది.నాణ్యత పెరిగితే దూర ప్రాంతాలకు ఎక్కువ సరుకును మార్కెట్ చేసుకోవడానికి అవకాశమందన్నారు.

# హైకోర్టు ఆదేశాలతో పరకామణి కేసులో రిట్‌పిటిషనర్‌కి పోలీసుభద్రత

## - నిందితుడి ఆస్తులపై సిఐడి లోతైన దర్యాప్తు

**తిరుపతి,నవంబర్ 22ప్రభాతవార్తప్రతినిధి:** వడ్డీకాసుల వేంకటేశ్వరస్వామికి భక్తులు సమర్పించే కానుకలను లెక్కించే పరకామణి భవనంనుండి 2023లో 920 అమెరికన్ డాలర్లు చోరీ కేసులో సమగ్ర దర్యాప్తు చేయాలని కోరుతూ హైకోర్టులో రిట్‌పిటిషన్ వేసిన శ్రీనివాసులకు పోలీసు భద్రత కల్పించింది. అతను నివాసముంటున్న అలిపిరి పోలీస్‌స్టేషన్ పరిధిలోని మాధవనగర్‌లో ఆయన ఇంటి వద్దకు శనివారం అలిపిరి పోలీసులు వెళ్ళారు. అతనితో మాట్లాడి హైకోర్టు ఆదేశాలతో పోలీసు భద్రత విషయం తెలిపారు. అతని ఇంటి వద్ద రక్షక్, బ్లూకోల్ట్స్ పోలీసులతో నిఘా ఉంటుందని, అతని ఇంటికి ఉన్న సిసికెమెరాలను కమాండ్ కంట్రోల్ రూమ్‌కు అనుసంధానం చేశారు. శ్రీనివాసులు ఇంటికి చేరుకుని అలిపిరి పోలీసులు సమాచారం తెలియజేశారు.

ఏదేని అనుమానాస్పద వివరాలు తెలిసినా, ఫోన్‌చేస్తే 24గంటలూ స్పందించి తగిన రక్షణ కల్పిస్తామని అలిపిరి సిఐ రామకిశోర్ సిబ్బంది ద్వారా సూచించారు. ఇప్పటికే సంచలనం కలిగించిన ఈ కేసులో కీలకఫిర్యాదిదారుడు టిటిడి పూర్వఏవిఎస్‌ఓ వై.సతీశ్‌కుమార్ అనుమానాస్పదంగా ప్రాణాలు కోల్పోయిన ఘటన జరిగింది. అయితే తాడిపత్రి పోలీసులు హత్యకేసుగానమోదు చేయడంతో హైకోర్టు ఆందోళన చెందింది. దీంతో సాక్షులకు,రిట్‌పిటిషనర్‌కు భద్రత కల్పించాలని, ఈ కేసు విచారణ ముగిసేవరకు వారికి రక్షణ ఉండాలని ఆదేశించిన విషయం విదితమే. ఈ కేసుపై సిఐడి చీఫ్ రవిశంకర్‌అయ్యన్నార్ బృందం లోతుగా అన్ని కోణాల్లో దర్యాప్తు సాగిస్తోంది.

# ఆర్థిక పటిష్టత ఉంటేనే సాంస్కృతిక అభివృద్ధి

## అసెంబ్లీ ప్యానెల్ స్పీకర్, అధికార భాషా సంఘం మాజీ అధ్యక్షుడు మండలి బుద్ధప్రసాద్



జ్యోతి ప్రజ్వలనతో రెండు రోజుల జాతీయ సాంస్కృతిక ఉత్సవాలను ప్రారంభిస్తున్న డాక్టర్ మండలి బుద్ధప్రసాద్, కలెక్టర్ చిత్రంలో కలిమిశ్రీతదితరులు

**విజయవాడ,నవంబరు 22,ప్రభాత వార్తప్రతినిధి:** ఏ దైశమైతే ఆర్థికంగా పటి ష్టంగా ఉంటుందో అక్కడ, కళ సాంస్కృతిక రంగాలు వర్ధిల్లుతాయని ఏపీ శాసనసభ ప్యానెల్ స్పీకరు,అధికారభాషా సంఘం పూర్వాధ్యక్షులు డాక్టర్ మండలి బుద్ధ ప్రసాద్ అన్నారు.గొప్ప సాంస్కృతిక కేంద్ర బిందువైన విజయవాడ నగరం కవులు రచయతలు కళాకారులకు పుట్టినిల్లువంటిదన్నారు. ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందిన కూచిపూడి నృత్యం ఉమ్మడి కృష్ణాజిల్లాకు కేంద్ర బిందువుకావడం జ్ఞాన పీఠం అవార్డు గ్రహీతలు, గాయక రత్నాలు, ఘన చరిత్ర కలిగిన ఎందరో జానపద కూచిపూడి భరతనాట్య కళాకారులు రచయతలు కవులు సినిరంగ కళాకారులు పుట్టినట్టువంటి గడ్డపై జాతీయ సాంస్కృతిక ఉత్సవాలను నిర్వహించడం గర్వకారణమన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మక, సంస్కృతి సమితి, ఎన్టీఆర్ జిల్లా యంత్రాంగం, మల్లెతీగ సాహిత్య సేవాసంస్థ సంయుక్త ఆధ్వర్యంలో కౌహాన్స్ సంస్థ సహకారంతో విజయవాడ తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న జాతీయ సాంస్కృతిక ఉత్సవాలను శనివారం అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాదు, జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం పోలవరపు సాంస్కృతిక సమితి అధ్యక్షులు గోళ్ళ నారాయణ రావు అధ్యక్షతన జరిగిన సభలో మండలి మాట్లాడుతూ తెలుగు భాష ఔన్నత్యాన్ని ప్రపంచ వ్యాప్తంగా చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి స్వర్గీయ ఎన్టిటి రామారావు స్ఫూర్తితో రాష్ట్ర ముఖ్యమంత్రి సాంస్కృతిక రంగాన్ని ప్రాధాన్యతనిచ్చి కవులు రచయతలు కళాకారులను ప్రోత్సహించేందుకు కృషి చేశారన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం సాంస్కృతిక శాఖకు మరిన్ని నిధులను కేటాయించి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా కళా రంగానికి మరింత వైభవాన్ని తీసుకువచ్చేలా తనవంతు కృషిచేస్తానన్నారు.

## టన్ను అరటి పంటకు రూ.25 వేలు ధర లభించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి - వైఎస్ షర్మిల

**విజయవాడ,నవంబరు 22,ప్రభాతవార్తప్రతినిధి:** టన్ను అరటి పంటకు కనీసం రూ.25 వేలు ధర లభించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని ఏపిసిసి అధ్యక్షులు వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. ధరల పతనంపై వెంటనే సమీక్షించాలని శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. గల్ఫ్, యూరప్ దేశాలకు ఎగుమతులు ఎందుకు నిలిచిపోయాయనే విషయాన్ని పరిశీ లించి, తక్షణమే ఎగుమతులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అన్నదాతను అరటి పంట ముంచుతుంటే, వారి ఆక్రందన కూటమి ప్రభుత్వానికి పట్టకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. టన్ను ధర రూ.28 వేల నుంచి రూ.వెయ్యికి పడిపోవడం పరిస్థితికి అద్దం పడుతుందని తెలిపారు.

## దేశ సేవకు అత్యున్నత మార్గం అగ్నివీర్

**విజయవాడ, నవంబరు 22,ప్రభాతవార్తప్రతినిధి:** భారత వాయుసేనలో అగ్నివీర్ ద్వారా దేశ సేవకు అత్యున్నత మార్గం అందుబాటులో ఉందని.. ఈ అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య శనివారం ఓ ప్రకటనలో పిలుపు నిచ్చారు. అగ్నివీర్ ఉద్యోగ అవకాశాలపై ఇప్పటికే లయోలా కళాశాలలో అవగాహన సదస్సు నిర్వహించామని.. భారత వాయుసేన అధికారి వింగ్ కమాండర్ షేక్ యాకూబ్ అలీతో కలిసి అర్హత, ఎంపిక విధానం, దేహదారుఢ్య ప్రమాణాలు తదితర అంశాలను క్షుణ్ణంగా వివరించినట్లు తెలిపారు. వివిధ కళాశాలలకు చెందిన దాదాపు 2,500 మంది విద్యార్థినీ విద్యార్థులు ఈ అవగాహన సదస్సులో పాల్గొన్నారన్నారు.

## స్టార్ హోటళ్లలోనూ పర్యాటక అభివృద్ధికి ప్రాధాన్యం కల్పించాలి

### ప్రభుత్వానికి హోటళ్ల అసోసియేషన్ విజ్ఞప్తి

**విజయవాడ,. నవంబరు22,ప్రభాతవార్తప్ర తినిధి:** స్టార్ కంటే మించిన హోటళ్ళలో పర్యాటక కార్యకలాపాలకు ప్రాధాన్యమిస్తూ ప్రభుత్వం వెసులుబాట్లు కల్పించాలని రాష్ట్ర స్టార్ హోటళ్ళ అసోసియేషన్ ప్రతినిధులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆతిథ్య రంగానికి ప్రోత్సాహంగా ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకోవడంపై అసోసియేషన్ ప్రతినిధులు సంతోషం వ్యక్తం చేశారు. విదేశీ పర్యాటకులను దృష్టిలో పెట్టుకుని ప్రీమియం లిక్కర్,సీజనల్ ఎడిషనల్,అంతర్జాతీయ బ్రాండ్ కోసం సింగిల్ బాటిల్ ఇండెంట్‌లకు స్టార్ హోటళ్ళు అనుమతించాలని కోరారు. ఈ మేరకు రాష్ట్ర ఎక్సైజ్,ప్రొహిబిషన్ శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్‌కుమార్ మీనాకు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్‌వీ స్వామి అధ్వర్యంలో ప్రతినిధులు శుక్రవారం వినతిపత్రం ఇచ్చారు.

## రాష్ట్రంలో 123 మున్సిపాలిటీల్లో చెత్త నిర్వహణకు రూ.603 కోట్లు విడుదల

**విజయవాడ,నవంబరు 22,ప్రభాత వార్తప్రతినిధి:**రాష్ట్రంలో 123 మున్సిపాలిటీల్లో చెత్త నిర్వహణకు రూ.603 కోట్లు విడుదలయ్యాయి. ఈ మేరకు పట్టణాభివృద్ధిశాఖ ముఖ్యకార్యదర్శి సురేష్‌కుమార్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. చెత్త నుంచి సంపద తయారీలో భాగంగా విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. దీనిలో భాగంగా విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు, నెల్లూరు, తిరుపతి, వైఎస్ఆర్ కడప, అనంతపురం వంటి చోట్ల ప్లాంట్లు ఏర్పాటు చేయనున్నారు.

## రాష్ట్ర ప్రజల సంతోషమే సిఎం చంద్రబాబు లక్ష్యం

### - సిఎం చంద్రబాబు సతీమణి భువనేశ్వరి



**కుప్పం, నవంబర్ 22 ప్రభాతవార్త** రాష్ట్ర ప్రజలు సంతోషంగా ఉండాలనేదే సిఎం చంద్రబాబు నాయుడు లక్ష్యం అని సిఎం చంద్రబాబు నాయుడు సతీమణి,ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి పేర్కొన్నారు. నాలుగు రోజుల కుప్పం పర్యటనలో భాగంగా శనివారం తమిళనాడు సరిహద్దుల్లోని కుప్పం గ్రామీణ మండలం పెద్దవంక, నాయనూరు, దాసేగానూరు గ్రామాల్లో నారా భువనేశ్వరి పర్యటించి ప్రజలు, మహిళలనుద్దేశించి ప్రసంగించారు. ఐదేళ్ల వైఎస్సార్సీ పాలనలో అభివృద్ధి పాతికేళ్లు వెనక్కు వెళ్లిందని పేర్కొన్నారు. 2014-19వ మధ్య రాష్ట్రానికి చాలా పరిశ్రమలు వచ్చాయని అయితే వైఎస్సార్సీ అరాచకాలతో వెనక్కు వెళ్ళిపోయాయన్నారు. వైఎస్సార్సీ పాలనలో మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. గంజాయి విచ్చల విడిగా ఉండేదన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక మహిళలు అర్ధరాత్రి సమయంలో కూడా ధైర్యంగా ఇంటికి వెళ్తున్నారని పేర్కొన్నారు. సిఎం చంద్రబాబుపై నమ్మకంతో పారిశ్రామిక వేత్తలు లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నారన్నారు. 16లక్షల మందికి ఉద్యోగాల కల్పనకు మౌఖిక ఒప్పందాలు చేసుకున్నారని పేర్కొన్నారు. అమరావతి.. చంద్రబాబు రాజధాని అమరావతి నగరం, వైజాగ్ నగరాలతో పాటు రాష్ట్రంలోని అన్ని జిల్లాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నారని నారా భువనేశ్వరి పేర్కొన్నారు.రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్‌వన్ చేయాలనే దిశగా సిఎం చంద్రబాబు అడుగులు వేస్తున్నారన్నారు.

# తిరుమల సమాచారం

## తిరుమల నుండి తిరుచానూరుకు శ్రీవారి పాదుకలు



**తిరుమల,నవంబర్ 22ప్రభాతవార్తప్రతినిధి:** సాక్షాత్తు ఏడుకొండల వేంకటేశ్వరస్వామికి అలంకరించే బంగారుపాదుకలను తిరుమల ఆలయం నుండి దేవేరి తిరుచానూరు శ్రీపద్మావతిఅమ్మవారికి అలంకరించేందుకు తీసుకెళ్ళారు. శనివారం ఉదయం ఆలయంలో బంగారుపాదాలకు పూజలు నిర్వహించిన అనంతరం టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, పేష్కార్ రామకృష్ణ, సివిఎస్ఒ మురళీకృష్ణ ,ఆలయ డిప్యూటీ ఇఒ పి.హరీంద్రనాథ్ పాదుకలను ఊరేగింపుగా తీసుకెళ్ళారు. మొదట తిరుచానూరు పసుపుమండపం వద్దకు తీసుకెళ్ళి అక్కడ నుండి మంగళ వాయిద్యాల నడమ ఆలయానికి చేర్చారు. శనివారం రాత్రి జరిగిన పద్మావతిఅమ్మవారి గరుడవాహనసేవలో బంగారు పాదాలను అలంకరించారు.

## వైకుంఠద్వార దర్శనాలకు 27నుండి ఇ డిప్‌లో రిజిస్ట్రేషన్

### - టిటిడి వెబ్‌సైట్, వాట్సాప్,మొబైల్‌యాప్‌ద్వారా బుకింగ్

**తిరుమల,నవంబర్ 22ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో పవిత్రమైన ముక్తిమార్గం వైకుంఠద్వార దర్శనాలకు ఈ ఏడాది టిటిడి అమలుచేస్తున్న నూతన విధానంలో ఇ డిప్‌ద్వారా భక్తులు ఆన్‌లైన్‌లో తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. ఈనెల 27వతేదీ నుండి డిసెంబర్ 1వతేదీ వరకు ఈ సదుపాయం అందుబాటులో ఉంటుంది. టిటిడి వెబ్‌సైట్‌ను ,వాట్సాప్‌ద్వారా, మొబైల్‌యాప్ ద్వారా భక్తులు వినియోగించుకుని డిసెంబర్ 30,31,జనవరి 1వతేదీల ఉచిత టైమ్‌స్లాట్ సర్వదర్శనాల టోకన్లు రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుంది. డిప్‌కోసం తెలుగు,తమిళం, హిందీ,కన్నడ,ఆంగ్ల భాషల్లో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు.డిప్ పద్దతిలో ఎంపికయిన వారికి డిసెంబర్ 2వతేదీ సెల్‌ఫోన్‌లకు మెసేజ్ వస్తుంది. అ లింక్‌ద్వారా వైకుంఠద్వార దర్శనం టిక్కెట్ డౌన్‌లోడ్ చేసుకోవాల్సి ఉంది. ఆ మూడురోజులు దర్శన టోకెన్లు ఉన్నవారిని మాత్రమే తిరుమలకు అనుమతించి వైకుంఠద్వార దర్శనానికి పంపుతారు. లేనిభక్తులకు నిరాశే. తిరుమల ఆలయంలో పవిత్రమైన వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి సామాన్యభక్తులకు టిటిడి అత్యధిక సమయం కేటాయించింది. గతం కంటే భిన్నంగా ఈ ఏడాది ఆఫ్‌లైన్‌లో టోకెన్లు జారీ కౌంటర్‌లను రద్దుచేశారు. రాజ్యాంగపరిధిలోని ప్రముఖులు, ప్రోటోకాల్ ప్రముఖులు, ప్రజాప్రతినిధులు స్వయంగా వస్తేనే వారికి వైకుంఠద్వార దర్శన టిక్కెట్లు జారీ చేస్తారు. జనవరి 2వతేదీ నుండి 8వరకు ఆన్‌లైన్‌లో 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశదర్శనాల టిక్కెట్లురోజుకు 15వేలు, శ్రీవాణి ట్రస్ట్ దర్శనాలు రోజుకు వెయ్యిలెక్కన ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు. సిఫార్సులేఖలు స్వీకరించరు. తిరుపతి,తిరుమలలో ఉంటున్న స్థానికులకు జనవరి 6,7,8తేదీల్లో వైకుంఠద్వార దర్శనాలకు రోజుకు ఐదువేల టోకెన్లు మొదట వచ్చినవారికి మొదట అనే విధానంలో ఆన్‌లైన్‌లో టోకెన్లు జారీచేస్తారు.జనవరి 2వతేదీ నుండి 8వతేదీ వరకు సాధారణసర్వదర్శనం అమలుచేసి వైకుంఠమ్ 2ద్వారా భక్తులను వైకుంఠద్వార దర్శనాలకు అనుమతించేలా టిటిడి అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

## శ్రీవారి అన్నప్రసాదంపై యాంకర్ శివజ్యోతి వివాదాస్పద వ్యాఖ్యలు - తప్పుపడుతున్న భక్తులు



**తిరుమల,నవంబర్ 22ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనానికి వస్తున్న భక్తులకు ఎంతో పవిత్రంగా, రుచిగా శుచిగా తయారుచేసి అందిస్తున్న అన్నప్రసాదాలస్వీకరణ రిచ్చెస్ట్ బిక్షగాళ్ళుగా యాంకర్ శివజ్యోతి వ్యాఖ్యలు దుమారం రేపుతున్నాయి.ఇటీవల భర్తతో కలసి దర్శనానికి తిరుమల క్యూలైన్‌లో స్నేహితులతో కలసి వచ్చిన ఆమె శ్రీవారి ప్రసాదాలపై వ్యాఖ్యలు చేయడంవివాదాస్పదంగా మారాయి. బాధ్యతాయుతమైన స్థానంలోఉంటూ ఇలా వ్యాఖ్యానించడం ధార్మిక సంఘాలు, భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. శ్రీవారి దర్శనం కోసం క్యూలైన్‌లో నిలబడి ఉండగా టిటిడి సేవకులు అన్నప్రసాదాలను పంపిణీ చేశారు. ఆ ప్రసాదాలు అందుకున్న శివజ్యోతి ఆమె స్నేహితుడు తిరుమలలో "కాస్ట్లీప్రసాదం అడుక్కుంటున్నాం"రిచ్చెస్ బిక్షగాళ్ళం మేమే అంటూ వ్యాఖ్యానించారు. ఈ ప్రసాదం విషయం పెద్ద దుమారం రేపుతుండటంతో భక్తులు ఆమెపై తీవ్ర ఆగ్రహం చెందారు. ఆమె దేవుని ప్రసాదాన్ని కించపరిచారని, క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు.

## భక్తి లేకుంటే తిరుమలకు రావద్దు

### విహారయాత్రకు వచ్చినట్లు వ్యవహరించడం మంచిది కాదు

### - శివజ్యోతిపై జనసేననేత కిరణ్‌రాయల్ ఆగ్రహం

**తిరుమల,నవంబర్ 22ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమని, ఏడుకొండల వేంకటేశ్వరస్వామి పవిత్రమైన దేవుడని భక్తితో గాకుండా విహారయాత్రకు వచ్చినట్లు భావించడం యాంకర్ శివజ్యోతికి తగదని జనసేన నేత కిరణ్‌రాయల్ సూచించారు. కోట్లరూపాయలు సంపాదించినా దేవుని వద్ద భక్తితో ఒదిగి ఉండాలని, గర్వంతో వ్యవహరించి భక్తుల మనోభావాలు కించపరచడం మంచిదికాదని అన్నారు. శివజ్యోతి వ్యాఖ్యల దుమారంపై జనసేననేత కిరణ్‌రాయల్ మీడియాతో మాట్లాడారు. భక్తిలేకుంటే తిరుమలకు రావద్దని, భక్తుల ముసుగులో ఉన్న నాస్తికులకు టిటిడి టిక్కెట్లు జారీచేయకుండా ఉండాలన్నారు. సెలబ్రిటీలు ఏ కార్యక్రమం చేపట్టినా ముందుగా దేవుని ప్రార్థిస్తారని, మంచి జరగాలని వేడుకుంటారన్నారు. అను కున్న కార్యం దిగ్విజయమైతే దేవుళ్ళనే హేళన చేసే స్థాయికి కొందరు దిగజారుతున్నారని మండిపడ్డాడు. ఇలాంటి వ్యాఖ్యలు బాధాకరమన్నారు. ఫిక్నిక్, విహారయాత్రకు వచ్చినట్లు తిరుమలకు రావద్దని, అలాంటి వ్యాఖ్యలు చేయవద్దని అన్నాడు. కాస్ట్లీ బిక్షగాళ్ళం అంటూ యాంకర్ శివజ్యోతి వ్యాఖ్యలు కోట్లాది హిందువుల మనోభావాలు దెబ్బతీసేలా ఉన్నాయని, చాలా పవిత్రమైన శ్రీవారి ప్రసాదం కోటీశ్వరులు, ప్రముఖులు ప్రసాదాన్ని స్వీకరిస్తున్నారని కిరణ్‌రాయల్ గుర్తుచేశారు.

## భగవంతుని ఆశీస్సులందరిపై ఉండాలి



**తిరుమల,నవంబర్ 22ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులు అందరిపై కలగాలని వేడుకున్నట్లు సినీనిర్మాత నందమూరి రామకృష్ణ, పబ్లిక్ అండర్ టేకింగ్ కమిటీ ఛైర్మన్‌కూన రవికుమార్ తెలిపారు. శనివారం ఉదయం వేర్వేరుగా ఇద్దరూ ఆలయంలోనికి చేరుకున్నారు. విఐపి బ్రేక్ దర్శన సమయంలో టిటిడి అదనపు ఇఒవెంకయ్యచౌదరి ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శనం చేయించారు. అనంతరం శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# 'వార్త' శీనయ్య ప్రస్థానం ముగిసింది



పర్వతరెడ్డి శ్రీనివాసులురెడ్డి( ఫైల్)

**సూళ్లూరుపేట, నవంబర్ 22 ప్రభాతవార్త** తడ విలేఖరిగా నాలుగు దశాబ్దాల క్రితం తన ప్రస్థానాన్ని ప్రారంభించి వార్తలో సుదీర్ఘకాలం సేవలందించి, ఎన్నో విశ్లేషణాత్మకమైన వార్తలు, ప్రజలకు ఉపయోగపడే మంచి సమాచారాన్ని అందించి సూళ్లూరుపేట నియోజకవర్గ స్థాయిలో 'వార్త' శీనయ్యగా పేరు తెచ్చుకున్న పర్వతరెడ్డి శ్రీనివాసులురెడ్డి (56) శుక్రవారం రాత్రి కన్నుమూశారు. శ్రీహరికోట రాకెట్ కేంద్రంలో ప్రయోగం జరిగినా, అక్కడ ఎటువంటి కార్యక్రమాలు నిర్వహించినా వాటిని విశ్లేషణాత్మకంగా ప్రజంటేషన్ చేయడంలో శీనయ్య దిట్ట. అలాగే రాజకీయపరమైన వార్తలతో పాటు సమాజంలో ఉండే సమస్యలపై కూడా మంచి వ్యాసాలు అందించేవాడు. అలాగే తనకున్న సినీ మక్కువతో సినిమాలకు సంబంధించి మంచి ఆర్టికల్స్‌ను అందజేసేవారు. ఎప్పుడు వార్తల కోసం పరితపిస్తూ నిరంతరం వార్తా శ్రామికుడిగా పనిచేసి మంచిపేరు తెచ్చుకున్నారు. గత 8 నెలలుగా తీవ్ర అనారోగ్యానికి గురై ఇంట్లోనే ఉంటూ వార్తలు అందించేందుకు పరితపించేవారు. అటు రాజకీయ నాయకులతో, అధికారులతో, ప్రజలతో మమేకమై తన పాత్రను సమర్ధవంతంగా పోషించిన శీనయ్య ఇక లేరన్న నిజం ఈ ప్రాంత వాసులు జీర్ణించుకోలేకపోతున్నారు.

**శీనయ్య మృతికి పలువురు సంతాపం :**సూళ్లూరుపేట, తడ ప్రాంతాల్లో విలేఖరిగా పనిచేసి శుక్రవారం రాత్రి మృతిచెందిన పర్వతరెడ్డి శ్రీనివాసులురెడ్డికి పలువురు సంతాపం తెలిపి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. గోపాల్‌రెడ్డిపాలెంలోని శ్రీనివాసులురెడ్డి స్వగృహానికి వెళ్లి పలువురు రాజకీయ నాయకులు, ప్రముఖులు, శ్రేయోభిలాషులు నివాళి అర్పించారు. మాజీ ఎంపి నెలవల సుబ్రహ్మణ్యం, మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, పలువురు రాజకీయ నేతలు శీనయ్య భౌతిక కాయానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు.

23-11P g7exHMNWJQE 11_23-11P g7exHMNWJQE.qxd 23/Nov/25 12:07 AM Page 1



# ఇంధన పొదుపు , ఇంధన సామర్థ్యం పై షార్ట్ వీడియో పోటీలు



## - జెన్కో మేనేజింగ్ డైరెక్టర్, ఎపిఎస్ఇసిఎం సిఇఓ ఎస్ నాగలక్ష్మి

**విజయవాడ,నవంబరు 22,ప్రభాతవార్తప్రతినిధి:** ఇంధన సామర్థం పై ఆంధ్ర ప్రదేశ్ ఇంధన పరిరక్షణ మిషన్ (ఏపీఎస్ఈసిఎం) ఏర్పాటు చేసిన 2025 షార్ట్ వీడియో పోటీలలో రాష్ట్రంలోని అన్ని పాఠశాలల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని, తమ సృజనాత్మక ఆలోచనలను ప్రదర్శించేందుకు ముందుకు రావాలని, పాఠశాలలు విద్యార్థులను ప్రోత్సహించాలని ఏపీజెన్కో మేనేజింగ్ డైరెక్టర్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంధన పరిరక్షణ మిషన్ (ఏపీఎస్ఈసీఎం) చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎస్. నాగలక్ష్మి పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పాఠశాలలో 8వ, 9వ, 10వ తరగతి చదివే విద్యార్థులకు తమ సృజనాత్మకతను చూపడంతో పాటు సమాజానికి ప్రయోజనం చేకూర్చే ఇంధన పొదుపు, ఇంధన సామర్థ్య కార్యక్రమాలలో భాగస్వాములు కావడానికి ఈ షార్ట్ వీడియో పోటీ ప్రత్యేకమైన అవకాశమని సిఈఓ పేర్కొన్నారు. విద్యార్థులలో ఇంధన పొదుపు పై అవగాహనను పెంపొందించేందుకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులను సమిష్టిగా ప్రోత్సహించాలని ఆమె పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఇంధన సంరక్షణ-సామర్థ్య రంగంలో దిశానిర్దేశం, బలమైన ప్రోత్సాహం అందిస్తున్న గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు. ఇంధన శాఖా మంత్రి గొట్టిపాటి రవికుమార్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికె. విజయానంద్ ఎస్ఈసిఎం సీఈఓ నాగలక్ష్మి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. వారి సహకారం వల్ల సమర్థ ఇంధన వినియోగం , ప్రజలలో ఇంధన పొదుపు పై అవగాహన, విద్యార్థుల భాగస్వామ్యం వంటి విభాగాలలో రాష్ట్రంలో ఎన్నో వినూత్న కార్యక్రమాలను అమలు చేయగలుగుతోందన్నారు. ఈ షార్ట్ వీడియో పోటీ కూడా అదే దృష్టితో విద్యార్థుల్లో ఇంధన సంరక్షణపై చైతన్యం పెంపొందించడానికి ఏర్పాటు చేసినట్లు తెలిపారు .ఈ ఏడాది డిసెంబర్ 14 నుండి 20 వరకు నిర్వహించనున్న జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలలో భాగంగా"బ్రైట్ ఐడియాస్, బ్రైటర్ ఫ్యూచర్: ఎనర్జీ ఎఫిషియెన్సీ ఛాలెంజ్ ఫర్ స్కూల్ చిల్డ్రెన్" అనే పేరుతో ఈ పోటీని ఏపీఎస్ఈసిఎం ఏర్పాటుచేస్తుందని, ఇంధన సామర్థం, సంరక్షణ, సస్టైనబిల్ ప్రాక్టీసులు వంటి అంశాలపై విద్యార్థులు సృజనాత్మక ఆలోచనలు, ఆచరణాత్మక సూచనలను ప్రదర్శించడం ఈ పోటీ యొక్క లక్ష్యమన్నారు. చిన్న వయసులోనే ఇంధన వినియోగంపై సరైన అవగాహన పెంపొందించడం ఎంతో ముఖ్యమని సిఈఓ పేర్కొన్నారు. రోజువారీ జీవనంలో విద్యుత్ ఆదా చేయడం, పర్యావరణ పరిరక్షణ, సుస్థిర అభివృద్ధి వంటి అంశాలపై విద్యార్థులు సృజనాత్మకంగా తమ ఆలోచనలు తెలియజేయడానికి ఈ పోటీ ఉపయోగ పడుతుందని నాగలక్ష్మి అన్నారు. ఈ పోటీ 8, 9, 10వ తరగతి చదువుతున్న, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన విద్యార్థులకు మాత్రమే ఉంటుందన్నారు. అన్ని నామినేషన్లు సంబంధిత పాఠశాలల ద్వారా మాత్రమే పంపించాలని, ఇంధన సంరక్షణ,ఇంధన సామర్థం లేదా సుస్థిర ఆచరణలపై ఆధారపడి, తెలుగు, ఇంగ్లిష్, హిందీ భాషల్లో30 సెకన్ల నుంచి 2 నిమిషాల నిడివితో, లీ4 ఫార్మాట్లో ఒరిజినల్ గా చేసిన వీడియోలు మాత్రమే పంపించాలని, గతంలో సమర్పించిన వీడియోలు పరిగణలోకి తీసుకోబడవని సిఈఓ పేర్కొన్నారు. పోటీల్లో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి రూ 20,000, ద్వితీయ బహుమతి రూ 10,000, తృతీయ బహుమతి రూ 5,000 అలాగే 2,000 చొప్పున పది మంది పిల్లలకు ప్రోత్సాహక బహుమతులు ఇవ్వబడతాయని తెలిపారు . విజేతలను జాతీయ ఇంధన సంరక్షణ వారోత్సవం-2025 ముగింపు వారోత్సవాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బహుమతులు అందజేయడంతోపాటు ఆ కార్యక్రమంలో విద్యార్థుల వీడియోలను ప్రదర్శించడంతో పాటు ఏపీఎస్ఈసిఎం సోషల్ మీడియాలో, వెబ్సైట్లో ప్రదర్శించబడతాయని, వీడియోలు సమర్పించిన పాఠశాలలకు ప్రశంసాపత్రం అందజేస్తామని ఏపీ జెన్కో ఎండీ, ఎస్ఈసియం సీఈఓ శ్రీమతి నాగలక్ష్మి పేర్కొన్నారు. పోటీల్లో పాల్గొనే విద్యార్థులు తాము రూపొందించిన వీడియోలు డిసెంబరు 5 వ తేదీ సాయంత్రం 5:00 గంటలలోగా నామినేషన్లను తమ పాఠశాలల ద్వారా కేవలం గూగుల్ ఫారమ్ ద్వారా మాత్రమే అప్లోడ్ చేయాలని ఆమె తెలిపారు.

# జగ్గయ్యపేట మున్సిపల్ చరిత్రలో కొత్త రికార్డు

## - రూ.140 కోట్ల నిధులతో అభివృద్ధి పనులు - ఘనంగా నాలుగు వసంతాల విజయోత్సవం

**జగ్గయ్యపేట, నవంబర్ 22, ప్రభాతవార్త :** ఎన్టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మున్సిపాల్టీ చారిత్రాత్మకంగా కొత్త రికార్డును సమోదుచేసినట్లు మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర ప్రకటించారు. శనివారం జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో నాలుగు వసంతాల విజయోత్సవ వేడుక నిర్వహించారు. చైర్మన్ రాఘవేంద్ర కేక్కట్చేసి కౌన్సిలర్లు, సిబ్బంది, మీడియాకు పంచిపెట్టారు. జగ్గయ్యపేట పట్టణంలో ఏనాడు సాధించని రికార్డును తమ కౌన్సిల్ సొంతం చేసుకున్నదని రూ.140 కోట్లతో అభివృద్ధి పనులు జరుగటం మున్సిపాల్టీ ఉన్నంతకాలం ఒక చరిత్రంగా నిలిచిపోతుందని చైర్మన రాఘవేంద్ర సంతోషం వ్యక్తంచేశారు. స్థానిక ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), విజయవాడ ఎంపి కేశినేనని శివనాథ్ (చిన్ని) సహకారం, పట్టణ ప్రజల విశ్వాసం సమిష్టి కృషితో ఈ అరుదైన, అద్భుత రికార్డు సాధించినట్లు చెప్పారు. శనివారంతో తమ కౌన్సిల్కు నాలుగు సంవత్సరాలు పూర్తయ్యిందన్నారు. మిగిలిన కాలంలో కూడా చరిత్రలో నిలిచిపోయే అభివృద్ధి పనులు చేస్తామన్నారు. కౌన్సిలర్లు అందరూ సభలో ప్రసంగించారు. అభివృద్ధి పనులు నిర్వహించుకోవటంపట్ల ప్రజలు తమపై ఉంచిన విశ్వాసాన్ని నిలుపుకున్నామన్నారు. కాగా సమవేశంలో పలు ప్రాంతాల్లో ఇంకా నిర్వర్తించాల్సిన పారిశుద్ధ్య నిర్వహణ పనుల గురించి కౌన్సిలర్లు వివరించి అధికారులు దృష్టిసారించాలని కోరారు. కాగా సమావేశంలో కమిషనర్ కృష్ణారావు, డిఇఇ ఉలిసి శివకోటేశ్వర రావు, ఏఇ హనుమంతరావు, పట్టణ ఎస్ఐ ఉన్నారు.



# నైపుణ్య శిక్షణ కోర్సు ద్వారా దాదాపు రూ.64వేల వేతనం - ప్రభుత్వం వెల్లడి

విజయవాడ నవంబరు 22,,ప్రభాతవార్తప్రతినిధి: నిరుద్యోగులకు నైపుణ్య శిక్షణ అందించి, వారికి ఉజ్వల భవిష్యత్తు చూపించాలని కూటమి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. తొలిసారిగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సీడాప్ (సొసైటీ ఫర్ ఎంప్లాయిమెంట్ డెవలప్మెంట్ ఇన్ ఏపీ), డీడీయూ జీకేవై (దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన) ద్వారా నిరుద్యోగులకు ఉచిత శిక్షణ ఇస్తున్నారు.

ఇంటర్, డిగ్రీ, బీటెక్లో ఎన్ని మార్కులొచ్చినా ఉద్యోగం రావాలంటే ప్రతి విద్యార్థికి కనీస నైపుణ్యాలు తప్పనిసరిగా ఉండాలి. ప్రైవేటు సంస్థల్లో వివిధ కోర్సులు అందుబాటులో ఉన్నా ఫీజు చెల్లించలేని పరిస్థితి ఉంది. ఈ నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అండగా నిలుస్తున్నాయి. ఏపీలో రాష్ట్ర ఉద్యోగ కల్పన, వ్యవస్థాపకాభివృద్ధి (సీడాప్) విభాగం ఆధ్వర్యంలో ఉద్యోగాలకు అవసరమైన నైపుణ్యాలను నేర్పిస్తున్నారు. ప్రొడక్షన్ ఇంజినీర్ మల్టీ స్కిల్ టెక్నీషియన్ వేర్హౌస్ సూపర్వైజర్ కస్టమర్ కేర్ ఎగ్జిక్యూటివ్ (నాన్ వాయిస్) రెస్టారెంట్ కెప్టెన్ ఇండస్ట్రియల్ ఎలక్ట్రీషియన్ ఇండస్ట్రియల్ ఆటోమేషన్ స్పెషలిస్ట్ ఫీల్డ్ టెక్నీషియన్ కంప్యూటింగ్ అండ్ పెరిఫెరల్స్ కోర్సుల్లో శిక్షణ ఇస్తారు.డొమైన్ కంప్యూటర్ ఇంటర్వ్యూ సాఫ్ట్ స్కిల్స్ స్పోకెన్ ఇంగ్లీష్లను నేర్పిస్తారు.,ప్రతి కుటుంబం నుంచి ఒక పారిశ్రామికవేత్తను తీర్చిదిద్దాలనే లక్ష్యాన్ని సాకారం చేసే దిశగా ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్తో ఒప్పందం చేసుకున్నట్లు ఏపీ ఉపాధి కల్పన వ్యవస్థాపన అభివృద్ధి సంస్థ (సీడాప్) ఛైర్మన్ దీపక్రెడ్డి తెలిపారు. యువతకు శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించడమే లక్ష్యంగా పెట్టుకున్నామని ఆయన తెలిపారు. యువతకు ఉపాధిని కల్పించడమే తమ లక్ష్యంగా దాదాపు 24 సెక్టార్స్ లో శిక్షణ కోసం ఐఎస్ బీతో ఒప్పందం చేసుకున్నట్లు పేర్కొన్నారు. వన్ ఫ్యామిలీవన్ ఎంటర్ ప్రెన్యూర్ నినాదం సాకారం చేసేందుకు ఐఎస్ బీతో కొన్ని కోర్సులకు ఎంవోయూ చేసుకున్నామని అన్నారు. సెంచూరియన్ యూనివర్శిటీతోనూ గతంలో ఒప్పందం చేసుకున్నామనీ, శిక్షణలో 40 శాతం ట్రైనింగ్ పూర్తి చేసిన వారికి ఉద్యోగ అవకాశాలను కల్పిస్తామని అన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ లో రానున్న మూడు సంవత్సరాల్లో దాదాపు 22,000 ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. సీడాప్ ఒక నోడల్ ఏజెన్సీగా ఉండేలా సీఎం చంద్రబాబు దిశానిర్దేశంలో పని చేస్తుందని ఈ సందర్భంగా ఛైర్మన్ దీపక్రెడ్డి వివరించారు. శిక్షణ పొందే యువతీ,యువకులకు ప్రత్యేక వసతి సదుపాయం ఉంది. రెండు జతల ఏకరూప దుస్తులు, బూట్లు, తదితరాలు అందిస్తారు. వివిధ బహుళజాతి సంస్థల్లో ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నారు. జాతీయస్థాయి స్కిల్ ఇండియా సర్టిఫికెట్ అందిస్తున్నారు. కోర్సులో చేరిన అభ్యర్థులకు అనుభవజ్ఞులైన శిక్షకులు నైపుణ్యాలు నేర్పిస్తారు. శిక్షణలో 90 రోజులు తరగతి గదిలో, 30 రోజులు క్షేత్రస్థాయిలో మెలకువలను నేర్పుతారు. పరిశ్రమల సందర్శనకు సైతం తీసుకెళ్తారు. భవిష్యత్తుపై దిశా నిర్దేశం చేయడంతోపాటు కౌన్సెలింగ్ ఇస్తారు.శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు విశాఖతోపాటు తిరుపతిలోని శ్రీసిటీ, పుణె తదితర నగరాల్లో ఉద్యోగాలు కల్పిస్తున్నాం. ఆసక్తిగా కోర్సు ముగించిన అభ్యర్థికి కచ్చితంగా ఉద్యోగం చూపిస్తున్నాం. ఒక్కో విద్యార్థికి కోర్సు ఆధారంగా రూ.36,000 నుంచి రూ.64,000 వరకు రాష్ట్ర ప్రభుత్వం కేటాయిస్తుంది. శిక్షణ వ్యవధి కనీసం 90 రోజుల వరకూ ఉంటుంది.

# సీడాప్ ఆధ్వర్యంలో త్వరలో డిడియూజికెవై 2.0 శిక్షణా కార్యక్రమాలు

**విజయవాడ, 23,ప్రభాతవార్తప్రతినిధి:**గ్రామీణ నిరుద్యోగ యువతకు మార్కెట్ అవసరాలకు అనుగుణంగా నైపుణ్య శిక్ష ఆరోగ్యం, ఆటొంఎుబైల్, లాజిస్టిక్స్, హాస్పటాలిటీ, ఎలక్ట్రానిక్స్ సహా ప్రధాన రంగాల్లో శిక్షణ 3 నెలలపాటు ఉచిత శిక్షణ మరియు హాస్టల్ వసతి, శిక్షణ అనంతరం ఉద్యోగాల కల్పన ప్రాజెక్ట్ ఇంప్లిమెంటింగ్ ఏజెన్సీలతో విస్తృత సమావేశం రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమాల ద్వారా ఉద్యోగావకాశాలు కల్పించేందుకు సీడాప్ (సొసైటీ ఫర్ ఎంప్లాయ్మెంట్ జనరేషన్ అండ్ ఎంటర్ప్రైజ్ డెవలప్మెంట్ ఇన్ ఆంధ్రప్రదేశ్)మరిన్ని చర్యలు చేపట్టింది. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలతో గ్రామీణ యువతకు మార్కెట్ డిమాండ్ కు తగినట్టు నైపుణ్య శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు కల్పించడమే సీడాప్ ప్రధాన లక్ష్యమని అధికారులు తెలిపారు. ఇందులో భాగంగా సీడాప్ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న డీడీయూ జీకేవై 2.0 కార్యక్రమం ద్వారా 15,000 గ్రామీణ యువతకు నైపుణ్య శిక్షణ ఇచ్చి ఉద్యోగావకాశాలు కల్పించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసింది.

# తెనాలి ట్యాంక్ బండ్పై గౌతులచ్చన్న విగ్రహాన్ని ప్రతిష్ఠించాలి

## - బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు కేసన శంకరరావు వినతి

**గుంటూరు, నవంబర్ 22, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు రైతు బాంధవుడు అణగారిన వర్గాల ఆశాజ్యోతి, కీ.శే.డా:సర్దార్ గౌతు లచ్చన్న నిలువెత్తు విగ్రహాన్ని తెనాలి ట్యాంక్ బండ్ పై ప్రతిష్ఠించాలని,ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు విజ్ఞప్తి చేశారు. ఆ మేరకు శనినివారం తెనాలిలోని పౌరసరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్ కార్యాలయంలో పలువురు బీసీ నేతలతో కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కేసన మీడియాతో మాట్లాడుతూ, ఉద్యమాల నిప్పు కణిక లచ్చన్న 17 ఏండ్ల ప్రాయంలోనే స్వాతంత్రోద్యమంలో దుమికిన యువకిశోరమన్నారు. 1930లో మహాత్మా గాంధీ పిలుపునందుకొని ఉప్పు సత్యాగ్రహాన్ని,1932లో శాసనోల్లంఘన ఉద్యమంతో పాటు, విదేశీ వస్తు బహిష్కరణ ఉద్యమాలలోనూ, 1942 క్విట్ ఇండియా ఉద్యమాలలోనూ వారు చురుకుగా పాల్గొన్నారన్నారు. హరిజనవాడల్లో హరినామ సంకీర్తనలు పాడిస్తూ,వారికి ఆలయ ప్రవేశం కల్పించి అంటరానితనం నిర్మూలన చేసి చూపించారన్నారు. జై ఆంధ్ర ఉద్యమం చేపట్టి,పరిపాలనా సౌలభ్యం కోసం చిన్న రాష్ట్రాల ఏర్పాటు ఆవశ్యకతను ఆనాడే గుర్తించి పోరాడిన యోధుడు వారన్నారు. బడుగుల ఆరాధ్య దైవం గౌతు లచ్చన్న తన గీత కార్మిక వర్గాల ఐక్యతను చాటుతూ గౌడ జాతిబీసీ బిడ్డల అభివృద్ధి కోసం వారు ఎనలేని సేవలు అందించారన్నారు. బడుగుల ఆరాధ్య దైవమైన డా.సర్దార్ గౌతు లచ్చన్న నిలువెత్తు విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై ప్రతిష్ఠించాలని ప్రభుత్వ వర్గాలకు శంకరరావు విజ్ఞప్తి చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో తెనాలి నియోజకవర్గ అధ్యక్షులు జొన్నాదుల వెంకటేశ్వరరావు, పట్టణ అధ్యక్షులు కుర్రా శ్రీను, తుళ్లూరు శ్రీనివాసరావు,కేసన స్వాములు,సిహెచ్. సురేష్, పి.అయ్యప్ప,బి.సురేష్,సిహెచ్. పసి,మన్యం సాయి పలువురు బీసీ నాయకులు.



మంత్రి నాదెండ్ల మనోహర్కు వినతిపత్రం అందజేస్తున్న చిత్రం

# విలువలతో కూడిన విద్య శ్రీసత్యసాయి యూనివర్సిటీ ప్రత్యేకత: మంత్రి నారా లోకేష్

**పుట్టపర్తి టౌన్, నవంబర్ 22, ప్రభాతవార్త** విలువలతో కూడిన విద్య శ్రీ సత్యసాయి యూనివర్సిటీ ప్రత్యేకత అని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తిలోని శ్రీ సత్యసాయి ఇన్ స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ లెర్నింగ్ 44 స్నాతుకోత్సవం లో మంత్రి పాల్గొన్నారు. ప్రశాంతి నిలయం పూర్ణచంద్ర ఆడిటోరియంలో జరిగిన ఈ వేడుకకు ముఖ్య అతిథిగా ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ తో పాటు గౌరవ అతిథిగా సీఎం చంద్రబాబునాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ. పుట్టపర్తిని సందర్శించే ప్రతి హృదయంలో సత్యసాయి బాబా ప్రేమ, కరుణ, ఆధ్యాత్మిక శక్తి ప్రకాశిస్తుంది. ఆయన సేవా కార్యక్రమాలు దేశంలోని ప్రతి మారుమూల ప్రాంతాన్ని చేరాయి. దూర ప్రాంతాలకు తాగునీటి సరఫరా కార్యక్రమాలు, వేలాది మందికి వైద్యసేవలు అందించడంతో పాటు లక్షలాది మందికి దైవిక, ప్రేమ, ఆధ్యాత్మిక అనుభూతులు దేశం నలుమూలలా వ్యాపించాయన్నారు.ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ గారు ఈ స్నాతకోత్సవ కార్యక్రమానికి హాజరుకావడం ప్రత్యేక గౌరవంగా ఇస్తున్నామన్నారు. అణకువ, నిజాయతీ, ప్రజాసేవ పట్ల అంకితభావానికి ఆయన ప్రతిరూపం. ప్రజాసేవతో ప్రారంభమైన ఆయన ప్రయాణం ఉప రాష్ట్రపతి స్థాయి వరకు చేరడం ఇక్కడున్న ప్రతి గ్రాడ్యుయేట్ కు ప్రేరణగా నిలుస్తుంది. రాయలసీమ అనేది ధైర్యం, నిరాండబరత, త్యాగానికి ప్రతీక. ఆధ్యాత్మిక కాంతి కలిగిన పవిత్ర భూమి. ఈ నేలలోనే ప్రపంచ ఆధ్యాత్మిక కిరణం భగవాన్ శ్రీ సత్యసాయి బాబా జన్మించారు. బాబా దర్శనం, దృష్టి, కరుణ ఈ విశ్వవిద్యాలయానికే కాదు ప్రపంచానికే మార్గనిర్దేశం. ఈ పవిత్ర మట్టిలోనే ఆధ్యాత్మికత, నిరాడంబరత, త్యాగం నిండి ఉన్నాయి. అలాంటి నేలపై ఉన్న ఈ విశ్వవిద్యాలయం బాబా దార్శనికతకు నిదర్శనంగా నిలుస్తోంది. ఇదో ఆధునిక గురుకులం. ఇవే భారత భవిష్యత్ నాయకులకు కావాల్సిన లక్షణాలు. ఈ నేల నుంచే బాబా ప్రపంచం మెచ్చుకునే విద్యా నమూనాను నిర్మించారు.నేడు భారతదేశం కీలక మార్పు దిశగా ముందడుగు వేస్తోంది. వికసిత్ భారత్ లక్ష్యసాధనకు కేవలం మేధావులనే కాకుండా స్థిరమైన, బలమైన, సేవాభావం కలిగిన వారిని తీర్చిదిద్దే విద్యాసంస్థలు అవసరం.

శ్రీ సత్యసాయి ఇన్ స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ లెర్నింగ్ అలాంటి సంస్థలలో ముందువరుసలో ఉంది. ఈ పవిత్ర విశ్వవిద్యాలయం నుంచి పట్టభద్రులైన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక అభినందనలు. ముందుకు సాగండి ధైర్యంతో నడిపించండి, దయతో సేవ చేయండి, బలమైన భారతదేశాన్ని నిర్మించాలని, యువత రాజకీయాల్లో రావాలని ఈ సందర్భంగా మంత్రి లోకేష్ పిలుపునిచ్చారు.



స్నాతకోత్సవ కార్యక్రమంలో మాట్లాడుతున్న నారా లోకేష్

# భూములిచ్చిన రైతులకు అన్యాయం జరగదు

## కేంద్ర మంత్రి పెమ్మసాని, రాష్ట్ర మంత్రి నారాయణ హామీ

**విజయవాడ,నవంబరు 22,ప్రభాతవార్తప్రతినిది:** ప్రభుత్వంపై నమ్మకంతో అమరావతి రాజధానికి భూములు ఇచ్చిన రైతులకు ఎలాంటి అన్యాయం జరగదని కేంద్ర మంత్రి పెమ్మసాని, ఏపీ మున్సిపల్ మినిష్టర్ పి.నారాయణ:రాజధాని రైతుల సమస్యల పరిష్కారంపై సీఆర్డీఏ కీలక సమావేశం నిర్వహించింది. రాజధానిలోని సీఆర్డీఏ కార్యాలయంలో త్రిసభ్య కమిటీ భేటీ అయ్యింది. ఈ కమిటీలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, పురపాలక శాఖ మంత్రి నారాయణ, ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ ఉన్నారు. సీఆర్డీఏ కమిషనర్ కన్నబాబు, ముఖ్య అధికారులతో కమిటీ సమావేశమైంది.

దీనికి రైతు జేఏసీ ప్రతినిధులు హాజరయ్యారు. రైతులు లేవనెత్తిన అంశాలపై పరిష్కారం దిశగా కమిటీ సమాలోచనలు చేసింది. ఏ రైతుకూ ఇబ్బంది లేకుండా చేయడమే లక్ష్యమని మంత్రి నారాయణ అన్నారు. ప్రభుత్వంపై నమ్మకంతో భూములు ఇచ్చిన రైతులకు ఎలాంటి అన్యాయం జరగదని పేర్కొన్నారు. గతంలో జగన్ ప్రభుత్వ తీరు వల్ల రాజధానిలో అభివృద్ధి పనులు నిలిచిపోయాయని పెమ్మసాని అన్నారు. సమస్యలన్నీ పరిష్కరించాలని తమ కమిటీకి సీఎం సూచించారని తెలిపారు. రాజధానిలో చాలా సమస్యలు పెండింగ్లో ఉన్నాయని ఆయన తెలిపారు. జరీబు భూముల సమస్యకు 30 రోజుల్లో పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారు. సీఆర్డీఏ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి జరీబు భూములను గుర్తిస్తారని, గ్రామ కంఠాల సమస్య కూడా పరిష్కరిస్తారని కేంద్రమంత్రి పెమ్మసాని వెల్లడించారు. లంక భూముల సమస్యను జగన్ జఠిలం చేశారని, దీనిపై వైఎస్సార్సీపీ నేతలు కోర్టులో కేసులు వేశారు. అసైన్డ్ భూములను కొందరు అమ్ముకుంటే జగన్ ప్రభుత్వం తప్పుబట్టి ఆపేసింది. మిగతా ప్రాంతాల్లో అసైన్డ్ చట్టానికి, రాజధానిలో అసైన్డ్ భూములకు వ్యత్యాసం ఉందని ఆయన అన్నారు. ఈ సమస్య పరిష్కారానికి మూడు నెలల సమయం పడుతుందని, 90 శాతం రైతులకు ప్లాట్ల కేటాయింపు పూర్తయిందని ఆయన వివరించారు. రాబోయే 15 ఏళ్లలో జనాభా పెరుగుదల అంచనాల ప్రకారం మౌలిక వసతులు కల్పిస్తామన్నారు. 20 రోజుల్లో డీపీఆర్ సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. వచ్చే జూన్ నాటికి రాజధాని గ్రామాల్లో తాగునీరు, డ్రెయిన్ల నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. మరో వారం తర్వాత త్రిసభ్య కమిటీ సమావేశమవుతుందని పెమ్మసాని అన్నారు. త్వరితగతిన సీడ్ యాక్సిస్ రోడ్డు పనులు : రాజధాని అమరావతిలో సీడ్ యాక్సిస్ రోడ్డు నిర్మాణ పనులను మంత్రి నారాయణ పరిశీలించారు. రాజధాని ప్రాంతాన్ని 16వ నంబర్ జాతీయ రహదారికి అనుసంధానం చేయడంలో సీడ్ యాక్సిస్ రోడ్డు ఎంతో కీలకమన్నారు. అయితే పెనుమాక, ఉండవల్లిలో భూసమీకరణకు కొంతమంది ముందుకు రాకపోవడంతో రోడ్డు పనులు ఆగిపోయాయన్నారు. రోడ్డు పనుల పూర్తికి ఆటంకంగా ఉన్న ప్రాంతాలను నారాయణ పరిశీలించారు. ఇటీవల కొందరు రైతులు భూ సమీకరణకు అంగీకరించారు. దీంతో అడ్డంకులు కొంత మేర తొలిగాయి. అక్కడ పనులు చేపడుతున్నారు. సీడ్ యాక్సిస్ రోడ్డులో కొండవీటి వాగు, గుంటూరు ఛానెల్, బకింగ్ హాం కెనాల్స్ పై నిర్మిస్తున్న బ్రిడ్జి పనులను మంత్రి పరిశీలించారు. విజయవాడ నుంచి రాజధానికి కరకట్ట మీదుగా వెళ్లే అవసరం లేకుండా త్వరితగతిన సీడ్ యాక్సిస్ రోడ్డు పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కొండవీటి వాగు ఎత్తిపోతల వద్ద జరుగుతున్న స్టీల్ బ్రిడ్జి నిర్మాణం వేగవంతం చేయాలని మంత్రి నారాయణ అధికారులను ఆదేశించారు. రాజధానిలో ప్రతి రైతుకూ న్యాయం చేస్తామని స్పష్టం చేసారు. రైతులకు కేటాయించిన రిటర్నబుల్ ప్లాట్లకు సంబంధించి రిజిస్ట్రేషన్లు వేగంగా జరుగుతున్నాయన్నారు.



రాజధానిలోని సీఆర్డీఏ కార్యాలయంలో త్రిసభ్య కమిటీ భేటీ దృశ్యం

# చంద్రబాబు రాంగ్ ట్రాక్లో వెళ్తున్నారు


## - అరటి, టమోటా, వరి పంటలు సాగుచేసిన రైతులు దివాళ తీస్తుంటే చంద్రబాబు మోడీ భజన చేస్తున్నాడు: సిపిఐ జాతీయ కార్యదర్శి రామకృష్ణ



**అనంతపురం, నవంబర్ 22 ప్రభాతవార్త బ్యూరో** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాంగ్ రూట్లో వెళ్తున్నారని సిపిఐ జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణ ధ్వజమెత్తారు. అడవులను కార్పోరేట్ శక్తులకు అప్పగించేందుకు నక్సలైట్లను బూటకపు ఎన్కౌంటర్ల పేరుతో చంపేస్తున్నారని, అరటి, వరి, టమోటా, తదితర పంటలను సాగు చేసిన రైతులు దివాలా తీస్తుంటే సీఎం చంద్రబాబు నాయుడు ప్రధాని నరేంద్రమోదీ భజన చేస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. శనివారం సిపిఐ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. స్వాతంత్రం తర్వాత వచ్చిన ప్రధాన మంత్రులందరూ కలిసి దేశాన్ని అభివృద్ధి చేయడానికి 55 లక్షల కోట్లు అప్పులు చేస్తే 11 ఏళ్ల కిందట అధికారం చేపట్టిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 2వందల లక్షల కోట్లకు అప్పు సమకూర్చాడని మండిపడ్డారు. భారత్ ఎలిగిపోతుందంటూ బిజెపి దాని అనుబంధ సంస్థలు సోషల్ మీడియాలో ట్రోలింగ్ చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు 11 ఏళ్ల మోడీ పాలనంత ఏం సాధించిందో చెప్పుకోలేని దీనావస్థలో ఉన్నారన్నారు. రూపాయి విలువ నానాటికి దిగజారి పోతుంటే దేశ ప్రగతి ఎలా సాధిస్తుందని ప్రశ్నించారు. ధరలు మండిపోతున్న నిరుద్యోగ యువతీ యువకులు దీనావస్థలో ఉన్న రైతులకు కనీస మద్దతు ధర లభించకుండా నష్టాల పాలవుతున్న రైతుల గోడు వింటుంటే బాదేస్తుందుదన్నారు. మైనార్టీలపై రోజు దాడులు జరుగుతున్న ఎన్డీఏ ప్రభుత్వం అవేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తుందని ఆందోళన చెందారు. పుట్టపర్తిలో సినీనటి ఐశ్వర్యరాయ్ మానవత్వం అన్ని కులాలు సమానత్వంపై మాట్లాడితే బిజెపి దాని అనుబంధ సంస్థలు ట్రోల్ చేయడం సిగ్గు చేటన్నారు. సినీ దర్శకుడు రాజమౌళిని సైతం సోషల్ మీడియాలో టోల్ చేయడం ఖండించదగిన విషయం అన్నారు. అడవులను కార్పొరేట్ శక్తులకు అప్పగించడానికి నక్సల్స్ను హత్యలు చేస్తున్నారని, ఈ కోవలోనే హిడ్మని చంపేశారని ఆవేదన చెందారు. రామరాజ్యం కాకుండా రావణ రాజ్యంగా మారిపోయిందని ప్రజాతంత్ర వాదులంతా నక్సల్స్ను చంపడాన్ని ఖండించాలన్నారు. ప్రజాస్వామ్య ఎన్నికల్లో గెలిచిన ప్రభుత్వాలు చర్చలకు పిలిచి ఎన్కౌంటర్లు చేయడం బాధాకరమన్నారు. రైతులు ఎక్కడ సుభిచితంగా ఉన్నారో చెప్పండి రైతులు ఎక్కడ సుభిక్షంగా ఉన్నారో చెప్పాలని నిలదీశారు. అరటి రైతులు మామిడి, టమోటా, ఉల్లి, వరి ధాన్యం పండించే రైతులు దివాలా తీస్తుంటే చంద్రబాబు నాయుడు మోడీ భజన చేస్తున్నారని మెడికల్ కాలేజీలు ప్రైవేట్ పరం చేస్తూ పేదలకు వైద్యం అందకుండా చేస్తున్నారని మండిపడ్డారు. విశాఖ కార్మికులను పనిచేయడం లేదని చంద్రబాబు మాట్లాడటం బాగాలేదన్నారు. రాంగ్ ట్రాక్లో వెళ్తూ పాలన సాగిస్తున్న చంద్రబాబుకు ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. అనంతపురం కార్పొరేషన్లో దోచుకుంటున్న టిడిపి నేతలు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్ మాట్లాడుతూ..అనంతపురం నగర మునిసిపల్ కార్పొరేషన్ అధికార పార్టీ నాయకులకు దోచుకోనేందుకు అడ్డాగా మారిందని, అభివృద్ధి చేయకుండా అధికారులు, అధికార పార్టీ నాయకులు దోచుకుంటున్నారని అనంతపురం ఎమ్మెల్యే మరియు అధికార పార్టీ నాయకులపై జగదీష్ మండిపడ్డారు.

# బులియన్ మర్చంట్ శ్రీరాం సుబ్బారావు-సూర్యకాంతం దంపతులకు స్టార్స్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అవార్డు ప్రదానం

**జగ్గయ్యపేట, నవంబర్ 22, ప్రభాతవార్త :** ఎన్టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణానికి చెందిన బులియన్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు, మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు-సూర్యాకాంతం (సునీత) దంపతులు స్టార్స్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అవార్డు సాధించారు. 75 సంవత్సరాలకు పైబడి బంగారపు ఆభరణాల వ్యాపారం కొనసాగిస్తున్న శ్రీరాం విశ్వనాథం సన్స్ శ్రీరాం సుబ్బారావు జ్యూయలరీ షోరూమ్ అధినేత సుబ్బారావు-సునీత దంపతులను ఏపి జెన్ అండ్ జ్యువెలరీ ఫెయిర్, ఏపి బులియన్ మర్చంట్ అసోసియేషన్ సంయుక్తంగా శుక్రవారం రాత్రి విజయవాడ నోవాటెల్ హోటల్ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన సభలో ఈ ప్రత్యేక పురస్కారం ప్రధానంచేశారు. రాష్ట్ర బులియన్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు కపిలవాయి విజయ్కుమార్, చీఫ్ ఆర్గనైజర్ శాంతిలాల్జైన్, యునైటెడ్ ఎగ్జిబిషన్ ఆర్గనైజర్ సాయి చైతన్య, జిల్లా బులియన్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు మల్లేశ్వరరావు, స్థానిక షరాబు వర్తక సంఘ ప్రధాన కార్యదర్శి కొంకిమళ్ళ మల్లిఖార్జునరావు సుబ్బారావు దంపతులను ఘనంగా సత్కరించారు. శ్రీరాం సుబ్బారావు తాత శ్రీరాం రాజగోపాల్, తండ్రి విశ్వనాథం, మూడో తరంలో సుబ్బారావు బంగారం వ్యాపారంలో నాణ్యత మన్నికలతో ప్రతిష్టాత్మకంగా ప్రత్యేక గుర్తింపు పొందివున్నారు. ఈసందర్భంగా స్థానిక ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు తాడేపల్లి సోమేశ్వరరావు, ప్రతినిధులు తుమ్మేపల్లి నరేంద్రరావు ఉన్నారు.




స్టార్స్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అవార్డు స్వీకరిస్తున్న జగ్గయ్యపేట బులియన్ వ్యాపారి శ్రీరాం సుబ్బారావు-సూర్యాకాంతం దంపతులు.

### మహిళల కబడ్డీ వరల్డ్ కప్..

# సెమీ ఫైనల్స్‌కు భారత్

### బంగ్లాదేశ్‌పై 16-51తో గెలుపు



**న్యూఢిల్లీ:** మహిళల కబడ్డీ ప్రపంచ కప్ సెమీఫైనల్లోకి ప్రవేశించడానికి భారత్ 4/4 విజయాలతో లీగ్ దశను పూర్తి చేసింది. మహిళల కబడ్డీ ప్రపంచ కప్‌లో భారత్ తమ చివరి గ్రూప్ ఎ మ్యాచ్‌లో బంగ్లాదేశ్‌ను 51-16 తేడాతో ఓడించి లీగ్‌దశ రికార్డుతో సెమీఫైనల్‌కు చేరుకుంది. తద్వారా వారి అజేయ విజయాన్ని నాలుగుకు పెంచుకుంది. డిఫెండింగ్ ఛాంపియన్స్ భారత్ అన్ని మ్యాచ్‌లలో పూర్తి నియంత్రణను కొనసాగించింది. దీంతో ఈ నెల 23న ఢాకాలోని షహీద్ సుహ్రావర్దీ ఇండోర్ స్టేడియంలో తమ సెమీఫైనల్ ఆడతారు. జర్మనీపై 63-22 తేడాతో విజయం సాధించిన తర్వాత భారత్ ఇప్పటికే అర్హత సాధించింది. ఈ మ్యాచ్‌లో థాయిలాండ్ (65-20), ఉగాండా (72-15)పై మునుపటి విజయాలు సహా ఆధిపత్యాన్ని సంపాదించింది. ఆతిథ్య బంగ్లాదేశ్‌పై భారత్ తాజా విజయం టోర్నమెంట్‌లో అత్యంత స్థిరమైన, క్లినికల్ జట్టుగా స్థానాన్ని బలోపేతం చేసింది. ఈ ఫలితంతో, భారత్ 12 పాయింట్లు మరియు పోటీలో అత్యధిక పాయింట్ల తేడాతో గ్రూప్ దశను ముగించింది. బంగ్లాదేశ్, థాయిలాండ్, ఉగాండా, జర్మనీలను అధిగమించి పూల్ ఎ లో అగ్రస్థానంలో నిలిచారు. ఇదే జోరుతో 2012లో తొలిసారి గెలిచిన కిరీటాన్ని తిరిగి కాపాడుకోవడానికి ఒక అడుగు దగ్గరగా వెళ్లాలనే లక్ష్యంతో భారత్ జట్టు ఇప్పుడు నాకౌట్ దశకు సిద్ధమవుతోంది.

# ఆస్ట్రేలియన్ ఓపెన్ ఫైనల్‌కు లక్ష్య



**న్యూఢిల్లీ:** ఆస్ట్రేలియన్ ఓపెన్ 2025 బ్యాడ్మింటన్ టోర్నీలో చౌ టియన్ చెన్‌ను ఓడించి లక్ష్య సేన్ ఫైనల్‌కు చేరుకున్నాడు. సిడ్నీలో శనివారం జరిగిన ఈ ఓపెన్ సూపర్ 500 పురుషుల సింగిల్స్ ఫైనల్‌లో భారత షట్లర్ లక్ష్య, చైనీస్ తైపీకి చెందిన ప్రపంచ 6వ ర్యాంకర్ చౌ టియెన్ చెన్‌పై మూడు గేమ్‌ల విజయంతో దూసుకెళ్లాడు. 2021 ప్రపంచ ఛాంపియన్‌షిప్ కాంస్య పతక విజేత అయిన లక్ష్య ప్రారంభ ఆటలో ఎదురైన ఎదురుదెబ్బ నుండి కోలుకుని అద్భుత ప్రదర్శనతో 86 నిమిషాల సెమీఫైనల్లో రెండవ సీడ్‌ను 17-21, 24-22, 21-16 తేడాతో ఓడించాడు. ఈ ఏడాది ప్రారంభంలో హాంకాంగ్ ఓపెన్ ఫైనల్‌కు చేరుకున్న 24 ఏళ్ల ఈ యువకుడు ఈ సీజన్‌లో ఇంకా టైటిల్ గెలవలేదు. ఈ నెల 23న జరిగే సమ్మిట్ పోరులో జపాన్‌కు చెందిన యుషి తనకా లేదా చైనీస్ తైపీకి చెందిన ఐదవ సీడ్ లిన్ చున్‌యితో తలపడనున్నాడు. లక్ష్య స్థిరమైన ఆట ఆట మధ్యలో విరామంలో అతనికి 11-6 ఆధిక్యాన్ని సంపాదించిపెట్టింది. తదుపరి 19-15 వద్ద ఇద్దరూ 44షాట్ల ర్యాలీని ఆడారు. లక్ష్య తన డిఫెన్సివ్ గ్రిట్‌ను అసాధారణమైన సేవ్‌లతో ప్రదర్శించి పాయింట్‌ను స్మాష్‌తో ముగించాడు. చెన్ చేసిన సర్వీస్ లోపం లక్ష్యను 17-9కి చేర్చడంతో పాటు, ఎనిమిది మ్యాచ్ పాయింట్లను సంపాదించిపెట్టింది. చెన్ నాలుగు సేవ్ చేసాడు కానీ చివరికి షటిల్‌ను గోల్ గా మార్చాడు, లక్ష్య అద్భుతమైన విజయాన్ని నమోదు చేశాడు.




### ఇండియన్ ఓపెన్ టైటిల్..

# ఫైనల్స్‌లో అనహత్, జోష్నా ఢీ

**న్యూఢిల్లీ:** ఇండియన్ ఓపెన్ 2025, ఆల్ ఇండియా ఫైనల్స్‌లో భారత్ స్క్వాష్ దిగ్గజాలు జోష్నా చినప్పతో అనాహత్ సింగ్ తలపడనున్నారు. అనహత్, జోష్నా ఫైనల్‌కు చేరుకోవడంతో ఇండియన్ ఓపెన్-2025లో మహిళల టైటిల్‌ను భారత్ ఖాయం చేసుకుంది. పిఎస్ఎ కాంస్య ఈవెంట్ ఇప్పుడు దేశంలోని వర్ధమాన స్టార్, అత్యంత అనుభవజ్ఞురాల మధ్య పోరో జరగనుంది. టోర్నమెంట్‌లో టాప్ సీడ్ అనహత్ తన ఆధిపత్యాన్ని కొనసాగించింది. జర్మనీకి చెందిన కాటెరినా టైకోవాపై క్వార్టర్ ఫైనల్ విజయాన్ని సాధించి సెమీఫైనల్స్‌లో మరో అద్భుతమైన ప్రదర్శనతో టైటిల్ రౌండ్‌కు చేరుకుంది. 16 ఏళ్ల ఈ అమ్మాయి ఈ వారమంతా అద్భుతమైన ఫామ్‌లో ఉంది, ప్రత్యర్థులను అధిగమించడానికి, ఆమె మ్యాచ్‌లలో కనీస పాయింట్లను కోల్పోవడానికి తన వేగం మరియు ఖచ్చితత్వాన్ని ఉపయోగించింది. డ్రాకు వ్యతిరేక దిశలో, అనుభవజ్ఞురాలు జోష్నా చిన్నప్ప ఫైనల్‌లో తన స్థానాన్ని పదిలం చేసుకోవడానికి మరో క్లినికల్ ప్రదర్శన ఇచ్చింది. మాజీ ప్రపంచ టాప్10 క్రీడాకారిణి, గతంలో క్వార్టర్ ఫైనల్స్‌లో స్పెయిన్‌కు చెందిన సోఫియా మాటియోస్‌ను ఓడించింది. ఆమె కెరీర్‌లో చివరిలో మరొక పిఎస్ఎ టైటిల్‌ను లక్ష ్యంగా చేసుకుంటున్నందున సెమీఫైనల్ విజయం పట్టుదల, స్థిరత్వంతో సాధించింది. ఇక పురుషుల ఈవెంట్‌లో, భారత్‌కు చెందిన రమిత్ టాండన్ క్వార్టర్ ఫైనల్స్‌లో టాప్ సీడ్ యూసఫ్ సోలిమాన్‌ను ఐదు గేమ్‌లకు ఓడించి సెమీఫైనల్ బెర్తును తృటిలో కోల్పోయాడు. చివరికి సోలిమాన్ 11-5, 9-11, 3-11, 11-3, 11-5 తేడాతో విజయం సాధించి తన టైటిల్ బిడ్‌ను సజీవంగా ఉంచుకున్నాడు. మహిళల ఫైనల్ ఇప్పుడు అఖిల భారత పోటీగా నిర్ధారించబడినందున, ఇండోర్‌లో అందరి దృష్టి ఈ నెల 23న జరిగే పోరుపైకి మళ్లింది.

# సౌతాఫ్రికా వన్డేకు రోహిత్, కోహ్లీ రీ ఎంట్రీ

### శుభ్‌మన్, పాండ్యా ఔట్.. శ్రేయస్ డౌట్



**న్యూఢిల్లీ:** సౌతాఫ్రికాతో జరుగుతున్న టెస్ట్ సిరీస్ ముగిసిన వెంటనే టీమిండియా మూడు వన్డేల సిరీస్‌కు సిద్ధమవుతోంది. ఈ నెల 26న గౌహతిలో రెండో టెస్ట్ ముగియనుండగా, కేవలం నాలుగు రోజుల వ్యవధిలోనే అంటే ఈ నెల 30న రాంచీ వేదికగా తొలి వన్డే జరగనుంది. ఈ సిరీస్ కోసం బీసీసీఐ త్వరలోనే భారత జట్టును ప్రకటించనుంది. ఈ సిరీస్ ద్వారా టీమిండియా స్టార్ ప్లేయర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ తిరిగి వన్డే జట్టులోకి అడుగుపెట్టనున్నారు. ఆసియా కప్ సందర్భంగా గాయపడిన స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా ఈ సిరీస్‌కు దూరంగా ఉండే అవకాశాలు ఉన్నాయి. గాయం నుంచి కోలుకున్నప్పటికీ, నేరుగా అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడకుండా, సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో బరోడా తరపున ఆడి తన ఫిట్‌నెస్‌ను నిరూపించుకోనున్నాడు. అలాగే ప్రస్తుతం మెడ నొప్పితో బాధపడుతున్న కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ఈ సిరీస్‌కు అందుబాటులో ఉండడం లేదు. దీన్ని దృష్టిలో ఉంచుకునే మరొకరికి కెప్టెన్సీ బాధ్యతలను అప్పగించేందుకు సిద్ధమైంది. ఈ అవకాశం మాజీ కెప్టెన్ రోహిత్ శర్మకు అప్పగించే అవకాశాలను పరిశీలిస్తోంది. ఇక వైస్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ కూడా గాయంతో దూరమవడంతో రుతురాజ్ గైక్వాడ్‌కు జట్టులో చోటు దక్కవచ్చు. మరోపక్క రాబోయే టీ20 సిరీస్‌లను దృష్టిలో ఉంచుకుని జస్‌ప్రీత్ బుమ్రాకు ఈ వన్డేల నుంచి విశ్రాంతినివ్వనున్నారు. ఈ నేపథ్యంలో టీమిండియాలో పేసర్లుగా సిరాజ్, అర్ష్‌దీప్, హర్షిత్ రాణా, ప్రసిధ్ కృష్ణ రేసులో ఉండగా, స్పిన్నర్లుగా కుల్దీప్, వరుణ్ చక్రవర్తి కొనసాగే అవకాశం ఉంది. వికెట్ కీపర్‌గా కేఎల్ రాహుల్, బ్యాకప్‌గా రిషభ్ పంత్ ఎంపికయ్యే ఛాన్స్ ఉంది.

అంచనా జట్టులో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, యశస్వి జైస్వాల్, రుతురాజ్ గైక్వాడ్, కేఎల్ రాహుల్ (వికెట్ కీపర్), రిషభ్ పంత్, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, వాషింగ్టన్ సుందర్, శివమ్ దూబే/నితీష్ కుమార్ రెడ్డి, మహమ్మద్ సిరాజ్, అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రాణా, వరుణ్ చక్రవర్తి ఉన్నారు.

# రెండో టెస్టు తొలి రోజు భారత్‌పై ఆధిక్యంలో దక్షిణాఫ్రికా





**న్యూఢిల్లీ:** భారత్‌తో జరుగుతున్న రెండో టెస్టు తొలి రోజు ఆటలో దక్షిణాఫ్రికా పై చేయి సాధించింది. మొదటి రోజు ఆటముగిసే సమయానికి దక్షిణాఫ్రికా తొలి ఇన్నింగ్స్‌లో 6 వికెట్లు నష్టానికి 247 పరుగులు చేసింఇ. ప్రస్తుతం క్రీజులో ముత్తుస్వామి (25), వెర్రిన్ (1) ఉన్నారు. శనివారం టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ప్రొటీస్ జట్టుకు ఓపెనర్లు మార్క్రమ్ (38), రికెల్టన్ (35) శుభారంభాన్ని అందించారు. బ్యాటర్లకు అనుకూలంగా ఉండే విధంగా పిచ్ తయారు చేయడంతో తొలి వికెట్‌ను సాధించేందుకు టీమిండియా బౌలర్లు తీవ్రంగా శ్రమించారు. జస్ప్రిత్ బుమ్రా అద్భుతమైన బంతితో మార్క్రమ్‌ను ఔట్ చేయడంతో భారత్‌కు తొలి వికెట్ లభించింది. అనంతరం ట్రిస్టన్ స్టబ్స్ (49), కెప్టెన్ టెంబా బవుమా (41) నిలకడగా ఆడి ఇన్నింగ్స్‌ను నడిపించారు. అయితే రెండో సెషన్‌లో మాత్రం భారత్ బౌలర్లు పుంజుకున్నారు. ముఖ్యంగా స్పిన్నర్లు కీలక వికెట్లు పడగొట్టారు. రికెల్టన్, స్టబ్స్, ముల్డర్‌లను కుల్దీప్ యాదవ్ పెవిలియన్‌కు పంపగా, బవుమాను జడ్డూ బోల్తా కొట్టించాడు. భారత్ బౌలర్లలో ఇప్పటి వరకూ కుల్దీప్ మూడు వికెట్లు పడగొట్టగా, బుమ్రా, సిరాజ్, జడేజా తలో వికెట్ దక్కించుకున్నారు.



### యాషెస్ సిరీస్:

# ఆస్ట్రేలియా చేతిలో ఇంగ్లండ్ చిత్తు

**న్యూఢిల్లీ:** యాషెస్ సిరీస్ 2025-26ను ఆస్ట్రేలియా ఘనంగా ఆరంభించింది. పెర్త్ వేదికగా శనివారం జరిగిన తొలి టెస్టులో 8 వికెట్ల తేడాతో ఇంగ్లండ్‌ను ఆసిస్ చిత్తు చేసింది. 205 పరుగుల లక్ష్యాన్ని కంగారులు కేవలం 2 వికెట్లు కోల్పోయి చేధించారు. లక్ష్య చేదనలో టీ20 తరహాలో బ్యాటింగ్ చేసిన ఆసిస్ ఓపెనర్ ట్రావిస్ హెడ్ కేవలం 69 బంతుల్లో తన సెంచరీ మార్క్‌ను అందుకున్నాడు. ఓవరాల్‌గా 83 బంతులు ఎదుర్కొన్న హెడ్ 16 ఫోర్లు, 4 సిక్స్‌లతో 123 పరుగులు చేశాడు. అతడితో పాటు మార్నస్ లబుషేన్ (51) అజేయ హాఫ్ సెంచరీతో సత్తా చాటాడు. కాగా రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ ఇంగ్లండ్ బ్యాటర్లు తీవ్ర నిరాశపరిచారు. ఆసిస్ స్పీడ్ స్టార్ మిచెల్ స్టార్క్ (7) వికెట్లు ధాటికి తొలి ఇన్నింగ్స్‌లో 172 పరుగులకే కుప్పకూలిన స్టోక్స్ సేన, రెండో ఇన్నింగ్స్‌లో కూడా అదే తీరును కనబరిచింది. బోలాండ్, స్టార్క్, డాకెట్‌లు నిప్పులు చెలరేగడంతో ఇంగ్లండ్ 164 పరుగులకే ఆలౌట్ అయింది. దీంతో తొలి ఇన్నింగ్స్‌లో లభించిన ఆధిక్యాన్ని జోడించి ఆసిస్ ముందు 205 పరుగుల లక్ష్యాన్ని ఇంగ్లండ్ ఉంచింది. అయితే తొలి ఇన్నింగ్స్ బ్యాటింగ్‌లో విఫలమైన ఆసిస్ రెండో ఇన్నింగ్స్‌లో మాత్రం అద్భుతమైన కమ్‌బ్యాక్ ఇచ్చి ఘన విజయాన్ని అందుకుంది. తొలి ఇన్నింగ్స్‌లో ఆసిస్ కేవలం 132 పరుగులు చేయగా, రెండో ఇన్నింగ్స్‌లో 205 పరుగులు చేసి ఇంగ్లండ్‌ను ఓడించింది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd, at Plot Nos. 56&58, 9th line, Ramnagar, Ongole - 523001, ph: 2312451, Fax: 08592-236879, RNI No, 64847/96, Editor.Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act, Regd. No.H/SD/337/12-14 Air Surcharge:Delhi:40 Ps